APTEL/2008/28200

## ముసురు పట్టిన తెలుగు రాష్ట్రాలు

హైదరాబాద్, ఆగస్టు 31 : తెలంగాణ ప్రజలను వాతావారణ శాఖ అలర్ట్ చేసింది. శనివారం రాష్ట్రంలో పలు చోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఉరుములు, మెరుపులతో వేగంతో కూడిన ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచించారు. అల్పపీడనం మరింత బలపడి వాయుగుండంగా మారి పశ్చిమ మధ్య మరియు దాని సమీపంలోని పరిసర వాయువ్య బంగాళాఖాతం వద్ద కేంద్రీకృతమయ్యే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. పాకిస్థాన్ ఈశాన్య అరేబియా సముద్రం మాలేగాన్ , బ్రహ్మపురి జగదల్పూర్, కళింగపట్నం మీదుగా ఆగ్నేయ దిక్కులో కదులుతూ పశ్చిమ మధ్య బంగాళాఖాతంలోని అల్పపీడన ప్రాంతం వరకు అల్పపీడన ద్రోణి విస్తరించింది.


# తెలంగాణ ఫోకస్

తెలుగు దినపత్రిక

ప్రజల తెలంగాణ ప్రతిబింబం


## జూరాల జలాశయానికి కొనసాగుతున్న వరద

జోగులాంబ గద్వాల ఆగస్టు 31 : రాష్ట్రంలో మళ్లీ వర్షాలు దంచికొడుతున్నాయి. దీంతో ప్రాజెక్టులు నిండుకుండను తలపిస్తున్నాయి. జూరాల జలాశయానికి కూడా వరద కొనసాగుతోంది. ప్రాజెక్టు 45 గేట్ల ద్వారా 3.26 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. జూరాల ప్రాజెక్టు ఇన్‌ఫ్లో 2.20 లక్షల క్యూసెక్కులుగా ఉంది. ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షాలకు నారాయణ పేట జిల్లా మక్తల్ మండలంలోని చిట్టెం నర్సిరెడ్డి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌కు వరద పోటెత్తింది. ప్రస్తుతం ప్రాజెక్టుకు 2400 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతుండడంతో 2 గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో తిమ్మాజిపేటలో 9 సెంటీమీటర్ల వర్షపాతం నమోదుకాగా, నాగర్‌కర్నూల్‌లో 8 సెం.మీ., అచ్చంపేటలో 7 సెం.మీ. చొప్పున వర్షపాతం నమోదయింది

సంపుటి: 16 సంచిక : 108 కరీంనగర్ ఆదివారం, సెప్టెంబరు 01, 2024 ఎడిటర్ : బోనగిరి నర్సింగ్ పేజీలు : 8 రూ. 2 రూపాయిలు

# తెలంగాణలో భారీ వర్షాలు

## జిల్లా కలెక్టర్లతో సీఎస్ శాంతి కుమారి టెలీ కాన్ఫరెన్స్



హైదరాబాద్, ఆగష్టు 31 : రాష్ట్ర వ్యాప్తంగా రెండు రోజుల పాటు అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించినందున ఏ విధమైన ప్రాణ, ఆస్తి నష్టం కలుగ కుండా జాగ్రత్తలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై నేడు జిల్లా కలెక్టర్లతో సి.ఎస్ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. డీజీపీ డా. జితేందర్, మున్సిపల్ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్, ప్రణాళిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, నీటి పారుదల శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా, వైద్య ఆరోగ్య శాఖ కార్యదర్శి క్రిస్టినా చోంగ్తు, పంచాయితీ రాజ్ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్, ఫైర్ సర్వీసుల శాఖ డీజీ నాగిరెడ్డి, జీహెచ్ ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి కాటా, మున్సిపల్ పరిపాలన విభాగం సంచాలకులు గౌతమ్ లు కూడా ఈ టెలీ కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సి.ఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ, తెలంగాణా తో పాటు రాష్ట్ర సరిహద్దు ప్రాంతాలలోను భారీ వర్షాలు కురుస్తున్నాయని, ఏ విధమైన ఆకస్మిక విపత్తు ఎదురైనా వాటిని సమర్ధవంతంగా ఎదుర్కోవడానికి సంసిద్ధంగా ఉండాలని పేర్కొన్నారు. కొన్ని ప్రాంతాల్లో క్లౌడ్ బరస్ట్ అయ్యే అవకాశం కూడా ఉందని హెచ్చరించారు. ప్రతీ జిల్లా కలెక్టర్ కార్యాలయం తోపాటు జీహెచ్ఎంసీ, రాష్ట్ర సచివాలయంలోనూ కంట్రోల్ రూమ్ లను తెరవాలని తెలిపారు. లోతట్టు, వరద ప్రాంతాల నుండి ప్రజలు వెళ్లకుండా తగు నిఘా పెట్టాలని అన్నారు. ముఖ్యంగా ఉధృతంగా పారే వాగుల వద్ద ఒక అధికారిని ప్రత్యేకంగా నియమించి పర్యవేక్షించాలని చెప్పారు. వర్షాల దృష్ట్యా జిల్లాల్లో పాఠశాలలకు సెలవు దినంగా ప్రకటించుకునే నిర్ణయం జిల్లా కలెక్టర్లు తీసుకోవాలని సి.ఎస్ స్పష్టం చేశారు. వరద ప్రభావం తీవ్రంగా ఉన్న ప్రాంతాలనుండి ప్రజలను తరలించి పునరావాస శిబిరాలను ఏర్పాటు చేసే విషయంలో ముందస్తు ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు. భారీ వర్షాలు, వరదల వల్ల తీసుకునే జాగ్రత్తలపై ప్రజలను ఎప్పటికప్పుడు ప్రసార మాధ్యమాల ద్వారా చైతన్య పరచాలని అన్నారు. గ్రామాలు, పట్టణాలలోని మంచి నీటి వనరులైన ట్యాంకులు కలుషితం కాకుండా తగు చర్యలు తీసుకోవడంతోపాటు, అంటూ వ్యాధులు ప్రబల కుండా బ్లీచింగ్ పౌడర్, క్లోరినేషన్ లను చేపట్టాలని తెలిపారు. వైద్య బృందాలను అప్రమత్తం చేశామని, అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో తగు మందులను సిద్ధంగా ఉంచామని సి.ఎస్ శాంతి కుమారి తెలిపారు.

# తెలంగాణలో అధికారమే లక్ష్యంగా బీజేపీ పక్కా ప్లాన్

## ఆర్.కృష్ణయ్యను తెలంగాణ బీజేపీ అక్కున చేర్చుకునేలా పావులు

## మందకృష్ణ బీజేపీలో చేరతారా?





హైదరాబాద్, ఆగస్టు 31 : బీజేపీ ఆపరేషన్ -2028 స్టార్ట్ చేసిందా? సామాజిక సమీకరణలతో ఎన్నికల యుద్ధం చేయాలని నిర్ణయించిందా? రాష్ట్రంలోని రెండు ప్రధాన సామాజికవర్గాల నేతలను పార్టీలో చేర్చుకుని మిషన్-2028ని పూర్తి చేయాలని ప్లాన్ చేస్తోందా? ఆల్టర్నేట్ సర్కార్ అంటూ గత ఎన్నికల ముందు ఎంతో హడావుడి చేసిన బీజేపీ ఈసారి ఎట్టి పరిస్థితుల్లో అవకాశం వదులుకోకూడదనే ఉద్దేశంతో నాలుగున్నరేళ్ల ముందు నుంచే పక్కా ప్లాన్ వేస్తోందంటున్నారు. నాలుగున్నరేళ్ల తర్వాత తెలంగాణలో అధికారంలోకి రావడమే టార్గెట్‌గా బీజేపీ పెద్దలు పావులు కదుపుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. రాష్ట్రంలో బలమైన ప్రతిపక్షంగా ఎదిగి 2028 ఎన్నికల్లో విజయం సాధించడమే టార్గెట్‌గా పావులు దుపుతున్నారు కలమం పార్టీ అగ్రనేతలు. పక్కాప్లాన్ ప్రకారం పకడ్బందీ వ్యూహరచన చేస్తున్నారు. సామాజిక సమీకరణలతో పార్టీని బలోపేతం చేయాలని భావిస్తున్న కమలనాథులు తెరచాటుగా మంత్రాంగం నడుపుతూ ప్రత్యర్థులను దెబ్బతీయాలని వ్యూహం రచిస్తున్నట్లు చెబుతున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో 8 చోట్ల గెలిచిన బీజేపీ.. పార్లమెంట్ ఎన్నికల్లో 8 స్థానాలను గెలుచుకుని 56 చోట్ల ప్రభావం చూపింది. ఇక వచ్చే అసెంబ్లీ ఎన్నికల నాటికి రెండు రెట్ల బలం పుంజుకుని అసెంబ్లీపై బీజేపీ జెండా ఎగరేయాలని భావిస్తోంది. ఇందుకోసం బీసీలు, ఎస్సీలకు దగ్గరవ్వాలని పావులు కదుపుతున్నట్లు చెబుతున్నారు. గత ఎన్నికల్లో బీసీ సీఎం నినాదంతో ఆయా వర్గాలకు దగ్గరయ్యేందుకు ప్రయత్నించిన బీజేపీ లోక్‌సభ ఎన్నికల నాటికి ఎస్సీ వర్గీకరణపై స్పష్టమైన విధానం తీసుకుని ఎంఆర్‌పీఎస్ మద్దతు పొందింది. దీంతో మెజార్టీ నియోజకవర్గాల్లో బీజేపీకి మేలు జరిగిందని విశ్లేషణలు ఉన్నాయి. ఈ పరిస్థితుల్లో ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణను బీజేపీలో చేర్చుకోవాలనేది ఆ పార్టీ వ్యూహంగా కనిపిస్తోంది. ఇప్పటికే బీజేపీ పట్ల సానుకూలంగా ఉన్న మంద కృష్ణమాదిగ బీజేపీలోకి వస్తారా? లేదా? అనేది ఆసక్తికరంగా మారింది. తాను రాజకీయ పార్టీలకు దూరమని మంద కృష్ణమాదిగ చెబుతున్నా, ఆయనను ఎలాగైనా ఒప్పించాలనేది కమలనాథుల ఆలోచనగా కనిపిస్తోందంటున్నారు. ఇక ఇదే సమయంలో బీసీ నేత ఆర్.కృష్ణయ్యపైనా బీజేపీ ఫోకస్ చేసినట్లు ప్రచారం జరుగుతోంది. ప్రస్తుతం ఏపీ నుంచి వైసీపీ రాజ్యసభ సభ్యుడిగా వ్యవహరిస్తున్న ఆర్.కృష్ణయ్య ఆ పార్టీని వీడతారని ప్రచారం జరుగుతోంది. వైసీపీకి 11 మంది ఎంపీలు ఉండగా, ఇప్పటికే ఇద్దరు రాజీనామా చేశారు. ఇక మిగిలిన వారిలో ఎక్కువ మంది బీజేపీలో చేరనున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ సమయంలో ఆర్.కృష్ణయ్యను తెలంగాణ బీజేపీ అక్కున చేర్చుకునేలా పావులు కదుపుతున్నట్లు చెబుతున్నారు. బీసీ సంఘాల నేతగా కృష్ణయ్యకు తెలంగాణలో గుర్తింపు ఉంది. గతంలో ఎల్‌బీ నగర్ శాసనసభ్యుడిగానూ ఆయన పనిచేశారు. ఇప్పటికే బీసీ ముఖ్యమంత్రి నినాదం తీసుకున్న బీజేపీ.. బీసీ వర్గాల నేతను ఆకర్షించడం ద్వారా%ొ% వచ్చే ఎన్నికల నాటికి బీసీ ఓటర్లను పోలరైజ్ చేసేలా అడుగులు వేస్తోందని చెబుతున్నారు. వైసీపీ ఎంపీలతోపాటు కృష్ణయ్య బీజేపీలో చేరతారా? లేక సెపరేట్‌గా తెలంగాణ బీజేపీతో కలిసి అడుగులేస్తారా? అన్నది చూడాల్సి వుందంటున్నారు. వైసీపీ ఎంపీల పార్టీ ఫిరాయింపులపై ఒకరిద్దరు ఖండించినా, ఆర్.కృష్ణయ్య మాత్రం ఇప్పటివరకు తన స్పందన తెలియజేయలేదు. ఈ పరిస్థితుల్లో ఆర్.కృష్ణయ్య రాజకీయ అడుగులపై ఆసక్తికర చర్చ జరుగుతోంది.

# మహిళలపై నేరాలకు సంబంధించిన కేసుల్లో సత్వర న్యాయం జరగాలి



ఢిల్లీ: మహిళలపై నేరాలకు సంబంధించిన కేసుల్లో సత్వర న్యాయం జరగాల్సిన అవసరాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శనివారం నొక్కి చెప్పారు. సత్వర న్యాయం అనేది మహిళల భరోసాకు భద్రత ఇస్తుందని అన్నారు. ఢిల్లీలో రెండు రోజుల న్యాయ సదస్సు ప్రారంభమైంది. ఈ సదస్సులో ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. న్యాయవ్యవస్థను రాజ్యాంగ పరిరక్షకులుగా పరిగణిస్తున్నారని, సుప్రీంకోర్టు, న్యాయవ్యవస్థలు బాధ్యతగా వ్యవహరిస్తున్నాయని అన్నారు. మహిళలపై అఘాయిత్యాలు, పిల్లల భద్రతపై సమాజంలో తీవ్రమైన ఆందోళన నెలకొందన్నారు. దేశంలో మహిళల భద్రత కోసం అనేక కఠినమైన చట్టాలు ఉన్నాయన్నారు. 2019 లో ప్రభుత్వం ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేసిందని మోదీ అన్నారు. ఫాస్ట్ ట్రాక్ కోర్టుల విషయంలో జిల్లా మానిటరింగ్ కమిటీల పాత్ర చాలా కీలకమని మోదీ పేర్కొన్నారు. జిల్లా మానిటరింగ్ కమిటీల్లో డిస్ట్రిక్ట్ జడ్జ్, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీలు ఉంటారన్నారు. న్యాయ వ్యవస్థలోని వివిధ అంశాల మధ్య సమన్వయం చేయడంలో జిల్లా కమిటీల పాత్ర చెప్పుకోదగినదని అన్నారు. జిల్లా కమిటీలు చురుకుగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. మహిళా అత్యాచార ఘటనల్లో వీలైనంత త్వరగా న్యాయం జరగాలన్నారు. సుప్రీంకోర్టు 75 ఏళ్ల ప్రయాణంతో పాటు భారత ప్రజాస్వామ్యం, న్యాయ వ్యవస్థ పై ప్రతి ఒక్కరికీ నమ్మకం ఉందన్నారు. సుప్రీంకోర్టుపై కానీ న్యాయవ్యవస్థపై కానీ ఎవరూ ఎప్పుడూ అవిశ్వాసంగా మాట్లాడలేదన్నారు. మన దేశంలో న్యాయ వ్యవస్థ ప్రజాస్వామ్యానికి రక్షణగా నిలుస్తుందని మోదీ అన్నారు. ఎమర్జెన్సీ విధించడాన్ని 'చీకటి' కాలంగా అభివర్ణించిన ప్రధాని, ప్రాథమిక హక్కులను కాపాడటంలో న్యాయవ్యవస్థ కీలక పాత్ర పోషించిందని మోదీ అన్నారు. జాతీయ భద్రతకు సంబంధించిన విషయాలపై, జాతీయ ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా న్యాయవ్యవస్థ జాతీయ సమగ్రతను కాపాడిందని కొనియాడారు.

## తెలంగాణ పిసిసి అధ్యక్షుడిగా మహేశ్ కుమార్ గౌడ్ ?

హైదరాబాద్ ఆగష్టు 31 : టిపిసిసి చీఫ్ పదవిపై నెలకొన్న ఉత్కంఠకు నేడు తెరపడనుంది. తెలంగాణ పిసిసి చీఫ్ ఎవరనేది తేలిపోనుంది. ఇప్పటికే కాంగ్రెస్ అధిష్టానం తెలంగాణ పిసిసి చీఫ్ పేరును ఖారారు చేసినట్లు తెలుస్తోంది. దాన్ని అధికారికంగా ప్రకటించడమే ఆలస్యం. తెలంగాణతో పాటు మూడు రాష్ట్రాల కు కొత్త పిసిసి చీఫ్‌లపై కాంగ్రెస్ హైకమాండ్ కసరత్తు పూర్తి చేసింది. మూడు రాష్ట్రాల ను పిసిసి చీఫ్‌లను ఏఐసిసి ప్రకటించనుంది. నేటి సాయంత్రం లేదా రేపు ఉదయం మూడు రాష్ట్రాలకు కొత్త పిసిసి అధ్యక్షుల ప్రకటన వెలువడే అవకాశం ఉంది. తెలంగాణ పిసిసి అధ్యక్షుడిగా మహేశ్ కుమార్ గౌడ్ పేరు ఖరారు అయినట్లు సమాచారం. అలాగే పశ్చిమ బెంగాల్ పిసిసి చీఫ్‌గా దీపాదాస్ మున్షీ, కేరళ పిసిసి అధ్యక్షుడుగా కెసి. వేణుగోపాల్ పేరు ఖరారయినట్లు సమాచారం.

# గగన్ పహాడ్‌లో అక్రమ కట్టడాలు కూల్చివేత





హైదరాబాద్, ఆగస్టు 31 : హైదరాబాద్ నగరంలో అక్రమ నిర్మాణాలపై 'హైడ్రా' కొరడా ఝుళిపిస్తోంది. శనివారం ఉదయం గగన్ పహాడ్‌లో అక్రమ కట్టడాలను కూల్చేశారు. గతంలో పలుమార్లు నోటీసులిచ్చినా పట్టించుకోకుండా అక్రమ నిర్మాణాలు చేపట్టినట్లు అధికారులు గుర్తించారు. భారీ బందోబస్తు మధ్య అప్పా చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో నిర్మించిన అక్రమ కట్టడాలను తొలగించారు. కూల్చివేతల సమయంలో ఎవరినీ అనుమతించలేదు. చెరువు మొత్తం విస్తీర్ణం 34 ఎకరాలు కాగా.. ఇందులో 3 ఎకరాలు కబ్జా చేసి గోడౌన్లు నిర్మించినట్లు అధికారులు గుర్తించారు. దాదాపు 15 ఎకరాల్లో నిర్మించిన అక్రమ కట్టడాలను హైడ్రా యంత్రాంగం తొలగిస్తోంది. మొత్తం 13 అక్రమ నిర్మాణాలు గుర్తించిన అధికారులు.. ఇప్పటివరకూ 2 రెండు నిర్మాణాలను కూల్చేశారు. భారీ వర్షంలోనూ కూల్చివేతలు కొనసాగుతున్నాయి. మరోవైపు, అమీన్ పూర్‌లో హైడ్రా కమిషనర్ రంగనాథ్ శనివారం పర్యటించి పలు చెరువులను పరిశీలించనున్నారు. వెంకటరమణ కాలనీ, చక్రపురి కాలనీల్లో నిర్మించిన అక్రమ కట్టడాలను గుర్తించనున్నారు. ఈ క్రమంలో స్థానికులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. మొన్న కన్వెన్షన్, నిన్న రాంనగర్, నేడు గగన్ పహాడ్.. ఇలా నగరంలో చెరువుల కబ్జాలు, ఎఫ్‌టీఎల్ పరిధుల్లో అక్రమ కట్టడాలపై 'హైడ్రా' ఉక్కుపాదం మోపుతోంది. పలువురు రాజకీయ, సినీ, వ్యాపార ప్రముఖులకు సంబంధించి అక్రమ నిర్మాణాలకు హైడ్రా అధికారులు నోటీసులిచ్చి అనంతరం చర్యలు చేపడుతున్నారు. అక్రమ కట్టడాలపై స్థానికుల ఫిర్యాదుపైనా వెంటనే స్పందిస్తున్నారు. ఇందులో భాగంగానే హైదరాబాద్‌లోని అడిక్‌మెట్ డివిజన్ రాంనగర్ చౌరస్తాలోని మణెమ్మ కాలనీలో నాలాను ఆక్రమించి నిర్మించిన కట్టడాలను 'హైడ్రా' అధికారులు శుక్రవారం కూల్చేశారు. కమిషనర్ రంగనాథ్ 2 రోజుల క్రితం వీటిని పరిశీలించగా.. ఆయన ఆదేశాలతో వచ్చిన నివేదిక మేరకు చర్యలు చేపట్టారు. నగరంలో ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్, ప్రభుత్వ భూముల్లో అనధికారికంగా నిర్మించిన కట్టడాలను హైడ్రా కూల్చేస్తోంది. నెల రోజుల వ్యవధిలోనే 18 నిర్మాణాలను కూల్చి 43 ఎకరాల ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు ప్రకటించారు. అయితే, కొన్ని చోట్ల తమకు నోటీసులు ఇవ్వకుండానే అధికారులు భవనాలు కూల్చేస్తున్నారని అక్కడి స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అన్ని అనుమతులు తీసుకునే భవనాన్ని నిర్మించామని అయినా నోటీసులు ఇచ్చి కూల్చేస్తున్నారని పేర్కొంటున్నారు. మరోవైపు, చెరువులు, కుంటలు, బఫర్ జోన్ పరిధుల్లో నిర్మాణాలకు అనుమతిచ్చిన అధికారులపైనా హైడ్రా చర్యలకు సిద్ధమవుతోంది. ఇప్పటికే ఆరుగురు అధికారులపై క్రిమినల్ కేసుల నమోదుకు సైబరాబాద్ సీపీకి 'హైడ్రా' సిఫార్సు చేసింది.

# అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేస్తాం : సిఎం రేవంత్ హామి

హైదరాబాద్ : అగ్రిగోల్డ్ అంశంపై సమగ్ర విచారణ జరిపి బాధితులకు న్యాయం చేస్తామని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ హామి ఇవ్వడం పట్ల తెలంగాణ అగ్రిగోల్డ్ బాధితుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు, సిపిఐ సహాయ కార్యదర్శి ఎన్.బాలమల్లేష్ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు ఎన్.సునీత హర్షం వ్యక్తం చేశారు. అగ్రిగోల్డ్ సంస్థ ఎక్కువ లాభాలు ఇస్తామని నమ్మించి ప్రజల నుంచి డిపాజిట్లను సేకరించి మోసం చేసిందని, వారికి న్యాయం చేయాలని కోరుతూ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్ కూనంనేని సాంబశివరావు నేతృత్వంలో తెలంగాణ అగ్రిగోల్డ్ బాధితుల సంఘం ప్రతినిధుల బృందం సిఎం రేవంత్ కలిసి వినతి పత్రం సమర్పించింది. రాష్ట్రంలో అగ్రిగోల్డ్ బాధితులు 5 లక్షలమంది ఉన్నారని, వీరి నుంచి ఆ సంస్థ రూ.500 కోట్లను సేకరించిందని తిరిగి చెల్లించే సమయం ఆ సంస్థ చేతులెత్తేసిందని సిఎంకు బాలమల్లేష్ వివరించారు. రాష్ట్రంలో ఆ సంస్థకు దాదాపు రూ.1000 కోట్లకు పైగా ఆస్తులున్నాయని వాటిని ప్రభుత్వం వెంటనే స్వాధీనం చేసుకుని వేలం వేయడం వేసి మోసపోయిన బాధితులకు డబ్బులు చెల్లించి న్యాయం చేయాలని ఈ సందర్భంగా ఆయన సిఎంకు విజ్ఞప్తి చేశారు. ఇందుకు సంబంధించి ఉన్నతాధికారులతో హైపవర్ కమిటీ ఏర్పాటు చేయాలని, ఆగ్రిగోల్డ్ కంపెనీ పౌండర్ డైరెక్టర్లు, వారి కుటుంబ సభ్యుల బినామీ పేర్ల మీద ఉన్న అన్ని ఆస్తులను తక్షణమే ఆటాచ్ చేయాలని సిఎంను కోరారు.

# 25 వేల టీచర్ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలి : కేటీఆర్



హైదరాబాద్ : రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పాఠశాల విద్యను తీవ్ర నిర్లక్ష్యం చేస్తూ పేద, మధ్య తరగతి విద్యార్థులను చదువుకు దూరం చేస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులు లేరన్న కారణంతో ఈ ఏడాది దాదాపు గా 1,864 స్కూళ్లను మూసేసే ప్రయత్నం చేస్తున్నారని వార్తలు వస్తున్నాయి. ఇదే నిజమైతే ఇంతకన్నా ఆందోళన చెందాల్సిన అంశం మరొకటి లేదని కేటీఆర్ పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తూ పేద, మధ్య తరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాల్సిన ప్రభుత్వం ఆ దిశగా చర్యలు చేపట్టకుండా స్కూళ్లను మూసి వేయాలని భావిస్తుండటం సిగ్గుచేటన్నారు. 2024లో ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాల సంఖ్య అంతకుముందు ఏడాదితో పోల్చుకుంటే దాదాపు 2.4 లక్షలు తగ్గింది. ఇది రాష్ట్ర విద్యారంగానికి ప్రమాద సంకేతమని ఆందోళన వ్యక్తం చేశారు. 8 నెలల కాలంలోనే ప్రభుత్వ విద్యను కాంగ్రెస్ సర్కార్ అస్తవ్యస్థం చేసిందని మండిపడ్డారు. అసలు ప్రభుత్వ స్కూళ్లలో విద్యార్థుల సంఖ్య ఎందుకు తగ్గుతుందో గుర్తించి ఆ సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వం నిద్రావస్థలో ఉండటంతోనే ఈ దుస్థితి దాపురించిందన్నారు. ప్రధానంగా విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా టీచర్ల సంఖ్య లేకపోవటంతోనే ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాలు తగ్గుతున్నాయని కేటీఆర్ ఆరోపించారు.

# తెలంగాణ నుండి ఫోకస్

తెలుగు దినపత్రిక

ఆదివారం, సెప్టెంబరు 01, 2024


## సినిమాలపై రాజకీయాలా

నటి కంగనా రనౌత్ ఉన్నచోటుకు వివాదాలు వస్తాయో లేక వివాదాలను వెతుకుంటూ కంగనా వెళ్తారో కానీ.. కంగనా, కాంట్రవర్సీలు ఎప్పుడూ కలిసే ఉంటాయి. తాజాగా ఆమె స్వీయదర్శకత్వంలో నటించిన ఎమర్జెన్సీ మూవీ..వివాదాలకు కేరాఫ్‌గా మారింది. నిత్యం వివాదాలతో సహవాసం చేసే కంగనా.. ఎమర్జెన్సీ మూవీతో మారోసారి కంట్రావర్సీకి కేరాఫ్‌గా మారారు. ఈ మూవీని ఎట్టి పరిస్థితుల్లోనూ అడ్డుకుంటామని ఓ వర్గం హెచ్చరిస్తుంటే.. కంగనా మాత్రం తగ్గేదే లేదంటూ కౌంటర్ ఇస్తున్నారు. మరోవైపు తెలంగాణతో పాటు పలు రాష్ట్రాల్లో "ఎమర్జెన్సీ" మూవీని బ్యాన్ చేసే దిశగా అడుగులు పడుతున్నాయి.మాజీ ప్రధాని ఇందిరాగాంధీ రాజకీయ జీవితం ఆధారంగా "ఎమర్జెన్సీ" మూవీని తెరకెక్కించారు. ఇందులో కంగనా రనౌత్ కథానాయిక. అనుపమ్ ఖేర్, మహిమా చౌదరి కీలక పాత్రలు పోషించారు. సెప్టెంబర్ 6న మూవీని విడుదల చేసేందుకు చిత్ర యూనిట్ సన్నాహాలు చేస్తోంది. అయితే ఈ చిత్రంలో తమని తప్పుగా చూపించారని సిక్కులు ఆరోపిస్తున్నారు. ఈ సినిమా రిలీజ్‌పై బ్యాన్ విధించాలని డిమాండ్ చేస్తున్నారు. మరోవైపు సినిమాను రిలీజ్ చేస్తే చంపేస్తామంటూ కంగనకు బెదిరింపులు కూడా వస్తున్నాయి. అయితే ఎన్ని ఆరోపణలు ఎదురైనా.. బెదిరింపులు వచ్చినా భయపడే ప్రసక్తే లేదంటున్నారు కంగనా. ఎట్టి పరిస్థితుల్లోనూ సినిమాను రిలీజ్ చేసి తీరుతానని, ఎవరు అడ్డుకుంటారో చూస్తానంటూ కౌంటర్ ఇస్తున్నారు. ఇంత జరుగుతున్నప్పటికి బాలీవుడ్ నుంచి తనకు మద్దతు లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు కంగనా. బాలీవుడ్‌లో టాలెంట్ ఉన్నవారికి ఎలాంటి గుర్తింపు లభించదని, ఇదొక నిస్సాహాయ ప్రదేశమని సంచలన వ్యాఖ్యలు చేశారు. కంగనా తెరకెక్కించిన ఎమర్జెన్సీ చిత్రాన్ని.. తెలంగాణ కాంగ్రెస్ నేతలు కూడా తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఇందిరాగాంధీ కుటుంబాన్ని ప్రజలకు దూరం చేయాలని ప్రధాని మోదీ ప్రయత్నిస్తున్నారని, కాంగ్రెస్ నేతలు మండిపడుతున్నారు. కాంగ్రెస్‌ను నేరుగా ఎదుర్కోలేక కంగనా రూపంలో బీజేపీ కుట్రలు చేస్తోందని ఆరోపిస్తున్నారు హస్తం పార్టీ నేతలు.కెరీర్ ఆరంభంలో ఆఫర్స్ లేక తాను తీవ్ర ఇబ్బందులు పడ్డానని, ఓ దశలో విదేశాలకు కూడా వెళ్లిపోవాలనుకున్నానంటూ కామెంట్స్ చేశారు. అలాగే తన సినిమాకు ఇంకా సెన్సార్ సర్టిఫికేట్ రాకపోవడంపై కూడా అసహనం వ్యక్తం చేస్తున్నారు కంగనా. తన సినిమా కోసం ఎలాంటి పోరాటం చేయడానికైనా సిద్ధమేనని..అవసరమైతే న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తానని ప్రకటించారు.యాక్టర్ నుండి పొలిటిషియన్‌గా మారిన కంగనాకు వివాదాలు కొత్త కాదు. బంగ్లాదేశ్ ఆందోళకారులతో రైతులను కంగనా పోల్చడంపై ఇటీవల దుమారం చెలరేగింది. గతంలో కూడా సాగు చట్టాలను వ్యతిరేకించిన వాళ్లను, ఉగ్రవాదులతో పోల్చారు కంగనా. రైతుల నిరసనల వెనుక విదేశీ కుట్ర ఉందంటూ ఆరోపించారు. ప్రభాస్ ఏక్ నిరంజన్ తో మనకు పరిచయమైనా పూర్తిగా హిందీ సినిమాలకే పరిమితమైన కంగనా రౌనత్ క్రిష్ దర్శకత్వం వహించిన మణికర్ణికతో మనకు మరింత దగ్గరయ్యింది. ఫైర్ బ్రాండ్ గా పేరున్న ఈ ఉంగరాల జుత్తు అమ్మాయి స్వంతంగా డైరెక్ట్ చేసిన మూవీ ఎమర్జెన్సీ. సెప్టెంబర్ 6 విడుదల కావాల్సిన ఈ చిత్రానికి వివాదాలు చుట్టుముట్టాయి. ఇందిరాగాంధీ 1975 నుంచి 1977 వరకు విధించిన అత్యయిక పరిస్థితి దేశంలో తీవ్ర అలజడికి దారి తీసింది. పౌర హక్కులను అడ్డుకునే చట్టం కావడంతో పాటు ఎన్నికలను సైతం నిలిపేసే వ్యవస్థను తేవడంతో ఒక్కసారిగా కలకలం రేగింది.ఎమర్జెన్సీ నడిచిన 21 నెలల పాటు ఎదురుకున్న ఆనాటి స్థితిగతులను కళ్ళకు కట్టినట్టు చూపాలనే ఉద్దేశంతో కంగన రౌనత్ దాన్ని అదే టైటిల్ తో తెరకెక్కించింది. అప్పట్లో పలు వివాదాలకు కేంద్ర బిందువుగా నిలిచిన ఇందిరాగాంధీ కొడుకు సంజయ్ గాంధీ గురించి కూడా ఇందులో కీలక ప్రస్తావన ఉందట. సదరు నటుడికి బెదిరింపు కాల్స్ వచ్చాయి. సహజంగానే కాంగ్రెస్ పార్టీ నుంచి ఈ సినిమా పట్ల తీవ్ర వ్యతిరేకత ఎదురవుతోంది. పలు మైనారిటీ వర్గాలతో పాటు పంజాబ్ కు చెందిన కుల సంఘాలు ఎమర్జెన్సీని నిషేదించాలని అర్జీలు పెట్టుకున్నాయి. సెన్సార్ బోర్డు సైతం ఇందులో సున్నితత్వాన్ని గుర్తించింది.గతంలో ఇదే తరహాలో ఇందూ సర్కార్ అనే మూవీ వచ్చింది. కానీ స్టార్ క్యాస్టింగ్ లేకపోవడంతో పాటు తీసిన విధానం ఆసక్తికరంగా లేకపోవడంతో ఫ్లాప్ అయ్యింది. అందుకే ఎక్కువ కాంట్రావర్సికి చోటు దక్కలేదు. కానీ ఇప్పుడు కంగనా రౌనత్ లాంటి పేరున్న ఆర్టిస్ట్ తీయడంతో ఎక్కడ లేని ప్రచారం వచ్చేసింది. అధికారంలో ఉన్నది బిజెపి ప్రభుత్వం కాబట్టి క్లియరెన్స్ వస్తుందనే కామెంట్ల నేపథ్యంలో ఒకవేళ వివాదం కోర్టు మెట్లు ఎక్కితే ఎలాంటి తీర్పు వస్తుందో చూడాలి. మోక్షం దక్కించుకుని బయటికి వచ్చాక నిజంగా ఊహించినట్టు వివాదాస్పద అంశాలు ఉంటే మాత్రం కంగనాకు ఇబ్బందే.కేంద్ర తీసుకున్న చర్యల వల్లే పరిస్థితి అదుపులో ఉందని, లేకుంటే దేశంలో బంగ్లాదేశ్ తరహా పరిస్థితికి దారి తీసేదని తీవ్ర వ్యాఖ్యలు చేశారు కంగనా.కంగనా వ్యాఖ్యలతో భగ్గుమన్నారు కాంగ్రెస్ నేతలు. రైతులను ఉగ్రవాదులతో పోల్చిన కంగనాను, బీజేపీ నుంచి బహిష్కరించాలని డిమాండ్ చేశారు. దీంతో రంగంలోకి దిగిన బీజేపీ హైకమాండ్.. కంగనా వ్యాఖ్యలతో పార్టీకి సంబంధం లేదని వివరణ ఇచ్చింది. రైతులపై కంగనా చేసిన వ్యాఖ్యలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన బీజేపీ, భవిష్యత్‌లో ఇలాంటి కామెంట్స్ చేయవద్దని హెచ్చరించింది. ఆ వివాదం సద్దుమణిగిందో లేదో, ఎమర్జెన్సీ మూవీతో మరోసారి కాంట్రవర్సీలో చిక్కుకున్నారు నటి, బీజేపీ ఎంపీ కంగనా రనౌత్.ఎట్టి పరిస్థితుల్లోనూ సినిమాను రిలీజ్ చేసి తీరుతానని, ఎవరు అడ్డుకుంటారో చూస్తానంటూ కౌంటర్ ఇస్తున్నారు.

## మరో డీఎస్సీకి సన్నాహాలు





హైదరాబాద్, ఆగస్టు 31 : తెలంగాణలోని ప్రభుత్వ పాఠశాలల్లో 11,062 పోస్టుల భర్తీకి ఇటీవల డీఎస్సీ పరీక్ష నిర్వహించిన ప్రభుత్వం మరో డీఎస్సీకి కసరత్తు చేస్తోంది. డిసెంబర్/జనవరిలో నోటిఫికేషన్ జారీ చేసి జూన్–జులైలోపు నియామకాలు పూర్తి చేయాలని భావిస్తున్నట్లు సమాచారం. ఆలోపు టెట్ కూడా నిర్వహించే అవకాశం ఉంది. ప్రస్తుత డీఎస్సీతో ఎంతమంది ఉపాధ్యాయులు భర్తీ అవుతారు? ఇంకా ఎన్ని ఖాళీలుంటాయనే సమాచారాన్ని జిల్లాల వారీగా సేకరిస్తోంది. ఇందుకు సంబంధించి ఖాళీలు ఎన్ని ఉన్నాయనే అంశంపై అధికారులు కసరత్తు మొదలుపెట్టారు. ఇప్పటికే 11,062 పోస్టుల భర్తీకి డీఎస్సీ నిర్వహించి ప్రాథమిక కీని విడుదల చేశారు. సెప్టెంబరు మొదటి వారంలో ఫలితాలు వెలువడే అవకాశం ఉంది. ఆ తర్వాత అక్టోబరు నెలాఖరు నాటికి జిల్లాల వారీగా నియామకాలను పూర్తి చేయాలని అధికారులు భావిస్తున్నారు. అవి కాగానే కొత్త డీఎస్సీని ప్రకటించాలనే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం.కొత్త డీఎస్సీ కోసం రాష్ట్రంలో భర్తీ చేయాల్సిన ఉపాధ్యాయ పోస్టుల సంఖ్య ఏ మేరకు ఉండవచ్చనే అంశంపై అధికారులు జిల్లాల వారీగా సమాచారం సేకరిస్తున్నారు. పాఠశాలల సంఖ్య, అందులోని విద్యార్థులు, ఖాళీల వివరాలను పరిశీలిస్తున్నారు. ఇప్పటికే ప్రకటించిన డీఎస్సీ ద్వారా నియమితులయ్యే ఉపాధ్యాయులు అందుబాటులోకి వచ్చిన తర్వాత.. ఇంకా ఎన్ని ఖాళీలు ఉంటాయన్న దానిపై అధ్యయనం చేస్తున్నారు. కాగా, పాఠశాలల్లో ఖాళీలు ఉన్నా.. వాటిని భర్తీ చేయడంలో సమస్యలు తలెత్తే అవకాశం కనిపిస్తోంది. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల్లో చేరే విద్యార్థుల సంఖ్య యేటా పడిపోతోంది. దాంతో చాలాచోట్ల టీచర్ పోస్టులున్నా.. అందుకుతగ్గట్లుగా విద్యార్థులు లేరు. ఇలాంటి సందర్భంలో క్రమబద్ధీకరణను అమలు చేయాలి. ఉపాధ్యాయులను విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉన్న ఇతర పాఠశాలలకు బదిలీ చేయాల్సి ఉంటుంది. కానీ, ఇప్పటివరకు అలాంటి ప్రయత్నం జరగడం లేదు. ఈ పనిచేసిన తర్వాతనే ఖాళీల భర్తీకి చర్యలు తీసుకుంటే ప్రయోజనం అన్న అభిప్రాయం వినిపిస్తోంది.తెలంగాణలో ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి జులై 18 నుంచి ఆగస్టు 5 వరకు డీఎస్సీ కంప్యూటర్ ఆధారిత పరీక్షలు నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ పరీక్షలకు మొత్తం 2,79,957 దరఖాస్తులు అంగా... మొత్తం 2,45,263 మంది (87.61 శాతం) పరీక్షలకు హాజరయ్యారు. డీఎస్సీ పరీక్షలకు 34,694 మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారు. అత్యధికంగా సెకండరీ గ్రేడ్ టీచర్ (ఎస్‌జీటీ) పోస్టులకు 92.10 శాతం హాజరయ్యారని పాఠశాల విద్యాశాఖ తెలిపింది. ఉపాధ్యాయ దినోత్సవం సెప్టెంబరు 5 నాటికి నియామక పత్రాలు ఇవ్వాలని ప్రభుత్వ యోచనగా ఉంది.తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మేరకు తమకు ఉద్యోగాలివ్వాలని కోరుతూ 2008–డీఎస్సీ బాధితులు సీఎం రేవంత్ రెడ్డి నివాసానికి తరలివచ్చారు.

## ప్రేయసి పిలిచిందని వెళ్లి అడ్డంగా బుక్

హైదరాబాద్, ఆగస్టు 31 : గాజులరామారం కాల్పుల కేసును పోలీసులు ఛేదించారు.. కొద్ది రోజుల క్రితం ఒక బార్ ముందు పెట్రోల్ దొంగతనం చేస్తున్న వ్యక్తులను బార్ సిబ్బంది అడ్డగించారు. జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ ఘటన జరిగింది. గాజులరామారం వద్ద ఉన్న ఒఔ బార్ ముందు ఆగి ఉన్న వాహనాల నుంచి పెట్రోల్ దొంగతనం చేస్తున్న వ్యక్తులను బార్ సిబ్బంది అఖిలేష్ అడ్డుకున్నాడు.. అప్పటికే స్పాట్‌లో ఉన్న ముగ్గురు నిందితులు పూర్ణిమ, గౌతమ్, అజయ్‌లు బార్ సిబ్బందిపై దాడి చేసే ప్రయత్నం చేశారు. అయితే గొడవ పెద్దది కావడతో పూర్ణిమ తన స్నేహితుడు నరేష్‌కు ఫోన్ చేసింది. దీంతో హుటాహుటిన నరేష్ తనతో పాటు గ్యాంగ్ మొత్తాన్ని బార్ వద్దకు తీసుకువచ్చాడు. ఇద్దరి మధ్య మాట పెరగటంతో నరేష్ తన వద్ద ఉన్న గన్ తీసుకొని కాల్పులు జరిపాడు. అయితే, గాల్లోకి కాల్పులు జరపడంతో బార్ సిబ్బంది అఖిలేష్, నితీష్ భయపడిపోయారు. అక్కడినుండి పారిపోయిన నిందితులు దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ఒక ప్రాంతంలో నివాసం ఉంటున్నారు. ఈ ఘటనపై పోలీసులకు బార్ సిబ్బంది ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న జీడిమెట్ల పోలీసులు సిసిటీవీ కెమెరా విజువల్స్ ఆధారంగా మొత్తం 15 మంది నిందితులను అదుపులోకి తీసుకున్నారు.వీరిలో ప్రధాన నిందితుడు నరేష్ గాల్లోకి కాల్పులు జరిపాడు. అయితే నరేష్ కు తుపాకీ ఎక్కడినుండి వచ్చిందని విషయంపై పోలీసులు ఆరా తీశారు. రియల్ ఎస్టేట్ వ్యాపారాల్లో బెదిరింపులకు పాల్పడి డాన్ గా ఎదగాలనుకుంటున్నానని.. అందుకే తుపాకీ కొనుక్కున్నాను అంటూ నరేష్ పోలీసులకు సమాధానమిచ్చాడు. నరేష్ పై త్వరలోనే పిడి యాక్ట్ పెడతామని పోలీసులు స్పష్టం చేశారు. కేవలం రియల్ ఎస్టేట్ తగాదాల కోసమే తుపాకీ కొనుక్కున్నానని.. చెప్పడం చర్చనీయాంశంగా మారింది.. ఇదే తరుణంలో పూర్ణిమ ఫోన్ చేసి రమ్మని పిలిచేసరికి తాను తుపాకీతో అక్కడికి చేరుకుని.. అక్కడున్న వారిని బెదిరించేందుకు గాల్లోకి కాల్పులు జరిపినట్టు నరేష్ పోలీసుల ముందు అంగీకరించాడు. మొత్తం 15 మంది నిందితులను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు.నిందితుల నుంచి నాటు తుపాకీ, 87 బుల్లెట్లు, తల్వార్‌ను స్వాధీనం చేసుకున్నట్లు డీసీపీ కోటిరెడ్డి వెల్లడించారు.

# పెన్షన్ చిక్కుల్లో ప్రభుత్వాలు, పార్టీలు



కేంద్రంలోని అధికార పక్షంతో సహా రాజకీయ పార్టీలు, ముఖ్యమంత్రులు ఇప్పుడు ఒక ఉభయ సంకటంలో ఉన్నారు. వారు ఎదుర్కొంటున్న సందిగ్ధత పెన్షన్ (పింఛన్) పథకానికి సంబంధించినది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం కొద్ది రోజుల క్రితం కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఒక కొత్త పెన్షన్ పథకాన్ని ప్రవేశపెట్టింది. యూనిఫైడ్ పెన్షన్ స్కీమ్ (యూపీఎస్) అనే ఆ కొత్త పింఛన్ పథకం వచ్చే ఆర్థిక సంవత్సరం (1, ఏప్రిల్, 2025) నుంచి అమలులోకి వస్తుంది. 'ఇది ఉద్యోగుల గౌరవం, ఆర్థిక భద్రతకు భరోసా ఇచ్చే పథకం' అని ప్రధాని మోదీ అన్నారు. కేంద్రంలోని అధికార పక్షంతో సహా రాజకీయ పార్టీలు, ముఖ్యమంత్రులు ఇప్పుడు ఒక ఉభయ సంకటంలో ఉన్నారు. వారు ఎదుర్కొంటున్న సందిగ్ధత పెన్షన్ (పింఛన్) పథకానికి సంబంధించినది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం కొద్ది రోజుల క్రితం కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఒక కొత్త పెన్షన్ పథకాన్ని ప్రవేశపెట్టింది. యూనిఫైడ్ పెన్షన్ స్కీమ్ (యూపీఎస్) అనే ఆ కొత్త పింఛన్ పథకం వచ్చే ఆర్థిక సంవత్సరం (1, ఏప్రిల్, 2025) నుంచి అమలులోకి వస్తుంది. 'ఇది ఉద్యోగుల గౌరవం, ఆర్థిక భద్రతకు భరోసా ఇచ్చే పథకం' అని ప్రధాని మోదీ అన్నారు. ఉద్యోగ విరమణ వయసు దాటిన భారత పౌరులు అందరూ పెన్షన్ పొందడం లేదు. ఆ మాటకొస్తే అసలు ఎటువంటి పింఛన్ పొందనివారే దేశ జనాభాలో అత్యధికంగా ఉన్నారు. కారణమేమిటి? ఒక పౌరుడికి అతని వృద్ధాప్యంలో పెన్షన్‌ను ప్రసాదించే సామాజిక భద్రతా సదుపాయం ఏదీ మన దేశంలో లేదు ప్రైవేట్ రంగంలో ఉద్యోగులుగా ఉన్న కోట్లాది పౌరులు ఉద్యోగ విరమణ అనంతరం ఎటువంటి పింఛన్‌కు నోచుకోవడం లేదు. చివరకు దేశ సరిహద్దులను కాపాడే సాయుధ బలగాలలోని స్వల్ప కాలిక సర్వీస్ కమిషన్డ్ అధికారులకు సైతం పెన్షన్ సదుపాయం లేదు. దేశ ప్రజల సగటు జీవిత కాలం తక్కువగా ఉన్నప్పుడు పెన్షన్ ఒక సమస్య కాలేదు. ఆ సామాజిక భద్రతకు ఎవరూ ప్రాధాన్యమివ్వలేదు. కొద్ది మంది మాత్రమే పెన్షన్ పొందేవారు. ఉద్యోగ విరమణ అనంతరం దీర్ఘకాలం జీవించే వారూ తక్కువే. 1947లో స్వతంత్ర భారతదేశం ఆవిర్భవించినప్పుడు భారతీయుల సగటు జీవితకాలం కేవలం 35 సంవత్సరాలు మాత్రమే. ఇప్పుడు మన సగటు ఆయుర్దాయం 70 సంవత్సరాలకు పై మాటే. ఉద్యోగ విరమణ అనంతరం పెన్షన్ చెల్లించాల్సిన బాధ్యత సగటున పది లేదా పన్నెండు సంవత్సరాల దాకా ఉంటుంది. కుటుంబ పెన్షన్ సదుపాయముంటే అతడు/ ఆమె చనిపోయిన తరువాత భార్య/ భర్తకు పెన్షన్ చెల్లించడం తప్పనిసరి అవుతుంది. ఈ కారణంగానే చాలా మంది యజమానులు పెన్షన్ కల్పనకు విముఖత చూపడం కద్దు. అయితే ఉద్యోగులు విధిగా పెన్షన్‌ను కోరుకోవడం కూడా అంతే కద్దు. ఇది అత్యంత సహజం. ఉద్యోగులు పెన్షన్‌ను కోరుకోవడం పూర్తిగా సమర్థనీయం. సుదీర్ఘకాలం, విధేయంగా సేవలు అందించిన తరువాత జీవన భద్రతకు పెన్షన్ అవసరం. పెన్షన్ అనేది వాయిదా వేసిన వేతనం. మరింత స్పష్టంగా చెప్పాలంటే పెన్షన్ ఒక హక్కు. ఈ హక్కు ప్రతి పౌరుడికీ ఉండాలి. విశ్రాంత జీవితంలో గౌరవప్రదంగా, భద్ర భావనతో జీవించేందుకు పెన్షన్ అనేది ఒక సుగమ బాట. ప్రభుత్వోద్యోగుల విషయంలో 'పెన్షన్ హక్కు' వాదన గెలిచింది. అది సరైన వాదన. కనుక న్యాయమైన తీర్పు. మరి పెన్షన్ హక్కు లేని వారి మాట ఏమిటి? (ఇటువంటి వారే దేశ జనాభాలో అత్యధికంగా ఉన్నారని మనం మరచిపోకూడదు). ఆ ప్రశ్నకు సమాధానం పెన్షన్ హక్కును ఆ అసంఖ్యాక పౌరులకు కూడా కల్పించడమే అని నిస్సంకోచంగా చెప్పి తీరాలి. నిజానికి మన సమాజంలోని అన్ని వర్గాలవారూ ప్రయోజనం పొందేలా ఒక సార్వజనీన పెన్షన్ పథకం ఉండి తీరాలి. ప్రభుత్వోద్యోగులకు ఉద్యోగ విరమణ అనంతరం పెన్షన్ భరోసా సంపూర్ణంగా, సుస్థిరంగా లభించిన తరువాత స్థిరపడిన తరువాత బీమా చేసిన కనీస పింఛన్ భావన కూడా ప్రభవించి బలపడింది. ఈ భావన ప్రకారం ఉద్యోగ కాలం చివరి సంవత్సరంలో పొందిన మూల వేతనం ం కరువు భత్యం (బేసిక్ శాలరీ ం డీఏ)లో 50 శాతాన్ని పెన్షన్‌గా చెల్లించేందుకు నిర్ణయం జరిగింది. 2004లో పాత పింఛన్ పథకం (ఓల్డ్ పెన్షన్ స్కీమ్ – ఓపీఎస్) స్థానంలో కొత్త పింఛన్ పథకం (న్యూ పెన్షన్ స్కీమ్ – ఎన్‌పీఎస్) అమలులోకి వచ్చింది. ఈ ఎన్‌పీఎస్, పెన్షన్ సదుపాయం రెండు ఆధారాలకు భంగం కలిగించింది: నాన్ కంట్రిబ్యూటరీ డిఫైన్డ్ బెనిఫిట్ స్కీమ్ (దీని ప్రకారం ఉద్యోగి రిటైర్మెంట్ ప్రయోజనాలకు అవసరమైన మొత్తాన్ని పూర్తిగా ప్రభుత్వమే చెల్లించాలి. ఉద్యోగి ఏమీ చెల్లించనవసరం లేదు)ను పూర్తిగా ఒక డిఫైన్డ్ కంట్రిబ్యూషన్ స్కీమ్ (దీని ప్రకారం పెన్షన్ కోసం ఉద్యోగీ, ప్రభుత్వమూ నిర్దిష్ట మొత్తాలను పెన్షన్‌కై చెల్లించవలసి ఉంటుంది. ప్రావిడెంట్ ఫండ్ మేనేజర్లు ఆ సొమ్మును మదుపు చేసి, వచ్చే రాబడి, పన్ను మినహాయింపుతో ఉద్యోగి పెన్షన్ మొత్తాన్ని నిర్ణయిస్తారు)కు మార్చి వేసిందిబీ కనీస పెన్షన్ భావనను ఎన్‌పీఎస్ పూర్తిగా త్యజించింది. ఎన్‌పీఎస్‌ను మరింత సులభరీతిలో వివరిస్తాను: ఎన్‌పీఎస్‌లో ఉద్యోగులు తమ మూలవేతనంలో 10 శాతాన్ని పెన్షన్ కోసం చెల్లిస్తారు. ప్రభుత్వం కూడా తన వంతుగా 10 శాతం మొత్తాన్ని జమ చేస్తుంది. ఇలా జమ చేసిన డబ్బుతో ప్రభుత్వం ఎంపిక చేసిన బ్యాంకులు లేదా ఆర్థిక సంస్థలకు చెందిన ఫండ్ మేనేజర్లు వివిధ మార్గాల్లో మదుపు చేస్తారు. ఆ మదుపుల ద్వారా వచ్చే రాబడి ఒక్కోసారి ఒక్కో విధంగా ఉంటుంది. ఇంత రాబడి వస్తుందనే భరోసా ఉండదు. ఈ కారణంగానే ఉద్యోగులు ఎన్‌పీఎస్‌ను వ్యతిరేకించారు. పెద్ద ఎత్తున నిరసనలు ప్రజ్వరిల్లాయి. నాటి ప్రధాని వాజపేయి ఉద్యోగుల ఒత్తిడికి లొంగలేదు. ఆయన తరువాత ప్రధానమంత్రి అయిన మన్మోహన్‌సింగ్ కూడా ఎన్‌పీఎస్ అమలుకే కట్టుబడి ఉన్నారు. పది సంవత్సరాల పాటు ఉద్యోగుల డిమాండ్‌ను నిర్ద్వంద్వంగా తిరస్కరిస్తూ వచ్చారు. 2014లో అధికారంలోకి వచ్చిన ప్రధాని మోదీ సైతం పది సంవత్సరాల పాటు ఉద్యోగుల డిమాండ్‌కు ససేమిరా అంటూ వచ్చారు. అయితే 2024 లోక్‌సభ ఎన్నికల్లో ప్రజల తీర్పు పరిస్థితిని పూర్తిగా మార్చివేసింది. మోదీ ప్రభుత్వం యూపీఎస్‌ను తీసుకువచ్చింది. ఆగస్టు 3, 2022న ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో విడుదల చేసిన ఒక ప్రకటన ప్రకారం కేంద్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఖ్య 69,76,240. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024–25)లో వీరికి పింఛన్లు చెల్లించేందుకు బడ్జెట్ పరమైన వ్యయం రూ.2,43,296 కోట్లు. మీడియా వార్తల ప్రకారం మార్చి 2023 నాటికి ఎన్‌పీఎస్‌లో 23.8 లక్షల మంది కేంద్ర ప్రభుత్వోద్యోగులు, 60.7 లక్షల మంది రాష్ట్ర ప్రభుత్వోద్యోగులు ఉన్నారు. 2024లో వీరి సంఖ్య కొంచెం అటూ ఇటూగా ఉండవచ్చు. అయితే దేశ జనాభాలో వీరి సంఖ్య చాలా చాలా స్వల్పమనేది ఒక సునిశ్చిత వాస్తవం. నిధులు సమకూర్చని పెన్షన్ పథకం (అన్‌ఫండెడ్ పెన్షన్ స్కీమ్)తో సమస్యేమిటంటే అది ఆర్థిక వ్యవస్థను దివాలా తీయించే ప్రమాదమున్నది. పాత పెన్షన్ పథకం (ఓపీఎస్) అలాంటి పథకమే. ప్రభుత్వాలు ఉద్యోగి రిటైర్ అయినప్పుడు అతనికి దక్కవలసిన రిటైర్‌మెంట్ ప్రయోజనాలను కరెంట్ రెవెన్యూ రాబడి నుంచి చెల్లించలేవు. 'పే యాజ్ యు గో' రీతిలో చెల్లించడం అసాధ్యం. అందుకు నిధులు సమకూర్చడం అత్యవసరం. ఎవరు సమకూర్చాలి? ప్రభుత్వం సమకూర్చాలి. లేదంటే ఉద్యోగులు సమకూర్చాలి. లేదా ప్రభుత్వమూ ఉద్యోగులూ ఇరువురూ సమకూర్చాలి. ప్రభుత్వమూ, ఉద్యోగులూ నిధులు సమకూర్చే పెన్షన్ పథకమే ఎన్‌పీఎస్. ఈ కొత్త పెన్షన్ పథకానికి ప్రభుత్వం తన వాటాగా 14 శాతాన్ని, ఉద్యోగి తన వాటాగా 10 శాతాన్ని సమకూరుస్తున్నారు. 'నిధులు సమకూర్చడమనేది భద్రమైన ఆర్థిక వ్యవహారం. యూపీఎస్ పెన్షనర్లకు ఆర్థిక భద్రత సమకూరుస్తుందని మోదీ ప్రభుత్వం ఘంటాపథంగా చెప్పుతోంది. ఈ పథకానికి ఉద్యోగులు చెల్లించే వాటా (10 శాతం) యథావిధిగా ఉంటుంది. ప్రభుత్వ వాటా 18.5 శాతానికి పెరుగుతుంది. కనీస పెన్షన్ చెల్లింపునకు యూపీఎస్ హామీపడుతోంది. 25 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసినవారు రిటైర్ అయ్యే ముందు 12 నెలలపాటు తీసుకున్న సగటు మూల వేతనంలో 50 శాతాన్ని కనీస పెన్షన్‌గా నిర్ణయిస్తారు. హీనపక్షం నెలకు రూ.10 వేలు పెన్షన్‌గా లభించే అవకాశం ఉన్నది. ఈ వ్యాసం రాస్తున్న సమయానికి చాలా రాష్ట్ర ప్రభుత్వాలు యూపీఎస్‌పై తమ వైఖరి ఏమిటో వెల్లడించలేదు. అసలు ఎలాంటి ప్రకటనలు చేయలేదు. కాంగ్రెస్‌తో సహా ప్రధాన రాజకీయ పక్షాలు యూపీఎస్‌పై తర్జనభర్జనలు చేస్తున్నాయి. అయితే కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘాలు, కేంద్ర కార్మిక సంఘాలు అనేకం పెన్షన్ నిధికి ఉద్యోగుల విధిగా తమ వాటాను చెల్లించవలసిన నిబంధనను వ్యతిరేకిస్తున్నాయి. ప్రభుత్వాలు, రాజకీయ పక్షాలు, ఉద్యోగుల సంఘాలు పరిపూర్ణ సందిగ్ధావస్థలో ఉన్నాయి కోశ సంబంధ దృక్కోణం నుంచి మాట్లాడితే యూపీఎస్‌ను తిరస్కరించవలసిన అవసరం లేదు అయితే కొన్ని ప్రశ్నలు : ప్రస్తుతం పెన్షన్ నిధికి ప్రభుత్వ, ఉద్యోగుల వాటా మధ్య ఉన్న 8.5 శాతం వ్యత్యాసం భవిష్యత్తులో మరింతగా పెరుగుతుందా? 'లోటును ప్రభుత్వం భర్తీ చేస్తుందని ఆర్థికశాఖ మాజీ కార్యదర్శి టి.వి. సోమనాధన్ (ఈయనే యూపీఎస్‌ను సిఫారసు చేసిన కమిటీకి నేతృత్వం వహించారు) ఇది ఇంచుమించు 'పే యాజ్ యు గో' వంటి పరిస్థితిని ప్రభుత్వానికి కల్పించదూ? 10ం10 వాటాల మొత్తాన్ని మదుపు చేసే బాధ్యతను ఆమోదం పొందిన పెన్షన్ ఫండ్ మేనేజర్లకు అప్పగిస్తూ 8.5 శాతం ప్రభుత్వ కంట్రిబ్యూషన్ మొత్తాన్ని ఎవరు ఎక్కడ మదుపు చేస్తారు? యూపీఎస్ అమలుకు తొలి సంవత్సరానికి గాను అదనంగా ఇచ్చిన రూ.6,250 కోట్లు చాలా తక్కువగా కనిపిస్తోంది. ఇది నిజంకాదా?బీ కొత్త పెన్షన్ పథకాన్ని కేంద్ర కేబినెట్ ఆమోదించే ముందు రాష్ట్ర ప్రభుత్వాలను సంప్రతించారా? ఉద్యోగుల సంఘాలూ ఆ సంప్రదింపుల్లో పాల్గొన్నాయా? ఎన్‌పీఎస్, యూపీఎస్ ఉభయ సంకటం నుంచి ప్రభుత్వాలు, రాజకీయపక్షాలు ఎలా బయటపడనున్నాయి? పెన్షనర్లకు ఆర్థిక భద్రత ఏ మేరకు సమకూరనున్నది?

# విజయవాడలో భారీ వర్షం



**విజయవాడ :** విజయవాడలో భారీ వర్షం కురవడంతో రోడ్లన్నీ జలమయం అయ్యాయి. ద్విచక్ర వాహనాలు మరి కొన్ని గంటల పాటు రోడ్ల పైకి రావొద్దని పోలీసుల హెచ్చరికలు జారీ చేసారు. వివిఐపిలు ను బయటకు రావొద్దని పోలీసులు సూచించారు.. కొన్నా చోట్ల జాతీయ రహదారుల నుంచి సర్వీస్ రొడ్లలోకి వాహనాలను మళ్లించారు. జాతీయ రహదారులపై ద్విచక్ర వాహనాలు అనుమతించ వద్దని పోలీసులు ఆదేశాలు ఇచ్చారు. వీఐపీల సెక్యూరిటీ సిబ్బందిని అలెర్ట్ చేయాలని ఆదేశాలు ఇచ్చారు. పొట్టిపాడు టోల్ గేట్ వద్ద జాతీయ రహదారిపై భారీ వాహనాలు నిలిచిపోయాయి. బెంజ్ సర్కిల్ వద్ద కుడా వాహనాలు భారీగా నిలిచాయి. నగరంలోని ప్రధాన రోడ్లపై మోకాలి లోతు నీళ్ళు చేరాయి. నగరంలోకి వచ్చే వాహనాలు మొత్తం మళ్లించారు. ఎస్కార్ట్ వాహనాలను ముందస్తు అనుమతి లేకుండా నగరంలోకి అనుమతించకూడదని సూచనలు ఇచ్చారు. బెంజ్ సర్కిల్ నుంచి ఆటో నగర్ వరకు ఎంజీ రోడ్డుపై వాహనాలు నిలిచాయి. మొఘల్ రాజ్ పురంలో కొండ చరియలు విరిగిపడ్డాయి. ప్రధాన కూడళ్లలో ఫైర్ ఇంజన్ లతో నీళ్ళు తొలగించే ప్రయత్నాలు చూస్తున్నారు. పాతబస్తీలో ఔట్ ఫాల్ డ్రెయిన్ పొంగడంతో ఇళ్లలోకి నీరు చేరింది.

# ఆంధ్రా-ఒరిస్సా బోర్డర్ చెక్ పోస్ట్ వద్ద తనిఖీలు

## - అంతర్రాష్ట్ర సరిహద్దుల వద్ద ముమ్మర తనిఖీలు



**పాతపట్నం :** పాతపట్నం సీఐ ఎన్.సాయి, ఎస్సై బి. లావణ్య తన సిబ్బందితో కలసి ఆంధ్రా - ఒరిస్సా బోర్డర్ చెక్ పోస్ట్ వద్ద వాహనాలుతనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగంగా ఎవరైనా గంజాయి, మద్యం,నాటుసారా, గుట్కా వంటివి అక్రమంగా రవాణా చేసిన యడల అట్టి వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటాం అని సీఐ సాయి మీడియాకి తెలిపారు. పలు ద్విచక్ర వాహనాదారులకు హెల్మెట్ వాడకం పై అవగాహన కల్పించారు. ఈ తనిఖీల్లో ఎస్సై లావణ్యతో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# రహదారులు జలమయం



**మైలవరం :** శుక్రవారం కురుస్తున్న భారీ వర్షానికి నియోజకవర్గ వ్యాప్తంగా రహదారులు జలమయం అయ్యాయి. వరద నీరు పల్లపు ప్రాంతాల్లో ఇళ్ళలోకి చేరుతోంది. కొండపల్లి వద్ద విజయవాడ ఛత్తీస్గఢ్ జాతీయ రహదారిపై వరద నీరు భారీగా చేరడంతో వాహనదారులు, పాదచారులు రాకపోకలకు ఇక్కట్లు పడుతున్నారు. మైలవరం తారకరామా నగర్ లో ఇళ్ళల్లోకి వర్షపు నీరు చేరింది. జి.కొండూరు మండలం గురాజుపాలెంలో ఉధృతంగా ప్రవహిస్తున్న వాగుతో గురాజుపాలెం గ్రామానికి రాకపోకలు బంద్అయ్యాయి. భారీ వర్షాల నేపథ్యంలో శనివారం నేడు పాఠశాలలకు ప్రకటించారు.

# ప్రియుడి మోజులో పడి మందలించిన భర్తను

## - ప్రియుడు తో కలిసి భర్తను చంపిన భార్య



**కడప :** కడప జిల్లాలో దారుణం చోటు చేసుకుంది. ప్రియుడితో కలిసి భర్తను హత్య చేసిన ఘటన సిద్దవటం మండలం లింగంపల్లి గ్రామంలో జరిగింది. గ్రామానికి చెందిన గాజుల గంగయ్య ఔట్ సోర్సింగ్ ఉద్యోగి. అతని భార్య సంధ్య తన ప్రియుడితో ఇంట్లో ఉండటం చూసి గంగయ్య మందలించాడు. దాంతో కోపం పెంచుకున్న సంధ్య ప్రియుడు బాలరాజుతో కలిసి భర్తను హతమార్చింది. గంగయ్య కనిపించకపోవడంతో స్థానికులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దాంతో పోలీసులు సంధ్య, బాలరాజును

# గల్లా, నాగబాబులకు రాజ్యసభ పదవులు



**విజయవాడ :** వైసీపీతో పాటు పదవులకు రాజీనామా చేశారు రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ, బీద మస్తాన్ రావు . త్వరలో వారు టిడిపిలో చేరనున్నారు. అయితే టిడిపి వారికి రాజ్యసభ పదవులు ఇస్తుందా?లేక వేరే హామీ ఉందా? అన్నది తెలియాల్సి ఉంది. అయితే వీలున్నంతవరకు కొత్తవారిని రాజ్యసభకు ఎంపిక చేస్తుందన్నది ఒక ప్రచారం ఉంది. బీదా మస్తాన్ రావు సుదీర్ఘకాలం టిడిపిలోనే కొనసాగారు. ఆయన టిడిపి మనిషే. కానీ వైసీపీ బలవంతంగా లాక్కుంది. రాజ్యసభ పదవి ఆఫర్ చేసింది. దీంతో పార్టీ మారాల్సిన అనివార్య పరిస్థితి ఎదురైంది. అయితే ఇప్పుడు బీదా మస్తాన్ రావు రాజ్యసభ పదవికి రాజీనామా చేశారు. ఆయనకు ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చే పరిస్థితి ఉంది. మరోవైపు మోపిదేవి వెంకటరమణకు సైతం ఎమ్మెల్సీ ఆఫర్ ఉన్నట్లు సమాచారం. ఆయన కుమారుడి రాజకీయ భవిష్యత్తుకు హామీ ఇవ్వడంతోనే టిడిపి వైపు మొగ్గు చూపినట్లు తెలుస్తోంది. అయితే వీరిద్దరి స్థానంలో ఎవరిని నియమిస్తారు అన్నది ఇప్పుడు ప్రధానంగా చర్చ నడుస్తోంది. టిడిపిలో రాజ్యసభ పదవుల ఆశావహులు ఎక్కువగా ఉన్నారు. ఎన్నికల్లో చాలా మంది పోటీ చేయలేదు. కొందరు సీనియర్లకు సీట్లు దక్కలేదు. అటువంటి వారంతా పెద్దల సభలో పదవులు కోరుకుంటున్నారు. అయితే ఈసారి మాత్రం గల్లా జయదేవ్ కి చంద్రబాబు రాజ్యసభ పదవి ఇస్తారని ప్రచారం సాగుతోంది. గత రెండుసార్లు గుంటూరు పార్లమెంట్ స్థానం నుంచి గెలిచారు జయదేవ్. కానీ ఎన్నికలకు ముందు అనూహ్యంగా పోటీ నుంచి తప్పుకున్నారు. అందుకే ఆయనకు చాన్స్ ఇస్తారని తెలుస్తోంది. మంచి వాగ్దాటి, జాతీయస్థాయిలో పేరు ప్రఖ్యాతులు ఉన్న జయదేవ్ అయితే బాగుంటుందన్న అభిప్రాయానికి చంద్రబాబు వచ్చినట్లు తెలుస్తోంది. ఇక మరో రాజ్యసభ సీటును మెగా బ్రదర్ నాగబాబుకి ఇస్తారని ప్రచారం సాగుతోంది. ఎన్నికల్లో జనసేనతో పాటు కూటమి గెలుపునకు నాగబాబు కృషి చేశారు. 2019 ఎన్నికల్లో నరసాపురం ఎంపీగా పోటీ చేసి గణనీయమైన ఓట్లు సొంతం చేసుకున్నారు. ఎన్నికల్లో అనకాపల్లి ఎంపీ స్థానం నుంచి పోటీ చేస్తానని భావించారు. పొత్తులో భాగంగా ఆ సీటును బిజెపికి కేటాయించడంతో సీఎం రమేష్ పోటీ చేశారు. పొత్తు ధర్మం కోసం ఆ సీటును త్యాగం చేశారు నాగబాబు. అప్పట్లోనే రాజ్యసభ పదవి ఆఫర్ చేసినట్లు ప్రచారం నడిచింది. మధ్యలో టీటీడీ చైర్మన్ పోస్ట్ తో పాటుకార్పొరేషన్ పదవి ఆఫర్ చేసినా నాగబాబు తిరస్కరించారు. రాజ్యసభ పదవి కోసమే ఆయన నామినేటెడ్ పదవులను తిరస్కరించినట్లు తెలుస్తోంది. నాగబాబుకు రాజ్యసభ పదవితో పాటు కేంద్ర మంత్రి పదవి ఇస్తారని తెలుస్తోంది. ఈ మేరకు చంద్రబాబు సైతం గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారం. అందుకే టీటీడీ అధ్యక్ష పదవి ఇస్తామని చెప్పినా నాగబాబు పెద్దగా ఆసక్తి చూపలేదు. అదే జరిగితే మెగా అభిమానులకు పండగే. మరోవైపుఢిల్లీలో ఏపీ ప్రభుత్వ ప్రతినిధిగా గల్లా జయదేవ్ ను ఎంపిక చేస్తారని తొలుత ప్రచారం జరిగింది. కానీ ఎంపీగా ఉండేందుకే జయదేవ్ ఇష్టపడుతున్నారు. మొత్తానికి అయితే ఇద్దరు రాజ్యసభ సభ్యులు రాజీనామా నేపథ్యంలో నాగబాబు, జయదేవ్ పెద్దల సభలో అడుగు పెట్టడం ఖాయమని తెలుస్తోంది.

# ముగ్గురు ఎంపీలు క్లారిటీ ఇచ్చేశారు

**విజయవాడ :** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి గడ్డు పరిస్థితి నడుస్తోంది. ఇద్దరు రాజ్యసభ ఎంపీలు పార్టీతో పాటు రాజ్యసభ సభ్యత్వాలకు రాజీనామా చేశారు. దీంతో వారి బలం 9కి పడిపోయిదంది. ఈ తొమ్మిది మందిలోనూ ఆరేడుగురు పార్టీ మారిపోతారని విస్తృత ప్రచారం జుగుతోంది. ఈ ప్రచారాన్ని ఖండిస్తూ ముగ్గురు ఎంపీలు ప్రకటనలు విడుదల చేశారు. తాము ఎట్టి పరిస్థితుల్లోనూ పార్టీ మారబోమని ప్రకటించారు. వారు ముగ్గురు ఎవరంటే విజయసాయిరెడ్డి, పిల్లి సుభాష్ చంద్రబోస్, ఆర్ . కృష్ణయ్య. వైసీపీకి రాజీనామా చేయబోయే ఎంపీల్లో పిల్లి సుభాష్ చంద్రబోస్ పేరు కూడా జోరుగా వినిపించింది. ఆయన వైసీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. తామెవరం వైసీపీని వీడేది లేదని స్పష్టం చేశారు. తమకు జగన్ ఎలాంటి అన్యాయం చేయలేదన్నారు. తాను రాజీనామా చేసినా సీటు మళ్లీ వైసీపీకి రాదని అలాంటప్పుడు రాజీనామా చేయడం కూడా ద్రోహమేనన్నారు. వైసీపీకి తాము ద్రోహం చేయబోవడం లేదన్నారు. 2019లో వైసీపీ ప్రభుత్వం ఏర్పడినప్పుడు పిల్లి సుభాష్ తో పాటు మోపిదేవి వెంకటరమమలు వారి వారి నియోజకవర్గాల్లో ఓడిపోయినప్పుడు జగన్ మంత్రి పదవులు ఇచ్చారు. అయితే కొద్ది రోజులకే శాసనమండలిని రద్దు చేస్తున్నామని చెప్పి వారితో రాజీనామాలు చేయించి రాజ్యసభ పదవులు ఇచ్చారు. అటు మండలిని రద్దు చేయలేదు.. వీరు రాజీనామా చేసిన ఎమ్మెల్సీ సీట్లు వేరే వారికి ఇచ్చారు. ఇటీవల రామచంద్రాపురం నియోజకవర్గం నుంచి తన కుమారుడికి టిక్కెట్ కోసం పిల్లి సుభాష్ పట్టు బట్టి సాధించుకున్నారు. అయితే ఆయన విజయ సాధించలేదు.
తెలంగాణకు చెందిన ఆర్. కృష్ణయ్య కూడా వైసీపీని వీడే ప్రశ్నే లేదని స్పష్టం చేశారు. ఆయనకు కూడా వైసీపీ రాజ్యసభ సభ్యత్వాన్ని ఇచ్చింది. ఏపీకి ఎన్నికల సమయంలో ఆయన ప్రచారం చేశారు. అయితే వైసీపీ



కార్యక్రమాల్లో పాల్గొనరు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా పని చేశారన్న ప్రచారం ఉంది. ఆయన కూడా వైసీపీకి గుడ్ బై చెప్పి.. టీడీపీ లేదా బీజేపీలో చేరుతారన్న ప్రచారం ఊపందుకుంది. గతంలో ఆర్.కృష్ణయ్య టీడీపీలోనే ఉండేవారు. ఎల్బీనగర్ నుంచి ఎమ్మెల్యేగా పని చేశారు. తర్వాత వైసీపీలో చేరారు. అయితే తన గురించి తెలిసిన వారెవరూ పార్ట మారుతారని చెప్పరని ఆయన అంటున్నారు. విజయసాయిరెడ్డి కూడా తాను పార్టీ మారడం లేదని సోషల్ మీడియాలో ప్రకటించారు. నిజానికి విజయసాయిరెడ్డి పార్టీ మారుతారన్న ప్రచారం జరగలేదు. కానీ ఆయన వివరణ ఇచ్చారు. మరో వైపు ఆళ్ల అయోధ్య రామిరెడ్డితో పాటు మరికొంత మంది పార్టీ మారుతారన్న ప్రచారం ఊపందుకుంది. వారితో కూడా వివరణ ప్రకటనలు ఇప్పించాలని వైసీపీ నేతలు భావిస్తున్నారు.

# అమ్మో... జగనన్న కాలనీలు



**శ్రీకాకుళం :** శ్రీకాకుళం జిల్లాలో సగానికిపైగా జగనన్న కాలనీలు నివాసయోగ్యంగా లేక ఖాళీగా ఉండిపోయాయి. ఊరికి దూరంగా కట్టిన ఈ ఇళ్లలో చేరేందుకు లబ్ధిదారులు విముఖత చూపుతున్నారు. 'నవ రత్నాలు-అందరికీ ఇళ్లు' పేరుతో వైఎస్ఆర్ జగనన్న ఇళ్ల పథకానికి 2021లో శ్రీకారం చుట్టింది. గతంలో ఎన్నడూ లేనివిధంగా రాష్ట్రవ్యాప్తంగా 31 లక్షల మందికి ఇళ్ల నిర్మాణం చేపట్టింది. రెండు దశల్లో ప్రారంభించిన ఈ పథకంలో భాగంగా నగరాలు, పట్టణాలు, గ్రామాల్లో ఇళ్లులేని పేదల నుంచి దరఖాస్తులు ఆహ్వానించారు. అర్హులైనవారిని గుర్తించి జాబితాలు రూపొందించారు. ఆ మేరకు ఎక్కడ ఎంత మందికి ఇళ్లు ఇవ్వాలో గుర్తించి ఆ మేరకు ఆయా ప్రాంతాల్లో ప్రభుత్వ స్థలాలను గుర్తించి లే అవుట్లు అభివృద్ధి చేశారు. పట్టణ, నగర ప్రాంతాల లబ్ధిదారు లకు ఒకటింపావు సెంటు, గ్రామీణ లబ్ధిదారులకు సెంటు చొప్పున స్థలాలు కేటాయించి లే అవుట్లు వేశారు. ఒక్కో ఇంటికి ప్రభుత్వ సబ్సిడీ రూ. 1.80 లక్షలు ఇవ్వగా, నిర్మాణానికి అయ్యే మిగతా మొత్తాన్ని బ్యాంకుల ద్వారా ప్రభుత్వమే రుణాలు ఇప్పించే ఏర్పాటు చేసింది. ఆ మేరకు కేటాయించిన ప్లాట్లలో లబ్ధిదారులను పెట్టి జియోట్యాగ్ కూడా చేయించి, దస్తావేజులు కూడా ఇచ్చారు. లబ్ధిదారుడి వెసులుబాటును బట్టి ప్రభుత్వమే నిర్మించిఇవ్వడం లేదా లబ్ధి దారులే సొంతంగా నిర్మించుకునే అవకాశంఇచ్చింది. ఆ మేరకు శ్రీకాకుళం జిల్లాలో 790 లే అవుట్లలో 33,285 ఇళ్లు మంజూరు చేశారు. వీటిలో 708 లే అవుట్లలోనే ఇళ్ల నిర్మాణాలు ప్రారంభమయ్యాయి. అయితే వీటిలోనూ చాలావరకు అసంపూర్తిగానే ఉన్నాయి. 8846 ఇళ్లు మాత్రమే ఇప్పటివరకు పూర్తి అయ్యాయని అధికారిక గణాంకాలు చెబుతున్నాయిజగనన్న కాలనీల్లో చాలా వాటిలో ఇళ్ల నిర్మాణాలు ప్రారంభమైనా పూర్తి అయిన వాటి సంఖ్య చాలా తక్కువ. ఇప్పటికీ కనీస సౌకర్యాలు కల్పిం చకపోవడం వల్ల లబ్ధిదారులుఆసక్తి చూపడంలేదు. జనావాసాలకు దూరంగా కొండలు, గుట్టల సమీపంలో లే అవుట్లు వేయడం వల్ల తాగునీరు, విద్యుత్, రోడ్లు, డ్రైనేజీ వంటి సౌకర్యాలన్నింటినీ కొత్తగా కల్పించాల్సిన పరిస్థితి. కానీ అధికారులు ఆ పనులు చేపట్టి సకాలంలో పూర్తి చేయడంలో విఫలమయ్యారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. చాలా కాలనీల్లో చిన్నపాటి వర్షా లకే నీటితో నిండిపోయి, అడుగు తీసి అడుగు వేయలేని పరిస్థితి ఏర్పడుతోంది. ఇక ఎక్కడో దూరప్రాంతాల నుంచి విద్యుత్ లైన్లు పొడిగించి కాలనీలకు కరెంటు ఇవ్వడం అనేక సమస్యలతో కూడుకున్నది కావడంతో చాలా కాలనీల్లో మెయిన్ లైన్లు వేయడంలోనే జాప్యం జరుగుతోంది. అవి పూర్తి అయితే తప్ప ఇంటింటికీ కనెక్షన్ ఇచ్చే అవ కాశం ఉండదు. అలాగే రోడ్లు, కాలువల నిర్మా ణాలు నత్తనడకన సాగుతున్నాయి. లావేరు మండలం బెజ్జిపురం గ్రామంలో 114 ఇళ్లతో కాలనీ ఏర్పాటు చేయగా ఇప్పటికీ అక్కడ 40 ఇళ్ల నిర్మాణం పూర్తి కాలేదు. వర్షం పడితే కాలనీ చెరువులా మారిపోతోందని లబ్ధిదారులు చెబుతున్నారు. నరసన్నపేట మండలం ఉర్లాంలో పంట పొలాలకు వెళ్లే గోర్జి మార్గంలో ఆక్రమణలు తొలగించి లే అవుట్ వేశారు. అక్కడ 55 మందికి ఇళ్లు మంజూరు కాగా 45 మంది నిర్మాణాలు పూర్తి చేసి నివాసం ఉంటున్నారు. అయితే రహదారిని అభివృద్ధి చేయకపోవడం, మురుగు కాలువలు నిర్మించకపోవడంతో వర్షాలు పడినప్పుడు నానా అవస్థలు పడుతున్నామని లబ్ధిదారులు వాపోతున్నారు. శ్రీకాకుళం రూరల్ మండలం పాత్రుని వలసలో 200 ఇళ్లతో ఏర్పాటు చేసిన జగనన్న కాలనీలో 15 కుటుంబాలే నివాసం ఉంటున్నాయి. ఈ కాలనీకి కూడా కాలువలు, రోడ్లు లేవు. శ్రీకాకుళం రూరల్ మండలం వాకలవలస జగనన్న కాలనీలో 1780 మందికి ఇళ్లు కేటాయించగా కేవలం వంద కుటుంబాలే నివాసం ఉంటున్నాయి. మరో వంద కుటుంబాలు ఇంటి నిర్మాణాలు పూర్తి చేసుకుని గృహప్రవేశా లకు సిద్ధమైనా వర్షాలకు కాలనీ అంతా జలమయం కావడంతో వెనుకంజ వేశారు. దూరాభారంతో అమ్మకాలులబ్ధిదారులను మరో కీలక సమస్య ఇబ్బందిపెడుతోంది. జిల్లాలోని మెజారిటీ కాలనీలను కొండలు, గుట్టలు, లోతట్టు ప్రాంతాల్లో కాలనీ లేఅవుట్లు వేశారు. దాదాపు అవన్నీ జనావాసాలకు,ఊళ్లకు దూరంగా ఉన్నాయి. అదే సమయంలోఇళ్లు మంజూరైన వారిలో అధికశాతం పేదవర్గాలకు చెందినవారే. ఊళ్లలో చిన్నాచితకాపనులు చేసుకుని పొట్టపోసుకునేవారే. ఇప్పుడువారందరూ ఊరికి దూరంగా ప్రభుత్వం ఇచ్చినఇళ్లలోకి వెళితే ఉపాధి కోల్పోయే ప్రమాదముంది. ఉపాధి కోసం రోజూ ఆ కాలనీల నుంచి ఊళ్ల లోకి రావాలంటే దూరాభారం, ఖర్చులతోకూడుకున్నది కావడంతో ఉపాధి వదులుకుని ఆఇళ్లలో చేరేందుకు చాలామంది లబ్ధిదారులు ఇష్టపడటం లేదు. అదే సమయంలో ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం నిర్దేశించి యూనిట్ కాస్ట్ ఏమాత్రం సరిపోవడంలేదు.

# ఈ నెల 23న వానపల్లిలో సీఎం సభ



**కోనసీమ :** కొత్తపేట నియోజకవర్గం, వానపల్లి లో ఈనెల 23న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రానున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న గ్రామసభ కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వానపల్లి వేదికగా ప్రారంభించనున్నారు. దీనికి సంబంధించి ఆ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణ తో పాటు మరికొన్ని ప్రదేశాలను పరిశీలించారు, కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ తో పాటు ఎస్పి బి.కృష్ణారావు, ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఉన్నారు .ఈ కార్యక్రమం లో గ్రామ పెద్దలు మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# పార్వతీపురంలో భారీ వర్షం



పార్వతీపురం మన్యంపార్వతీపురంలో బుధవారం రాత్రి కురిసిన భారీవర్షానికి పార్వతీపురం నలుమూలలు జలమయం అయ్యాయి. గణేష్ నగర్, శివారు కాలనీ లు, లోతట్టు ప్రాంతాల ల్లో వరద నీరుచేరింది. దాంతో స్థానికులు ఎదుర్కొంటున్నారు. పలు ప్రైవేటు పాఠశాల కు వెళ్లే మార్గంలో వర్షపు నీరు నిల్వ ఉండడంతో విద్యార్థులకు అవస్థలు తప్పలేదు. పార్వతీపురం మండలం సాకి గెడ్డ వంతెన పై నుంచి ప్రమాదకరం గా వరద నీరు పారుతోంది.

# రెండు రోజులపాటు ఏపీలో వర్షాలు



విశాఖపట్నం : వాయువ్య బంగాళాఖాతంలో అల్పపీ దనం ఏర్పడింది. ఉత్తరాంధ్ర, దక్షిణఒడిశా తీరాల వైపు కదులుతూ వాయుగుం దంగా బలపడే అవకాశం ఉన్నట్లు విశాఖ వాతావరణం శాఖ అధికారులు తెలిపా రు. దీని ప్రభావంతో ఏపీలో విస్తారంగా వర్షాలు కురుస్తాయన్నారు. ఏపీలోని శ్రీకాకుళం, విజయనగరం, మన్యం, అల్లూరి, విశాఖ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు తెలిపారు. కోస్తా తీరం వెంబడి గంటకు 45-65కిమీ వేగంతో ఈదురుగాలులు వీస్తున్నాయి. అదే విధంగా నేడు, రేపు రాష్ట్రంలో భారీ నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు.

# గిరిజన విద్యార్థుల అస్వస్థత పై బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరి ఆరా



విజయవాడ : అల్లూరి జిల్లా డుంబ్రిగుడ మండలం, కొర్రాయి పంచాయతీ జాముగూడ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ తో ఆసుపత్రి పాలైన విద్యార్థులు ఆరోగ్యం పై బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి ఆరా తీసారు. జిల్లాకలెక్టర్ దినేష్ కుమార్ తో ఫోన్ లో పురంధేశ్వరి మాట్లాడుతూ ప్రస్తుతం చికిత్స పొందుతున్న విద్యార్థుల పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. అరకు కు ఎంతదూరం అనే విషయాలతో పాటు మెడిసిన్స్ అందుబాటులో ఉన్నాయా అని కలెక్టర్ ను అడిగారు. ఎందువల్ల అస్వస్థత కు గురయ్యారు అనే విషయం ఆరా తీస్తూ వారికి ఆహారం నాణ్యత పై జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారు

# బ్రాండ్ ఇమేజ్ కోసమే హైడ్రానా...రేవంత్ లెక్కేంటో



**హైదరాబాద్ :** హైడ్రా ఇప్పుడు తెలంగాణలో హాట్ హాట్ న్యూస్. నిన్నమొన్నటి వరకు హైడ్రా అంటే అంత పెద్దగా ఎవరికీ తెలియదు. హైడ్రా కమిషనర్ గా పోలీస్ ఆఫీసర్ రంగనాథ్ బాధ్యతలు చెపట్టిన తర్వాత హైడ్రా అంటే హైదరాబాద్ లోని చెరువు భూములు ఆక్రమించిన బడాబాబులు అదిరిపోతున్నారు. హైడ్రా అంటే హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ మానిటరింగ్ అండ్ ప్రొటెక్షన్ ఏజెన్సీ ఈ ఏజెన్సీ ఇప్పుడు ఇంతగా బలోపేతం అవడానికి, దూకుడుగా పని చేయడం వెనుక రాజకీయ కారణాలున్నాయా ? అన్న చర్చ సాగుతోంది. ఎందుకంటే సీఎం రేవంత్ రెడ్డి చాలా స్పష్టంగా హైదరాబాద్ లోని చెరువు భూముల కబ్జాదారులను వదిలేది లేదని స్పష్టం చేశారు. తన కుటుంబ సభ్యులైనా, స్వంత పార్టీ వారైనా, వీఐపీలయినా సరే చెరువు ఎఫ్. టీ.ఎల్ లో లేదా బఫర్ జోన్లో కట్టడాలు నిర్మిస్తే కూల్చక తప్పదని వార్నింగ్ కూడా ఇచ్చారు. భగవద్గీత స్ఫూర్తితో తాను ఈ పని చేస్తున్నట్లు చెప్పారు. దానికి తగ్గట్టుగానే బీఆర్ఎస్ నుండి తన పార్టీలో చేరిన దానం నాగేందర్ అనుచరుడి కట్టడం, కాంగ్రెస్ నేత పల్లం రాజు బంధువుల కట్టడాలను హైడ్రా కూల్చి వేసింది. ఎం.ఐ.ఎం ఎమ్మెల్యేలు మహ్మద్ ముబీన్, ఎం.ఐ.ఎం ఎమ్మెల్సీ మహ్మద్ మీర్జా కు సంబంధించిన నిర్మాణాలను చెరువు భూముల్లో ఉన్న ఆక్రమణల పేరుతో హైడ్రా కూల్చి వేసింది. కేటీఆర్ ఆధీనంలోఉన్న జన్వాడ ఫాం హౌస్ కూల్చివేతకు అధికారులు రంగం సిద్ధం చేస్తున్నారు. మరో వైపు పొంగులేటి, కేవీపీ, మధుయాష్కీ, పట్నం మహేందర్ రెడ్డిలకు ఉన్న ఫాం హౌస్ లు బఫర్ జోన్లోనే ఉన్నాయని వాటిని కూల్చాలని బీఆర్ఎస్ నేతలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. తాజాగా సీఎం రేవంత్ రెడ్డి సోదరుడు తిరుపతి రెడ్డికి అధికారులు నోటీసులు పంపారు. దుర్గం చెరువు ఎఫ్. టీ.ఎల్ జోన్లో తిరుపతిరెడ్డికి చెందిన కట్టడాలు ఉన్నాయని 30 రోజుల్లో వాటిని కూల్చివేయాలని నోటీసులో పేర్కొన్నారు. ఇలా కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ, ఎం.ఐ.ఎం అన్ని పార్టీలకు హైడ్రా సెగ తగలింది. ఇది చివరకు ఎటు దారి తీస్తుందా అన్న చర్చ ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో సాగుతోంది. రాజకీయ నాయకులు ఏం చేసినా అందులో రాజకీయాలే ఉంటాయి. ఇది స్వయాన సీఎం రేవంత్ రెడ్డి ఓ మీడియా ఇంటర్వూలో చెప్పిన మాట. హైదరాబాద్ లో చెరువుల పరిరక్షణ, పర్యావరణం వంటి అంశాలు ఉన్నప్పటికీ రాజకీయ ప్రయోజనాలు లేకుండా ఎవరూ ఏ పని చేయరన్నది రాజకీయాలు ఏ మాత్రం తెలిసినా అవగతం అయ్యే విషయం. హైడ్రా పేరుతో జరుగుతున్న చర్చ గత కొద్ది రోజులుగా ప్రజల్లో బాగా నానుతుంది. గత రాజకీయాలు, సమకాలీన రాజకీయాలను పరిశీలిస్తే తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల్లో కొద్ది మంది పేరే ప్రజల్లో నానుతుంది. ప్రజాభిమానం మిన్నగా ఉన్న ప్రజా నాయకుడిగా ఎన్టీఆర్ పేరు ను తెలుగు ప్రజలంతా తలచుకుంటారు. సినిమా హీరోగా అనే ఇమేజ్ మాత్రమే కాకుండా డైనమిక్ సీఎంగా పేరు తెచ్చుకున్నారు. కిలో రెండు రూపాయల బియ్యం, మహిళలకు ఆస్తి హక్కు , జనతా వస్త్రాలు, పటేల్ పట్వారీ వ్యవస్థల రద్దు వంటి పథకాలతో సంక్షేమానికి చిరునామాగా ఎన్టీఆర్ ప్రజల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు. ఇప్పటికీ తెలుగు ప్రజలు ''అన్న ఎన్టీఆర్'' అని తమ హృదయాల్లో ఆయన పేరు భద్రపరుచుకున్నారు. ఆ తర్వాతి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు. పని రాక్షసుడిగా, గొప్ప అడ్మినిస్ట్రేటర్ గా గుర్తింపు పొందారు. సైబరాబాద్ నిర్మాణం వెనుక ఆయన కృషి పేరు తెచ్చిపెట్టింది. పాలన విషయాల్లో చాలా మార్పులు తెచ్చిన వ్యక్తి గా పాలనా దక్షుడిగా చంద్రబాబు బ్రాండ్ ఇమేజ్ సంపాదించుకున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ప్రజా ప్రస్తానం పేరుతో 1470 కిలోమీటర్లు పాదయాత్ర చేసి వైఎస్ రాజశేఖర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చారు. అనంతరం ప్రజల ముఖ్యమంత్రిగా వైఎస్ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు. పెదలకు ఆరోగ్య శ్రీ ద్వారా కార్పోరేట్ వైద్య సేవలను అందుబాటులోకి తెచ్చి ప్రాణదాతగా పేరు తెచ్చుకున్నారు. ఉచిత విద్యుత్ ఇచ్చి రైతులకు ఆపద్బాంధవుడు అయ్యారు. విద్యార్థులకు ఫీజు రీఎంబర్స్మెంట్ పథకాలతో అన్ని వర్గాల నేతగా వైఎస్ గుర్తింపు తెచ్చుకున్నారు. అంతే కాదు రాజన్న అని వచ్చే వారికి అన్నగాఆదుకుంటాడన్న ఇమేజ్ వై.ఎస్ స్వతంతం. టోటల్ గా చెప్పాలంటే ఓ లీడర్ గా వై.ఎస్ ను అందరు అభిమానిస్తారు. తెలుగు రాష్ట్రాల విభజన తర్వాత తెలంగాణ అంటే కేసీఆర్. కేసీఆర్ అంటే తెలంగాణ అన్న ఇమేజ్ ను కేసీఆర్ సంపాదించుకున్నారు. అంతే కాకుండా రైతు బంధు, రైతు బీమా పథకాలు ప్రవేశపెట్టి తనకంటూ ఓ బ్రాండ్ ఇమేజ్ సృష్టించుకున్నారు కేసీఆర్. తెలంగాణ చరిత్రలో కేసీఆర్ పాత్ర ఎవరూ.. మరిచిపోలేనిదితెలంగాణ రాష్ట్రంలో పీసీసీ చీఫ్ గా బాధ్యతలు చేపట్టి కాంగ్రెస్ ను అధికారంలోకి తెచ్చిన వ్యక్తిగా రేవంత్ రెడ్డి ఇప్పటికే ఓ ఇమేజ్ సృష్టించుకున్నారు.

# జోగి రాజీవ్ తో శ్రేష్ట కర్మోజీ ఎవరు

**విజయవాడ :** అగ్రిగోల్డ్ భూముల వ్యవహారంలో అరెస్టయ్యారు జోగి రాజీవ్. మాజీ మంత్రి జోగి రమేష్ కుమారుడు. అమెరికాలో చదువుకున్న రాజీవ్ తండ్రి వారసత్వంగా రాజకీయాల్లోకి రావాలని భావించారు. అనూహ్యంగా అగ్రిగోల్డ్ భూముల కొనుగోలు వ్యవహారంలో చిక్కుకున్నారు. తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకుని అడ్డగోలుగా భూములు దోచుకున్నారు అన్నది ఆయనపై ఆరోపణ. అయితే ఈ విషయంలో రాజీవ్ కు ఎటువంటి సంబంధం లేదని.. చిన్న కుర్రాడిని కేసుల్లో ఇరికిస్తారా అంటూ జోగి రమేష్ తో పాటు కుటుంబ సభ్యులు ప్రశ్నిస్తున్నారు. అయితే జోగి రమేష్ కుమారుడికి ఇదివరకే రాజకీయాలతో సంబంధాలు ఉన్న విషయాన్ని కూటమి పార్టీలు బయటపెడుతున్నాయి. గతంలో ఆయన మాట్లాడిన వీడియోలను ప్రదర్శిస్తున్నాయి. మంగళగిరిలో లోకేష్ ను మట్టి కరిపించాలని.. చంద్రబాబు అరుదైన వ్యాధితో బాధపడుతున్నారని గతంలో రాజు వ్యాఖ్యానించారు. వాటిని సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది తెలుగుదేశం పార్టీ. అవి విపరీతంగా వైరల్ అయ్యాయి కూడా. అగ్రిగోల్డ్ భూముల కొనుగోలు కేసులో ఇటీవల బయటకు వచ్చారు రాజీవ్. ఇటువంటి తరుణంలో మరో వార్త ఒకటి హైలెట్ అవుతోంది. సోషల్ మీడియాలో వీడియోలతో పాటు ఫోటోలు వైరల్ గా మారాయి. ఓ యువతితో జోగి రాజీవ్ సన్నిహితంగా ఉన్న దృశ్యాలు బయటపడ్డాయి. అదే సమయంలో కుటుంబ సభ్యుల సమక్షంలో ఆ యువతితో కూర్చున్న ఫోటోలు సైతం బయటపడ్డాయి. అయితే ఫోటోలను నిశితంగా గమనిస్తే మాత్రం.. నిశ్చితార్థం మాదిరిగా ఉన్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం సోషల్ మీడియాలో ఇవే హైలెట్ అవుతున్నాయి. జోగి రమేష్ జగన్ క్యాబినెట్లో మంత్రిగా వ్యవహరించారు. వైసీపీలో దూకుడు కలిగిన నేత. వైసిపి ప్రభుత్వ హయాంలో ఏకంగా చంద్రబాబు నివాసం పైనే దండెత్తారు. తరచూ చంద్రబాబుతో పాటు లోకేష్ పై అనుచిత కామెంట్స్ చేసేవారు. జగన్ పై వీర విధేయత ప్రదర్శిస్తూ ప్రత్యర్థులపై విరుచుకుపడేవారు. అందుకే కూటమి ప్రభుత్వం జోగి రమేష్ పై ప్రత్యేకంగా ఫోకస్ పెట్టింది. ఆయన కుమారుడు జోగి రాజీవ్ అగ్రిగోల్డ్ భూములను కొనుగోలు చేయడంతో అడ్డంగా బుక్కయ్యారు. అందుకే అరెస్టయ్యారు. తన కుమారుడికి ఏమీ తెలియదని.. అసలు



రాజకీయాలతో సంబంధమే లేదని జోగి రమేష్ తో పాటు ఆయన భార్య చెప్పుకొచ్చారు. ఆ భూముల వ్యవహారం ఏమిటో తమకు తెలియదని చెప్పారు. అయితే అందరి మాదిరిగానే తాము అగ్రిగోల్డ్ భూములను కొనుగోలు చేశామని.. అందులో తప్పేమిటని రాజీవ్ ప్రశ్నిస్తున్నారు. అయితే రాజీవ్ కు రాజకీయాలతో సంబంధం లేదని జోగి రమేష్ కుటుంబం చెప్పే ప్రయత్నం చేయగా.. గతంలో రాజీవ్ చేసిన కామెంట్స్ ను టిడిపి హైలెట్ చేసింది. దీంతో సోషల్ మీడియా వేదికగా పెద్ద దుమారమే నడిచింది. అయితే ఆ వ్యవహారం సద్దుమణగగా.. ఇప్పుడు కొత్తగా ఎవరితో రాజీవ్ కు నిశ్చితార్థం జరిగిందని ప్రచారం ప్రారంభమైంది. అయితే తాజాగా వస్తున్న ప్రచారం బట్టి రాజీవ్ తో ఉన్న యువతి పేరు శ్రేష్ట కర్మోజిగా తేలింది. ఆమె ప్రముఖ క్రిస్టియన్ మత ప్రబోధకుడు శామ్యూల్ కర్మోజి కుమార్తెగా తేలింది. విశాఖలో ప్రముఖ చర్చి వ్యవస్థాపకుడు కూడా ఆయన. జోగి రమేష్ కు సామ్యూల్ కర్మోజికి చాలా రోజులుగా సన్నిహిత సంబంధాలు ఉన్నట్లు తెలుస్తోంది. అందుకే ఇరు కుటుంబాలు రాజీవ్, శ్రేష్ట కర్మోజిలకు పెళ్లి చేయడానికి సమ్మతించినట్లు ప్రచారం జరుగుతోంది. నిరాడంబరంగా నిశ్చితార్థ వేడుకలు పూర్తి చేశారని..అందుకే ఆ ఫోటోలు సోషల్ మీడియాలో వచ్చాయని తెలుస్తోంది. రాజీవ్ కష్టాల్లో ఉంటే.. శ్రేష్ట కర్మోజి ధైర్యం చెప్పేందుకు ఆ ఫోటోలు సోషల్ మీడియాలో పెట్టారని ఒక ప్రచారం అయితే జరుగుతోంది. మరి అందులో ఎంత వాస్తవం ఉందో తెలియాలి.

# నిద్రపోనివ్వని హైడ్రా



**హైదరాబాద్ :** ఒకవైపు హైడ్రాపై చర్చలు జరుగుతున్న సమయంలో.. ఆ సంస్థ ఎక్కడా వెనక్కి తగ్గడం లేదు. పొద్దు పొద్దున్నే వాలిపోతోంది. రాత్రి నిద్ర పోయిన వారుతెల్లవారి కళ్లు తెరిచేలోగానే హైడ్రా కూల్చివేతలు పూర్తి చేసేస్తోంది. నిజానికి ఈ కూల్చివేతల సమయంలో అడ్డుకునేందుకు పలువురు ప్రయత్నిస్తున్నారు. న్యాయ స్థానం మెట్లు ఎక్కేందుకు చూస్తున్నారు. కానీ.. కోర్టుల్లో పిటిషన్ వేసే లోగానే హైడ్రా పని చేసేస్తోంది. దీంతో వారికి ఊరట లభించడం లేదన్న వాదన వినిపిస్తోంది. ఎన్కన్వెన్షన్ విషయంలోనూ ఇదే జరిగింది. తెల్లవారు జామున 5 గంటలకే రంగం లోకి దిగిన హైడ్రా ఎన్ కన్వెన్షన్ను నేల మట్టం చేసింది. ఈ వ్యవహారం బయటి ప్రపంచానికి తెలిసే సరికే.. పావు వంతు కూల్చివేతలు అయిపోయాయి. ఇక, నాగార్జున మేల్కొని హైకోర్టుకు వెళ్లి.. స్టే తెచ్చుకునే సరికి కాగల కార్యాన్ని హైడ్రా పూర్తి చేసేసింది. నాలాలు, చెరువులు, సరస్సులు(లేక్స్) ఆక్రమించుకుని కట్టుకున్నవారికి తగిన శాస్తి జరిగిందని కొందరు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కానీ, ఇదే సమయంలో గత అధికారులు ఇచ్చిన అనుమతుల మేరకే తాము నిర్మించామని.. తప్పు తమది కాదని వాదించేవారు.. తమకు కనీసం సమయం ఇవ్వకుండా ఇంత దూకుడు అవసరమా? అని వాపోతున్నారు. పైగా న్యాయ పోరాటానికి కూడా సమయం ఇవ్వకుండా చేయడాన్ని నిరసిస్తున్నారు. ఇక, తాజాగా హైడ్రా అధికారులు సికింద్రాబాద్ నడిబొడ్డున ఉన్న రాంనగర్ పై పడ్డారు. నిత్యం రద్దీగా ఉండే ఈ ప్రాంతంలోని అడిక్మెట్లో నాలాలను ఆక్రమించి నిర్మాణాలు చేశారంటూ.. వాటిని శుక్రవారం తెల్లవారు జాము నుంచే కూల్చివేయడం ప్రారంభించారు. వాస్తవానికి ఈ నిర్మాణాలను రెండు రోజుల కిందట హైడ్రా కమిషనర్ రంగనాథ్ చూసి వెళ్లారు. దీనిపై నివేదిక తెప్పించుకున్నారు. అయితే.. ఈ పరిణామాలతో సదరు నిర్మాణాల యజమానులు.. నోటీసులు ఇస్తారు లే.. అప్పుడు చూసుకుందాం.. అని భావించారు. కానీ.. ఉరుములు లేని వర్షంలా.. హైడ్రా శుక్రవారమే విరుచుకుపడింది. ఉదయం ఈ వార్త బయటకు వచ్చే సరికే.. నిర్మాణాల కూల్చి వేతలు పూర్తయ్యాయి. అయితే.. ఈ వ్యవహారంపైనా మిశ్రమ స్పందన వస్తుండడం గమనార్హం. తమకు అవకాశం ఇవ్వకుండానే ఇలా చేయడం ఏంటని యజమానులు చెబుతున్నారు.

# బిలీయనీర్స్ లో ముంబై తర్వాత హైదరాబాదే




**హైదరాబాద్ :** ఇండియాలో బిలియనీర్లు పెరుగుతున్నారా? స్టాక్ మార్కెట్ రాకెట్ మాదిరిగా దూసుకుపోతోంది.. మరి బిలియనీర్ల మాటేంటి? ఇండియాలో ఎవరు కుబేరులయ్యారు? టాప్‌లో ఏ సిటీ ఉంది? ఇందులో హైదరాబాద్ స్థానమెంత? చివరి స్థానం ఎవరు? చాలామంది టాప్ ఉన్నతస్థాయి వర్గాలు చర్చించుకుంటున్నాయి. తాజాగా హురూన్ ఇండియా ఫుల్‌స్టాప్ పెట్టిందా? లోతుల్లోకి వెళ్దాం..చైనా రాజధాని బీజింగ్ బిలియనీర్లు కేరాఫ్‌గా మారింది. చైనా రాజధాని బీజింగ్ నుంచి ఎక్కువ మంది బిలియనీర్లు వచ్చేవారు. దాన్ని అధిగమించింది ముంబై సిటీ. ఒకప్పుడు బీజింగ్ నుంచి 91 మంది రాగా, ముంబై 92 మంది బిలియనీర్లకు కేరావ్‌గా మారింది. ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న బిలియనీర్ రాజధానిగా ముంబై మారింది. ప్రపంచంలో బిలియనీర్ల పరంగా చూస్తే న్యూయార్క్ (119) తొలి స్థానం, లండన్ (97) తర్వాత మూడవ స్థానంలో ముంబై నిలిచింది. మరో నాలుగేళ్లలో సెకండ్ ప్లేస్‌కు ముంబై చేరుకోవడం ఖాయంగా కనిపిస్తోంది. హురున్ ఇండియా రిచ్ లిస్ట్ 2014 పేరుతో దేశంలోని కుబేరుల జాబితాను విడుదల చేసింది. ఇండియాలో అత్యంత సంపద కలిగిన వ్యక్తిగా బిజినెస్ మేన్ అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదానీ టాప్ వన్‌లో నిలిచారు. సంపద విలువ ఏడాది కాలంలో 95శాతం పెరిగి అక్షరాలా 11.6 లక్షల కోట్లకు చేరింది. ఆ తర్వాత ముకేష్ అంబానీ 10.14 లక్షలో సెకండ్ ప్లేస్‌లో నిలిచారు. పదేళ్ల కిందట టాప్ –10లో ఉండే అదానీ, ఇప్పుడు ఫస్ట్ ప్లేస్ దక్కించుకున్నారు. ఆ తర్వాత హెచ్‌సీఎల్ అధినేత శివనాడార్, సీరమ్ ఇన్ స్టిట్యూట్, సన్ ఫార్మాలు వరుసగా మూడు, నాలుగైదు స్థానాల్లో నిలిచారు. రాష్ట్రాల పరంగా చూస్తే కుబేరుల జాబితాలో మహారాష్ట్ర తొలిస్థానం సొంతం చేసుకుంది. ఆ తర్వాత ఢిల్లీ, గుజరాత్, తమిళనాడు, తెలంగాణ రాష్ట్రాలు వరసగా నిలిచాయి. టాప్ 10లో ఏపీ చోటు దక్కలేదు. నాలుగేళ్ల కిందట ఆరో స్థానంలో నిలిచిన తెలంగాణ.. ఇప్పుడు ఐదుకి ఎగబాకింది. బిలియనీర్లకు కేరాఫ్‌గా మెట్రోపాలిటిన్ సిటీలు నిలుస్తున్నాయి. 386 మంది బిలియనీర్లతో ముంబై అగ్రస్థానం దక్కించుకుంది. నాలుగేళ్ల కిందట 217 మంది మాత్రమే ఉండేవారు. సెకండ్ ప్లేస్‌లో న్యూఢిల్లీ నిలిచింది. 217 మంది బిలియనీర్లు అక్కడి నుంచి వచ్చారు. నాలుగేళ్ల కిందట అందులో సగం ఉండేది. కుబేరులకు కేంద్రంగా మారుతోంది హైదరాబాద్. ధనవంతుల సంఖ్య ఏడాదికేడాది పెరుగుతూ వస్తోంది. నాలుగేళ్ల కిందట కేవలం హైదరాబాద్ నుంచి 50 మంది మాత్రమే ఉండేవారు.. ప్రస్తుతం 104 మంది బిలియనీర్లు ఉన్నారు. ఈ విషయంలో బెంగూళూరును వెనక్కి నెట్టేసింది. దీని తర్వాత బెంగుళూరు 100 మందితో నాలుగులో స్థానంలో నిలిచింది. తర్వాత చెన్నై నిలిచింది. తెలంగాణ నుంచి దివీస్ లేబరేటరీస్, పిచ్చిరెడ్డి– మేఘా ఇంజనీరింగ్, కృష్ణారెడ్డి–మేఘా ఇంజనీరింగ్, పార్థసారథి–హెటెరో ల్యాబ్స్, అపర్ణ కన్ స్ట్రక్షన్స్, ఎంఎస్ఎన్ ల్యాబ్స్ వంటి కంపెనీలు నిలిచాయి. కొత్తగా ఏర్పడిన తెలంగాణ బలమైన ఆర్థిక శక్తిగా నిలుస్తోందని చెప్పవచ్చు.

# ప్రజల్లోకి కేసీఆర్, కవిత



**హైదరాబాద్ :** బీఆర్ఎస్ పార్టీ కొంత కాలంగా గడ్డు పరిస్థితిని ఎదుర్కొంటోంది. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి ఆ తర్వాత కవిత అరెస్టు.. పార్లమెంట్ ఎన్నికల్లో పదహారు శాతం ఓటు బ్యాంక్‌కు పరిమితం కావడం.. సగం చోట్ల డిపాజిట్లు కోల్పోవడం ఆ పార్టీకి ఊహించని దెబ్బ. కోలుకోవాలంటే..ముందుగా ఆ పార్టీ అగ్రనాయకత్వం స్థైర్యాన్ని కూడదీసుకోవాలి. ఓ వైపు కుమార్తె కవిత జైల్లో ఉంటే.. కేసీఆర్ బయటకు రాలేకపోయారు. కవిత జైలు నుంచి వచ్చిన తర్వాత కేసీఆర్ ప్రజల్లోకి వెళ్తారని ఆ పార్టీ వర్గాలు చెబుతూ వస్తున్నాయి. ఇప్పుడు కవిత రిలీజయ్యారు. ఇక కేసీఆర్ ప్రజల్లోకి రావడమే మిగిలిందని ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అయితే ఆయన ఏ పార్టీని టార్గెట్ చేస్తారన్నది కీలకంగా మారింది. బెయిల్ పై విడుదలైన తర్వాత కవిత ఢిల్లీలోనే తనను అక్రమంగా జైలుకు పంపారని.. వడ్డీ సహా చెల్లిస్తానని బీజేపీకి హెచ్చరికలు పంపారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో కవితపై కేసులు పడటం.. అరెస్టు చేయడం వెనుక కాంగ్రెస్ కు ఎలాంటి పాత్ర లేదు కాబట్టి.. అంతా బీజేపీనే చేస్తోందని.. గతంలో ఆరోపించి ఉన్నారు కాబట్టి కవిత చేసిన సవాల్ బీజేపీకే అని అర్థం చేసుకోవచ్చు. అయితే ఆమె కానీ.. ఇతర బీఆర్ఎస్ పెద్దలు కానీ బీజేపీ పేరు మాత్రం పలకలేదు. కవిత చేసిన సవాల్ కూడా వివాదాస్పదమయింది. ఈ కేసులో ఆమ్ ఆద్మీ పార్టీ కూడా బీజేపీనే నిందిస్తోంది. కానీ బీఆర్ఎస్ పార్టీ నేతలు మాత్రం పెద్దగా బీజేపీపై విమర్శలు చేయడం లేదు. తన బిడ్డను బీజేపీ జైల్లో పెట్టిందని కేసీఆర్‌కు పీకల దాకా కోపం ఉందని బీఆర్ఎస్ వర్గాలు చెబుతున్నాయి. అయితే రాజకీయాలకు అనుగుణంగా వ్యూహాలు ఖరారు చేసుకుంటారని అందుకే బీజేపీపై ఇరప్పుడు ఎలాంటి కామెంట్లు చేయడం లేదని అంటున్నారు. అయితే కేసీఆర్ ప్రజల్లోకి వెళ్లి కేవలం కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మాత్రమే విమర్శిస్తే .. ప్రజల్లో అనేక చర్చలు జరుగుతాయి. బిడ్డను జైల్లో పెట్టిన పార్టీని కాకుండా కాంగ్రెస్ ను మాత్రమే విమర్శిస్తే ఎలా అన్న ప్రశ్న వస్తుంది. ప్రస్తుతానికి రేవంత్ రెడ్డి పాలనపై ప్రజల్లో అసంతృప్తి లేదన్న వాదన ఉంది. ఇంకా ఏడాది కూడా అవ్వని ప్రభుత్వాన్ని విమర్శిస్తూ ప్రజల్లోకి వెళ్తే ఏం ప్రయోజనం ఉంటుందన్న వాదన కూడా ఉంది. కారణం ఏదైనా పార్లమెంట్ ఎన్నికల్లో ఓటింగ్ సరళి చూస్తే. బీఆర్ఎస్ ఓటు బ్యాంకును మెల్లగా బీజేపీ కైవసం చేసుకుంటోంది. తమ పార్టీ ఓట్లను బీఆర్ఎస్సే బీజేపీకి మళ్లించిందని కాంగ్రెస్ ఆరోపిస్తోంది. అదే నిజమైనా.. బీఆర్ఎస్ కు ముప్పే. ఇలాంటి సమయంలో కేసీఆర్ బీజేపీపై యుద్ధం ప్రకటిస్తేనే.. తమ పార్టీ క్యాడర్ లో ఉన్న సందేహాలను పటా పంచలు చేసినట్లవుతుంది. గతంలో బీజేపీపై పలుమార్లు యుద్ధం ప్రకటించారు. ఇప్పుడు అలాంటి యుద్ధం ప్రకటించాల్సి ఉంది. లేకపోతే ఇప్పటి వరకూ జరిగిన విలీనాలు, పొత్తుల అంశంపై చర్చలు ఇంకా కొనసాగుతూనే ఉంటాయి. అదే సమయంలో బీఆర్ఎస్ ప్లేస్ ను క్రమంగా బీజేపీ ఆక్రమించుకుంటూనే ఉంటుంది. ఒక వేళ కేసీఆర్ రంగంలోకి దిగి.. కాంగ్రెస్ ను మాత్రమే టార్గెట్ చేస్తే.. అది బీజేపీకే ప్లస్ అవుతుందన్న అభిప్రాయం ఉంది. రాజకీయ చాణక్యుడిగా కేసీఆర్ వ్యూహాలు ఏ దిశగా అమలు చేస్తారోనని బీఆర్ఎస్ క్యాడర్ కూడా ఆసక్తిగా ఎదురు చూస్తోంది.

# భారత్ లో 6జీ




**ముంబై :** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా ప్రధాని మోదీ ఎర్రకోటపై త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి జాతిని ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా.. 6జీ సాంకేతికత గురించి తన ప్రసంగంలో ప్రత్యేకంగా ప్రస్తావించారు. ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అభివృద్ధి చెందుతోందని.. అంతర్జాతీయంగా ఎక్కడా లేని విధంగా తక్కువ ధరకే మొబైల్ డేటా ప్లాన్లను అందిస్తున్నామని పేర్కొన్నారు. ప్రస్తుతం దేశంలో 5జీ సాంకేతికత అందుబాటులో ఉందని.. త్వరలోనే 6జీ సాంకేతికతను ప్రజలకు పరిచయం చేసేందుకు భారత్ వడివడిగా అడుగులు వేస్తోందన్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా 6జీ టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసినట్లు కూడా తెలిపారు. దీంతో 6జీ సాంకేతికత దిశగా అడుగులు పడుతున్నాయి. ప్రపంచంలో అగ్రగామిగా ఎదగడానికి భారతదేశం 6ఉ సాంకేతికతని ప్రారంభించేందుకు సిద్ధమవుతోంది. టెలికాం సర్వీస్ ప్రొవైడర్స్ (టీఎస్‌పీ)పై ఇటీవల ఏర్పాటు చేసిన స్టేక్‌హోల్డర్ అడ్వైజరీ కమిటీ (ఎస్ఏసీ)తో కమ్యూనికేషన్ల శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా, కమ్యూనికేషన్స్ శాఖ సహాయ మంత్రి డాక్టర్ చంద్రశేఖర్ పెమ్మసాని రెండో సమావేశాన్ని నిర్వహించారు. డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్స్ (ఆనీ) టెలికాం కంపెనీలైన జియో, ఎయిర్‌టెల్, వొడాఫోన్–ఐడియా, బీఎస్ఎన్ఎల్ ప్రతినిధులతో చర్చలు జరిపింది. గత వారంలో టెలికాం ఆపరేటర్లతో జరిగిన రెండో సలహా కమిటీ సమావేశంలో కేంద్ర మంత్రి పాల్గొన్నారు. అక్కడ 6ఉ టెక్నాలజీ అభివృద్ధిలో ముందడుగు వేయాలని కోరారు. మోడీ ప్రకటన తర్వాత జ్యోతిరాదిత్య 6ఉ టెక్నాలజీని ప్రారంభించేందుకు తన ప్రయత్నాలను ముమ్మరం చేశారు. తద్వారా భారతదేశంలో 6ఉ టెక్నాలజీని మొదట ప్రారంభించవచ్చు. ఇంటర్నెట్‌లోని సమాచారం టెలికాం ఆపరేటర్లు సమావేశంలో రైట్ ఆఫ్ వే అనుమతులను సరళీకృతం చేయాలని డిమాండ్ చేశారు. అలాగే.. భారతదేశంలో 6ఉ సేవలను ప్రారంభించడం కోసం ఒక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేశారు. తద్వారా 6ఉ హై స్పీడ్ ఇంటర్నెట్ సర్వీస్‌ను అందుబాటులోకి తీసుకురావచ్చు. భారతదేశం అత్యంత వేగంగా 5ఉ టెక్నాలజీని విడుదల చేస్తున్న దేశం. భారతదేశం 5ఉ, 6ఉ నెట్‌వర్క్‌లను ఫూల్‌ప్రూఫ్ చేయడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. అలాగే స్వదేశీ సాంకేతికతను ఇందులో ఉపయోగించాలి. అందుకే 6జీ సెమీకండక్టర్లను దేశీయంగానే తయారు చేయాలని భారత్ భావిస్తోంది. అసలేంటీ 6జీ నెట్‌వర్క్..? 5జీ నెట్‌వర్క్‌కు అడ్వాన్స్‌డ్ వెర్షనే ఈ 6జీ నెట్‌వర్క్. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 5జీ సేవలు అందుబాటులో ఉన్నాయి. త్వరలో దేశవ్యాప్తంగా మారుమూల ప్రాంతాలకు సైతం 5జీ సేవలు విస్తరించనున్నట్లు టెలికాం నెట్‌వర్క్ సంస్థలు చెబుతున్నాయి. ఇక 6జీ నెట్‌వర్క్ 5జీ కంటే వెయ్యి రెట్ల వేగంతో పనిచేస్తుంది. టెలికాం విభాగం (ఆనీ) విడుదల చేసిన 6జీ డాక్యుమెంట్ ప్రకారం.. 5జీ నెట్‌వర్క్ సెకనుకు 10 గిగాబైట్స్ వేగంతో పనిచేస్తే.. 6జీ సెకనుకు ఒక టెరాబైట్ వేగంతో పనిచేస్తుంది. ఫ్రీక్వెన్సీ బ్యాండ్‌ల పరంగా 5జీ ఆపరేటర్లు 24 గిగాహెడ్జ్ నుంచి 66 గిగాహెడ్జ్ స్పెక్ట్రమ్ వేవ్‌లను ఉపయోగిస్తుంటారు. దీనివల్ల డేటా బదిలీ వేగంగా జరుగుతుంది. 6జీ టెక్నాలజీలో మాత్రం స్పెక్ట్రమ్ వేవ్‌లు 30 గిగా హెడ్జ్‌ల నుంచి 300 గిగాహెడ్జ్‌లను దాటి టెరాహెడ్జ్‌ల వరకు ఉపయోగించవచ్చు. ప్రస్తుతం సెల్ఫ్ డ్రైవింగ్ కార్లు, స్మార్ట్ సిటీలు, రిమోట్ హెల్త్‌కేర్ వంటి సేవల్లో 5జీ నెట్‌వర్క్ కీలకం కానుంది. 6జీ ద్వారా ఈ సేవలు మరింత ఆధునిక సాంకేతికతతో వినియోగదారులకు అందుబాటులోకి వస్తాయని టెక్నాలజీ నిపుణులు చెబుతున్నారు. ఉదాహరణకు 6జీ నెట్‌వర్క్ ద్వారా హెచ్‌డీ క్వాలిటీ కలిగిన 100 సినిమాలను ఒక నిమిషంలో డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. అంతేకాకుండా కారులో లేదా విమానంలో ప్రయాణిస్తూ.. ఫోన్ ద్వారా వేర్వేరు సాంకేతికతలను ఉపయోగించుకునే వెసులుబాటు ఉంటుంది.

# చిన్న చిన్న అలవాట్లతో మంచి మంచి ఆరోగ్యం



మంచి అలవాట్లు మంచి ఆరోగ్యాన్ని ప్రసాదిస్తాయి. చెడు అలవాట్లతో అనారోగ్యం బారిన పడక తప్పదు. చేతులు, కాళ్ళు కడుక్కోవడం, పరిశు భ్రంగా ఉండడం, తదితర మంచి అలవాట్లు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. పనిచేసే కార్యాలయాలు, గృహంలోను కూడా మంచి అలవాట్లను అనుసరించేవారే మంచి ఆరోగ్యంతో ఉంటారు. ఇది తాజా పరిశోధనలో తేలిన అంశం. మంచి ఆరోగ్యానికి మంచి అలవాట్లే కీలకం. ఈ విషయాన్ని మనం తెలుసుకోవాలి. మన ప్రవర్తన, పరిశుభ్రత మనమీద, మన చుట్టూ ఉ ండేవారిపైన ఎలాంటి ప్రభావాన్ని చూపిస్తుందనే విషయాన్ని అర్థం చేసుకోవాలి. పరిశుభ్రత, మంచి అలవాట్లు కలిగి ఉంటే మన ఆరోగ్యం, సంక్షేమం పట్ల ప్రత్యేక శ్రద్ధపెట్టినట్టే. ఇలాంటి మంచి అలవాట్ల వల్ల జలుబు, డయేరియా వంటి వ్యాధులకు దూరంగా ఉండవచ్చు. పరిశుభ్రతను పాటించేవారు, మంచి అలవాట్లను కలిగి ఉన్నవారు?మంచి అలవాట్లు లేనివారి కంటే రెండున్నర రెట్లు ఆరోగ్యం ఉన్నారని పరిశోధనల్లో తేలింది. యువతలో కంటే వృద్ధుల్లోనే ఆరోగ్యం పట్ల శ్రద్ధ ఎక్కువని, వారికే మంచి అలవాట్లు కూడా ఉన్నాయని కూడా ఈ అధ్యయనం వెల్లడించింది. అలాగే, ఉద్యోగులు, విద్యార్థుల్లో కంటే గృహిణిలకే వ్యక్తిగత శుభ్రత, ఇంటి పరిశుభ్రత ఎక్కువని తేలింది. ఈ విషయంలో ఉద్యోగినులు, విద్యార్థుల పరిస్థితి దారుణంగా ఉంది. మహిళలు, పురుషుల్లో పోల్చితే పురుషులు కంటే మహిళల్లోనే పరిశుభ్రత ఎక్కువ. ప్రతి ఒక్కరు తమ ప్రవర్తనను మార్చుకుని మంచి అలవాట్లకు మళ్ళినట్లయితే ఇన్ఫెక్షన్ల బారిన పడకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. చేతులు కడుక్కోవడం, పరిశు భ్రంగా ఉంచుకోవడం వంటి చిన్నచిన్న మంచి అలవాట్ల ద్వారా ప్రతి ఒక్కరు ఇన్ఫెక్షన్లతో కూడిన వ్యాధులకు దూరంగా ఉండవచ్చునన్నది పరిశోధనల ఫలితం.

# నిమ్మకాయతో బొప్పాయి తీసుకుంటే!

బొప్పాయిని నేరుగా అలాగే తీసుకొనే కంటే కొద్ది నిమ్మరసం మిక్స్ తీసుకోవడం వల్ల ఆరోగ్య ప్రయోజనాలు రెట్టింపు అవుతాయి . మూడు చెంచాల బొప్పాయి జ్యూస్ లో 1 టేబుల్ స్పూన్ లెమన్ జ్యూస్ మిక్స్ చేసి బాగా మిక్స్ చేయాలి. తర్వాత దీన్ని తాగడం వల్ల ఆరోగ్యానికి మెరుగైన ప్రయోజనాలను అందిస్తుంది. బొప్పాయి, నిమ్మరసం కాంబినేషన్ డ్రింక్‌ను ప్రతి రోజూ ఉదయం పరగడపున తీసుకోవడం వల్ల చాలా ఎఫెక్టివ్ గా పనిచేస్తుంది. మన శరీరంలో వివిధ అవయావాల మీద ప్రత్యేకంగా పనిచేయడంతో పాటు, వాటి ఆరోగ్యానికి రక్షణ కల్పిస్తుంది. ఈ రెండి మిశ్రమం శరీరంలో కొన్ని ఎలిమెంట్స్ ను ప్రత్యేకంగా ట్రీట్ చేస్తుంది. మరి ఈ రెండింటి కాంబినేషన్ డ్రింక్ లో ఉండే అమేజింగ్ బెనిఫిట్స్ ఏంటో తెలుసుకుందాం హార్ట్ డిసీజ్ లను నివారిస్తుంది: బొప్పాయి మరియు నిమ్మరసంలో రెండింటిలో విటమిన్ సి, బి మరియు యాంటీఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉన్నాయి . ఇవి బ్లడ్ సర్క్యులేషన్ మెరుగుపరుస్తుంది. బ్లడ్ ఫ్యాట్ లెవల్స్ ను నివారిస్తుంది . ముఖ్యంగా హార్ట్ కు సంబంధించిన అథిరోస్కెలోరిస్ మరియు కార్డియో వ్యాస్కులర్ డీస్ లను నివారిస్తుంది. వ్యాధినిరోధక శక్తిని పెంచుతుంది:



బొప్పాయి జ్యూస్ మరియు నిమ్మరసం కాంబినేషన్ డ్రింక్‌లో విటమిన్స్, మినిరల్స్, ఫొల్లెట్, పొటాషియం, మొదలగునవి అధికంగా ఉన్నాయి. ఇవి మన శరీరానికి అవసరమయ్యే న్యూట్రీషియన్స్‌ను పుష్కలంగా అందిస్తుంది. దాంతో వ్యాధిరోధకశక్తి స్ట్రాంగ్‌గా పెరుగుతుంది. జీర్ణశక్తిని మెరుగుపరుస్తుంది: బొప్పాయి మరియు నిమ్మరసం కాంబినేషన్ డ్రింక్‌లో ఉండే బీటా కెరోటిన్ మరియు విటమిన్స్ పేగుల్లో హెల్తీ బ్యాక్టీరియాను ఉత్పత్తి చేస్తుంది . ఎసిడిటి లెవల్స్ ను తగ్గిస్తుంది. దాంతో జీర్ణశక్తి పెరుగుతుంది. క్యాన్సర్ నివారిస్తుంది: బొప్పాయి మరియు నిమ్మరసం కాబినేషన్ డ్రింక్ క్యాన్సర్ కణాల మీద పోరాడుతుంది . క్యాన్సర్ నివారిస్తుంది . ముఖ్యంగా కోలన్ , ప్రొస్టేట్, మరియు బ్లడ్ క్యాన్సర్ లను నివారిస్తుంది . శరీరంలో చలనంలేని కణాలను తొలగిస్తుంది. ఆర్థరైటిస్ నివారిస్తుంది: బొప్పాయి మరియు నిమ్మరసంలో ఉ ండే యాంటీఇన్ఫ్లమేటరీ లక్షణాలు బ్లడ్ సర్క్యులేషన్ పెంచుతుంది మరియు వాపు తగ్గిస్తుంది. జాయింట్ పెయిన్, తలనొప్పి మరియు ఆర్థరైటిస్ నొప్పులను నివారించడంలో గ్రేట్ గా సహాయపడుతుంది.

# బ్రెయిన్ చురుగ్గా ఉండాలంటే?!

వృద్ధాప్యంలో సాధారణంగా అన్ని శరీరభాగాల పనితీరు మందగిస్తుంది. ముఖ్యంగా మెదడు పనితీరు సరిగ్గా లేక జ్ఞాపకశక్తి బాగా తగ్గిపోతుంది. ఇలాకాకుండా?మెదడును చురుకుగా ఉంచుకోవాలంటే శారీరక వ్యాయామం చేయాలి. ఇదే ఉత్తమమైన మార్గం. తాజా అధ్యయనం ఈ విషయాన్ని వెల్లడించింది. మెదడుకు మేత పెట్టే పజిల్స్, కంప్యూటర్ గేమ్స్ విక్రయాలు ఇటీవల కాలంలో బాగా పెరిగాయి. అంటే మెదడును చురుకుగా ఉంచేందుకు ఏం చేయాలో ప్రజలు అవగాహన పెంచుకుంటున్నారన్నమాట. అయితే,



ఆలోచనలతో కూడిన మానసికమైన శ్రమ కంటే శారీరక వ్యాయామమే మెదడును చురుకుగా ఉంచేందుకు ఎక్కువ దోహదపడుతుందని పరిశోధకులు తాజాగా తెలియజేశారు. రోజూవారీ చేసే జాగింగ్, నడక లేదా జిమ్‌లో చేసే వ్యాయామం జ్ఞాపకశక్తి తగ్గుదల ముప్పును తొలగిస్తుంది. పేర్లు గుర్తుపెట్టుకోవడం, 40 శాతం వరకు సమాచారాన్ని క్రోడీకరించి నిక్షిప్తం చేసుకోవడం వంటి రోజువారీ కార్యకలాపాల్లో మెదడు పడే ఇబ్బందిని చాలా వరకు శారీరక వ్యాయామం తగ్గిస్తుంది. వారానికి ఒకసారి గోల్ఫ్ ఆడడం లేదా రోజూ మైలు దూరం నడవడం వంటి పనులు మెదడుకు రక్త ప్రసరణ ఇబ్బందులు లేదా బ్రెయిన్ కణాలకు వచ్చే ముప్పును 35 శాతం వరకు తగ్గిస్తుంది.

# నడకను మించిన వ్యాయామం ఉందా?

ఆరోగ్యమే మహాభాగ్యం అన్నారు మన పెద్దలు. ఇలాంటి మహాభాగ్యం అందుకోవాలంటే ?.ఎక్కువ పాటు పడక్కరలేదు. నడక చాలు. నడకను మించిన వ్యామాయం లేదన్నది అనుభవజ్ఞుల సూచన. శారీరక దృఢత్వానికి, మంచి ఆరోగ్యానికి ఉదయం సమయంలో నడక గొప్ప మేలు చేస్తుంది. ఉదయం నిద్ర లేవగానే నడక వల్ల ఎలాంటి ప్రయోజనాలు ఉన్నాయో వివరించేందుకు వాకర్స్ క్లబ్‌లు వెలుస్తున్నాయంటే మనం అర్థం చేసుకోవచ్చు. మెరుగైన ఆరోగ్యం కోసం మరి ఎంత సమయం నడవాలి? ఎలా నడవాలి? అనే విషయాలను తప్పనిసరిగా తెలుసుకోవాలి. ప్రతి రోజూ 45 నిమిషాలు నడక అవసరం. అంతకు మించిన సమయం నడవరాదు. ఎలాంటి అల్పాహారం



తీసుకోకుండా నడవాలని కొన్ని వాకర్స్ క్లబ్‌లు చెబుతుంటే మరికొన్ని పాలులాంటి ఆరోగ్యకరమైన పానీయాలు తీసుకొని నడక ప్రారంభించాలని మరికొంతమంది చెబుతున్నారు. తేలికపాటి ఆహారం తీసుకోవాలని చెబుతున్నవారు ఉన్నారు. అయితే, ఎవరి శరీర ప్రక్రియకు అనుగుణంగా వారు నిర్ణయం తీసుకోవచ్చు. ఎలా చేసినా 45 నిమిషాలకు మించి నడవరాదు. ఇదే అసలుసిసలైన ఆరోగ్య రహస్యం. బ్రిస్క్ వాకింగ్ కూడా మించి వ్యాయామమేనని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. కానీ ఇది అందరికీ వర్తించదు. బ్రిస్క్ వాకింగ్ వల్ల కండరాలపై ఒత్తిడి పడే అవకాశం ఉంది. దీనిని దృష్టిలో పెట్టుకుని చేయగలిగినవారు మాత్రమే బ్రిస్క్ వాకింగ్ చేయాలి. ఏ వయస్సు వారికైనా ఎలాంటి ముప్పు లేనిది నడక. వాకింగ్ మాదిరిగానే జాగింగ్ కూడా శరీరానికి మంచి వ్యాయామం. వాకింగ్ అయినా జాగింగ్ అయినా శరీర పటుత్వానికే పనికొస్తుంది, కండరాల నిర్మానానికి కాదనే విషయాన్ని తెలుసుకోవాలి. 45 ఏళ్ళ వయస్సు పైబడిన వ్యక్తులు జాగింగ్ చేయడం మంచిది కాదు. వారికి నడక మాత్రమే ఉ పకరిస్తుంది. సరైన పాదరక్షలు లేకుండా జాగింగ్ చేస్తే పాదాల్లో కండరాలు తీవ్ర ఒత్తిడికి గురవుతాయి. 35 నుంచి 45 ఏళ్ళ మధ్యవయస్సువారు వాకింగ్, జాగింగ్ రెండూ చేయవచ్చు. ఏదైనా 45 నిముషాలు మించకుండా చేయడం ఉత్తమం. ప్రత్యేకంగా నడక కోసం కాకపోయినా పాలు, కూరగాయలు, వార్తాపత్రిక, ఇలా ఏదైనా కొనుగోలు చేసేందుకు ఉదయం సమయంలో బయటకు వెళ్ళడం మనిషి ఆరోగ్యానికి చాలా మంచిది. నడక వేగాన్ని నిదానంగా పెంచుతూ పోతే పనులు చకచకా అవుతాయి?ఆరోగ్యానికి ఆరోగ్యమూ లభిస్తుంది. సో?వేక్ అప్?.అండ్?.గో అవుట్?!

# మిరియాలకు ఘాటెక్కువే?కానీ 32 ఆరోగ్యలాభాలు



మిరియాలలో ఐరన్, ఫాస్ఫేట్, థయామిన్, రైబోఫ్లోవిన్ ఉం టాయి. మిరియాలను వంటకు ఉపయోగించే మసాలాది దినుసు లతో కలుపుతారు. జున్ను తయారీలో తప్పకుండా మిరి యాల పొడిని వాడతారు. మిరియాలు వైద్యపరంగాకూడా ఎంతగానో ఉపయోగిస్తారు.మిరియాలను నేతిలో వేయించి, మెత్తగా పొడికొట్టి ఆపొడిలో చక్కెరను కలిపి రోజుకు మూడుసార్లు ఔషధంలా ఆపొడిని తీసుకున్నట్లయితే గొంతునొప్పి, జలుబు కఫం, దగ్గుకు నివారణ కలుగుతుంది.మిరియంలో ఉండే కాప్సాసిన్, డైహైడ్రో కాప్సాసిన్‌లు రక్తంలోని గ్లూకోజ్‌ను, ఇన్సులిన్‌ని నియంత్రిస్తాయి.వాతాన్ని హరిస్తుంది.పైత్యాన్ని నివారిస్తుంది.మిరియాలను వేయించి పొడి చేయాలి. ఆ పొడిని నీళ్ళల్లో వేసిబాగా మరిగించాలి. ఆ డికాషన్‌లో తులసి ఆకులను వేసి మూతపెట్టాలి. చల్లారిన తర్వాత ఆడికాషిన్‌ను రోజుకు రెండుసార్లు తీసుకున్నట్లయితే అజీర్ణవ్యాధులు, వాంతులు అరికట్టబడతాయి..ఆహార పదార్థాలలో మిరియాలను వాడటం వల్ల ఆకలి వృద్ధి చెందుతుంది.గజ్జి, చిడుము లాంటి చర్మవ్యాధులు ఏర్పడినప్పుడు, భరించలేని దురద కలుగుతుంటే నూనెలో మిరియాలు వేసి మరిగించి, చల్లారిన తర్వాత ఆ నూనెను చర్మం మీద పూస్తే దురదబాధ తగ్గుతుంది.ఉబ్బసవ్యాధికి ఔషధంలా పనిచేస్తుంది..చలిజ్వరంతో బాధపడే రోగికి పాలల్లో మిరియాలు వేసి, కాచి ఇచ్చినట్లయితే చలి జ్వరానికి ఉపశమనం కలగటమే కాక జ్వరం కూడా తగ్గుతుంది.మిరియాలు, శొంఠి, వాము మూడింటినీ కలిపి మెత్తగా నూరి ఆ పొడిని వెన్నతో కలిపి తింటే జిగటు విరోచనాలు వెంటనే తగ్గిపోతాయి.మూత్రం సాఫీగా జా అయ్యేలా చేస్తాయి.మిరియాలను నీటితో అరగదీసి ఆ గంధాన్ని నుదుటి మీద రాస్తే కణతల నొప్పి, తలనొప్పి తగ్గిపోతుంది.జీర్ణక్రియ చక్కగా జరగటానికి తోడ్పడుతాయి..మూత్ర పిండాల అనారోగ్యంతో ఒంటికి నీరు చేరితే, మిరియాల వాడకం వల్ల నీరు తగ్గిపోతుంది..మూత్ర పిండాలలో ఆల్బుమిన్ పోతూంటే, మిరియాలు వాడటం మంచిది.కొండనాలుక వాలి, పొడిదగ్గుతో బాధపడేవారు, మిరియాల పొడితో కషాయం కాచి, పుక్కిట్లో పట్టినట్లయితే ఆ బాధతగ్గిపోతుంది. ఈ విధంగా రోజుకు రెండు మూడుసార్లు చేయాలి.రక్తనాళాలలో కొవ్వు పేరుకొని రక్తనాళాలు మూసుకుపోకుండా నిరోధిస్తాయి మిరియాలు.సైనసైటిస్, తీవ్రమైన తలనొప్పికి, మిరియాలతో పాటు సాంబ్రాణి, బియ్యాన్ని కలిపి పొడి చేసి, ఆ పొడిని నీటితో కలిపి ఉ డికించి ఆ ముద్దను తలకు పట్టుగా వేస్తే తలనొప్పి బాధకు నివారణ కలుగుతుంది..చిగురు నుంచి రక్తం రావడం, చిగుళ్ళ నొప్పి, పళ్ళ నొప్పులు తగ్గాలంటే మిరియాల పొడిలో ఉప్పుపొడిని కలిపి, దానితో పళ్ళు తోముకుంటే సరి.పిప్పిపన్ను బాధను తగ్గించాలంటే లవంగ నూనెలో మిరియాల పొడిని కలిపి పన్నుమీద ఉంచాలి.మిరియాలను నేతిలో వేయించి ఉప్పువేసి పొడిచేసి పొడిని భోజనం మొదటి మద్దలో కలుపుకుని నెయ్యి వేసుకుని తింటే అమీబియాసిస్ వ్యాధి తగ్గిపోతుంది.మిరియాల పొడిని నువ్వుల నూనెలో కలిపి ఆనూనెను బాగాకాచి, చల్లారిన తర్వాత ఓసీసాలో భద్రపరచుకోవాలి. ఆ తైలాన్ని కీళ్ళు, కండరాలనొప్పులున్న చోట ఆరారగా రాస్తూంటే నొప్పులు తగ్గిపోతాయి..అజీర్తి చేసి, కడుపు ఉబ్బరంతో బాధపడే వారు మిరియాల పొడిని మజ్జిగతో కలిపి తీసుకుంటే చక్కని ఫలితం ఉంటుంది. జలుబు చాలా అధికంగా ఉండి గొంతు నొప్పి కూడా ఉంటే పాలల్లో మిరియాల పొడిని, పసుపు పొడిని వేసి కాచి, పటిక బెల్లంకానీ, బెల్లంకానీ కలిపి ఆ పాలను కొంచెం వేడిగా ఉన్నప్పుడే త్రాగితే ఆ అనారోగ్యం తగ్గిపోతుంది.నీళ్ళతో మిరియాలను మెత్తగా నూరి చిన్నచిన్న మాత్రలుగా చేసుకుని, రోజుకు రెండుసార్లు ఆమాత్రలను వేసుకుంటే విరోచనాలు అరికట్టబడతాయి.చిటికెడు మిరియాలు పొడిని తేనెలో కలిపి పుచ్చుకుంటే గొంతులో గరగర, నస,మంట, గొంతు బొంగురు తగ్గిపోతాయి.మతిమరుపునకు దివ్య ఔషధంలా పనిచేస్తాయి మిరియాలు..నరాల బలహీనత తగ్గిపోయి, ఆరోగ్యం కుదుటపడుతుంది..మిరియాల పొడిని బెల్లం పానకంలో వేస్తే, పానకం ఎంతో రుచిగా ఉంటుంది..గృహవైద్యంలోనే కాక, ఆయుర్వేద వైద్యంలో కూడా మిరియాలకు ఓ ప్రత్యేక స్థానముంది..మొలల వ్యాధి నివారణకు తోడ్పడుతుంది..మిరియాల్లో ఉండే పదార్థాలు రక్తపోటును నియంత్రిస్తాయి.

# తప్పుచేస్తున్నామన్న ఫీలింగ్ ఉందా?

ఆడవాళ్ళు అతి సున్నిత మనస్కులు. ఇది అందరికీ తెలిసిందే. కీలకమైన విషయాల్లో దృఢ చిత్తంతో వ్యవహరించగల నేర్పు ఉన్న అతివలు అతి చిన్న విషయాలకు కలవరపడే పరిస్థితులు ఉన్నాయి. వారిని ప్రేమించే కుటుంబ సభ్యుల పట్ల బాధ్యతలను సక్రమంగా నెరవేర్చలేనప్పుడు, పిల్లలను సరిగ్గా చూసుకోలేని పరిస్థితుల్లోనూ వనితలు తీవ్ర అపరాధ భావనలకు లోనవుతుంటారు. ఇది క్రమంగా వారిని తీవ్ర ఒత్తిడికి గురి చేస్తుంది. ఈ రెండు అంశాలే కాదు మహిళలను తాము తప్పు చేస్తున్నామన్న భావనకు, అపరాధ భావనకు గురిచేసే కారణాలు ఇంకా చాలా ఉన్నాయి. 96 శాతం మంది మహిళలు రోజులో ఒక్కసారి అయిన అపరాధ భావనకు గురవుతుంటారనే విషయం మీకు తెలుసా? అవును ఇది నిజం?ఈ జాబితాలో మీరు ఉ న్నారా? అయితే?ఇందుకు కారణమయ్యే అంశాలేమిటో తెలుసుకుంటే ఇలాంటి భావనలకు లోనయ్యేవారు తమను తాము సరిదిద్దుకోవచ్చు. ఒత్తిడి నుంచి బయటపడి పరిస్థితులను చక్కబెట్టుకోవచ్చు. మరి ఆ అంశాలేమిటో తెలుసుకుందామా?. పిల్లల కోసం సమయం కేటాయిం చలేకపోవడం. ప్రస్తుతం ఇంటా, బయటా పనులు, ఉద్యోగాలతో మహిళలు కాలంతో పోటీ పడుతున్నా రు. ఇలాంటి పరిస్థితుల్లో పిల్లలను పట్టించుకోలేకపోతున్నారు. ఇది వారిని తీవ్రంగా వేధిస్తోంది. ఈ కారణంగా ఒక్కొక్కసారి ఉద్యోగ బాధ్యతలను సక్రమంగా నెరవేర్చలేకపోతున్నారంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. ఇలాంటి వారు పూర్తి సమయాన్ని ఎవ్వరో ఒకరికే కేటాయిస్తే సరిపోతుంది. అంటే ఉద్యోగ బాధ్యతల్లో ఉన్నప్పుడు వాటిపైనే పూర్తి ఏకాగ్రత పాటించడం. లేదా సెలవు పెట్టి అయినా పూర్తిగా రోజంతా పిల్లలతో గడంపడం. పిల్లల పనులు, వారి బాధ్యతలను నెరవేర్చడం. ఇలా వ్యవహరించడం నూటికి నూరుశాతం సత్ఫలితాన్ని అందిస్తుంది. 2.బరువు తగ్గలేకపోవడం. నాజూకైన ఫిజిక్ లేకపోవడం, అతి బరువు, స్థూలకాయం కూడా మహిళలను గిల్టీగా ఫీలయ్యేలా చేస్తోంది. బరువు ఉన్నా లేకపోయినా 70 శాతం మహిళలు రోజులో ఒక్కసారే భోజనం చేస్తున్నారంటే దీనికి ఎంత ప్రాధాన్యతనిస్తున్నారో అర్థం చేసుకోవచ్చు. ఇలా చేసి అనారోగ్యానికి గురయ్యే బదలు జిమ్‌కు వెళ్ళేందుకు సమయం కేటాయించుకుంటే సరిపోతుంది.. షాపింగ్‌లో డబ్బు వృధా చేయడం. షాపింగ్ చేయడం ఆడవాళ్ళకు చాలా ఇష్టమైన అంశం అన్నది అందరికీ తెలిసిందే. కానీ, షాపింగ్ పేరుతో డబ్బు వృధా కావడాన్ని వారు భరించలేరు అనే విషయం తెలుసా? ఇది వాస్తవం. షాపింగ్ చేసేటప్పుడు వెనుకా ముందు ఆలోచించకుండా చేసే ఖర్చు గురించి షాపింగ్ అయిపోయిన తర్వాత తీవ్రంగా బాధపడుతున్నారు. ఇదే డబ్బు ఉంటే ఇతరత్రా అవసరాలకు ఉ పయోగపడుతుంది కదా అని వారు తప్పు చేసిన భావనకు గురవుతున్నారు. తద్వారా తీవ్ర మానసిక ఒత్తిడికి లోనవుతారు. సో?ఇకపై షాపింగ్ కోసం వృధా ఖర్చును నివారించుకోండి ఒత్తిడి, అనారోగ్యం నుంచి బయటపడండి.భర్తను ఆనందంగా ఉంచలేకపోవడం. హ్యాపీహోమ్ ఇల్లాలి మొదటి ప్రాధాన్యత. మరోవైపున సమర్థంగా ఉద్యోగ బాధ్యతలు నెరవేర్చాలి. ఈ రెండింటి మధ్య సమతుల్యత సాధించడం అంత సులభమైన పనేమీ కాదు. భర్త, పిల్లలతో అంతరం రాకుండా ఉండాలంటే వారితో సంతోషంగా గడపాల్సిందే. వారిని సంతోషంగా ఉంచాల్సిందే. ఈ పని చేయలేని మహిళలు తీవ్ర ఆవేదనకు గురవుతున్నారు. మహిళలు కుటుంబ బాధ్యతలు సక్రమంగా నెరవేర్చలేని పరిస్థితులు ఉంటే ముందుగా ఈ ప్రభావానికి గురయ్యేది జీవిత భాగస్వామే. భర్తపై శ్రద్ధ పెట్టలేకపోవడం భార్యను తీవ్రంగా కుంగదీస్తుంది. ఇలాంటి పరిస్థితులు రాకుండా ఉండాలంటే ఒకరి కోసం ఒకరు ప్రత్యేకంగా సమయం కేటాయించుకోవాలి. తప్పనిసరిగా కలిసి బయటకు వెళ్ళాలి. అరమరికలు లేకుండా అన్ని విషయాలు చర్చించుకోవాలి. ఇందుకోసం మీ టైమ్‌టేబుల్‌ని మార్చుకోవాల్సిందే. ఇంట్లో స్నేహపూరిత వాతావరణాన్ని నెలకొల్పుకోవాల్సిందే. అన్నింట్లోనూ ఆలస్యం. ఆలస్యం అమృతం విషయం అన్నారు. మీరు లేట్‌కామర్ అయితే మీ పద్ధతిని మార్చుకోవాల్సిందే. మీరు ఎక్కాల్సిన రైలు జీవితకాలం లేటు కాకుండా చూసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఎప్పటి పనులు అప్పుడు పూర్తయ్యేలా చూసుకుంటే ఏ భారం ఉండదు. అంతా సక్రమంగా సాగిపోతుంది. ఆతిథ్య లోపం. ఇంటికొచ్చిన అతిథులకు ఎలాంటి లోపం లేకుండా పార్టీ ఇవ్వగలిగితే, ఆతిథ్యం అదరహో అనేలా ఉంటే నలుగురిలో మీరు మెప్పు పొందినట్టే. మంచి ఆతిథ్యం ఇవ్వలేకపోవడం కూడా మహిళలకు మనస్తాపం కలిగిస్తోందన్నది నిజం. ఇందుకోసం తగిన సమయం కేటాయించి శ్రద్ధ పెడితే మీ మనస్తాపం తీరినట్లే. పుట్టినరోజులు మర్చిపోవడం. పిల్లలు, భర్త, స్నేహితులు, తల్లిదండ్రులు ఇలా కావలసిన వారి పుట్టినరోజులు మర్చిపోవడం కూడా వనితలకు గిల్టీనెస్‌కు గురిచేస్తోంది. ఇది జరిగిపోయిన తర్వాత చేసేదేమీ లేదు. అలాంటప్పుడు ఇది తాము ఉద్దేశపూర్వకంగా చేసింది కాదని అవతలివ్యక్తికి అర్థం అయ్యేలా చెప్పండి. క్షమించమని అడగండి. వాళ్ళు మిమ్మల్ని అర్థం చేసుకోగలిగేలా నడుచుకుంటే ప్లాబ్లం సాల్వ్ అయిపోతుంది. పెద్దలను సరిగ్గా చూసుకోలేకపోవడం. అత్తవారింట్లో లేదా భర్తతో వేరొక చోట ఉ ండే ఆడవాళ్ళు తమ తల్లిదండ్రులను తాము సరిగ్గా చూసుకోలేకపోతున్నామని బాధపడతుంటారు. ఇది వారిని తీవ్ర వేదనకు గురి చేస్తోంది. వీలు అయినప్పుడల్లా తల్లిదండ్రుల కోసం చేదగినంత చేస్తే మీ అపరాధ భావనను తొలగించుకోవచ్చు. మీ కోసం మీరు సమయం కేటాయించుకోలేకపోవడం. ఇంట్లో అందరి బాధ్యతలు నెరవేర్చే మహిళలు తప్పనిసరిగా తమకోసం తాము సమయం కేటాయించుకోవలసిందే. ఇలా చేయలేని మహిళలు తీవ్ర ఒత్తిడికి లోనవుతారని అనేక సర్వేలు వెల్లడించాయి. సో?మీ కోసం మీరు సమయం కేటాయించుకోవడంపైనా దృష్టిపెట్టండి.

# సచిన్, కోహ్లీ కాదు.. ఈ యువకుడే ప్రపంచంలో సంపన్న క్రికెటర్..!




ప్రపంచంలో సంపన్న క్రికెటర్ ఎవరంటే ఎవరైనా ఏం చెప్తారు..? టీమిండియా లెజెండరీ ఆటగాడు, వంద సెంచరీల వీరుడు సచిన్ టెండుల్కర్ పేరునో.. రన్ మెషీన్ విరాట్ కోహ్లీ పేరునో.. లేదంటే మిస్టర్ కూల్ మహేంద్రసింగ్ ధోనీ పేరునో, అదికాకపోతే దేశవిదేశాలకు చెందిన మరో దిగ్గజ క్రికెటర్ పేరునో చెబుతారు. కానీ వీరికంటే ధనవంతుడైన క్రికెటర్ కూడా ఉన్నాడు. అతను కూడా భారత్‌కు చెందిన యువ క్రికెటరే. ఇంతకూ ఎవరా క్రికెటర్ అని ఆలోచిస్తున్నారా..? ఒక యువ క్రికెటర్ దిగ్గజ క్రికెటర్‌ల కంటే ఎక్కువగా ఎలా సంపాదించాడని మీకు అనుమానంగా ఉంది కదా..! అయితే ఆ సంపద ఆ యువ క్రికెటర్ స్వార్జితం కాదు. పుట్టుకతోనే అతను రిచ్ కిడ్. అతని తండ్రి ఒక దిగ్గజ వ్యాపారవేత్త. అతనికి తండ్రి నుంచి వారసత్వంగా ఆ సంపద సంక్రమించింది. ఆ యువ క్రికెటరే ఆర్యమన్ విక్రమ్ బిర్లా. బడా బిజినెస్ టైకూన్ కుమార మంగళం బిర్లా కుమారుడు. 1997 జూలై 9న ముంబైలో జన్మించిన ఆర్యమన్ బిర్లాకు క్రికెట్‌పై మక్కువ ఎక్కువ. అందుకే చిన్నప్పటి నుంచే క్రికెట్ కోచింగ్ తీసుకుని 2017-18లో మధ్యప్రదేశ్ తరఫున రంజీల్లో అరంగేట్రం చేశాడు. ఆర్యమన్ లెఫ్ట్ హ్యాండ్‌తో బ్యాటింగ్, లెఫ్ట్ ఆర్మ్ స్పిన్ బౌలింగ్ చేస్తాడు. ఫస్ట్‌క్లాస్ క్రికెట్‌లో ఇప్పటివరకు 9 మ్యాచ్‌లు ఆడిన ఆర్యమన్ బిర్లా 414 పరుగులు సాధించాడు. ఇందులో ఒక సెంచరీ, ఒక హాఫ్ సెంచరీ ఉన్నాయి. ఆర్యమన్ బిర్లా 2018 ఐపీఎల్ వేలంలోకి రాగా.. రాజస్థాన్ రాయల్స్ ఫ్రాంఛైజీ రూ.30 లక్షలకు కొనుగోలు చేసింది. అయితే, వ్యక్తిగత కారణాల దృష్ట్యా 2019లోనే ఆర్యమన్ క్రికెట్‌కు దూరమయ్యాడు. బిజినెస్‌లో బిజీ అయ్యాడు. తన సోదరి అనన్య బిర్లాతో కలిసి ఆదిత్య బిర్లా గ్రూప్‌నకు చెందిన ఓ కంపెనీకి డైరెక్టర్‌గా బాధ్యతలు చేపట్టాడు. కంపెనీ పనుల్లో బిజీగా కావడంతో ప్రస్తుతం క్రికెట్‌ను దూరం పెట్టాడు.

# జీడీపీ డౌన్.. ఇన్‌ఫ్రా స్లో.. దేశ ఆర్థిక వ్యవస్థను ఆవరించిన నిస్తేజం




న్యూఢిల్లీ, ఆగస్టు 31 : దేశ ఆర్థిక వ్యవస్థను నిస్తేజం ఆవరించింది. ఓవైపు వృద్ధిరేటు.. మరోవైపు కీలక రంగాల పనితీరు మందగించాయి. శుక్రవారం విడుదలైన కేంద్ర ప్రభుత్వ గణాంకాల్లో ఈ ఆర్థిక సంవత్సరం (2024-25) తొలి త్రైమాసికం (ఏప్రిల్-జూన్)లో దేశ జీడీపీ 15 నెలల కనిష్టానికి దిగజారినట్టు తేలింది. అలాగే జూలై నెలకుగాను 8 కీలక రంగాల్లో వృద్ధిరేటు 6.1 శాతానికే పరిమితమైనట్టు స్పష్టమైంది. వ్యవసాయ, సేవల రంగాల ప్రదర్శన పేలవంగా ఉండటమే ఈ ఏప్రిల్-జూన్‌లో దేశ జీడీపీ వృద్ధిరేటు 5 త్రైమాసికాల కనిష్టాన్ని తాకుతూ 6.7 శాతానికే పరిమితం కావాల్సి వచ్చిందని జాతీయ గణాంకాల కార్యాలయం (ఎన్ఎస్‌వో) పేర్కొన్నది. 2023 జనవరి-మార్చిలో దేశ జీడీపీ వృద్ధిరేటు 6.2 శాతంగా నమోదైంది. మళ్లీ ఆ స్థాయి దరిదాపుల్లోకి ఇప్పుడే గణాంకాలు వెళ్లాయి. కాగా, గత ఆర్థిక సంవత్సరం (2023-24) ఏప్రిల్-జూన్‌లో 8.2 శాతంగా ఉండటం గమనార్హం. ఈ ఏడాది జనవరి-మార్చిలోనూ 7.8 శాతం వృద్ధి కనిపించింది. దీంతో 3 నెలల్లో జీడీపీ 1 శాతానికిపైగా పడిపోయినెట్టైంది. ఈ ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో వ్యవసాయ రంగ జీవీఏ (గ్రాస్ వాల్యూ ఆడెడ్) 3.7 శాతం నుంచి 2 శాతానికి క్షీణించినట్టు ఎన్ఎస్‌వో తెలియజేసింది. అలాగే ఆర్థిక, నిర్మాణ, ప్రొఫెషనల్ సర్వీసెస్ జీవీఏ కూడా నిరుడు ఏప్రిల్-జూన్‌తో పోల్చితే 12.6 శాతం నుంచి 7.1 శాతానికి దిగజారింది. ట్రేడ్, హోటల్స్, రవాణా, కమ్యూనికేషన్ అండ్ సర్వీసెస్ విభాగాల్లోనూ వృద్ధి 9.7 శాతం నుంచి 5.7 శాతానికి పతనమైంది. ఈ క్రమంలోనే ప్రధానమైన తయారీ రంగ జీవీఏ 2 శాతం పెరిగి 7 శాతానికి పుంజుకున్నా.. మైనింగ్-క్వారీయింగ్, విద్యుత్తు, గ్యాస్, నీటి సరఫరా ఇతర యుటిలిటీ సర్వీసుల్లో ఆకర్షణీయ వృద్ధి ఉన్నా ఫలితం లేకపోయింది. ఇదిలావుంటే ప్రస్తుత ధరల వద్ద ఈసారి జీడీపీ విలువ రూ.77.31 లక్షల కోట్లుగా ఉన్నట్టు ఓ ప్రకటనలో ఎన్ఎస్‌వో తెలిపింది. దేశ పారిశ్రామిక ప్రగతికి ప్రామాణికంగా భావించే 8 కీలక రంగాల్లో మందగమనం అలుముకున్నది. గత నెల జూలైలో బొగ్గు, ముడి చమురు, సహజ వాయువు, రిఫైనరీ ఉత్పత్తులు, ఎరువులు, ఉక్కు, సిమెంట్, విద్యుత్తు రంగాల్లోని ఉత్పాదకతలో వృద్ధిరేటు 6.1 శాతంగానే ఉన్నది. నిరుడు జూలైలో ఇది 8.5 శాతంగా ఉండటం గమనార్హం. భారతీయ పారిశ్రామికోత్పత్తి సూచీ (ఐఐపీ)లో ఈ 8 రంగాల వాటా 40.27 శాతంగా ఉండటం విశేషం. అలాంటిదిప్పుడు ఆయా రంగాల్లో ఉత్పత్తి ఏడాది కాలంలో 2.4 శాతం మేరకు పడిపోయింది. ముడి చమురు ఉత్పత్తి మైనస్ 2.9 శాతంగా, సహజ వాయువు ఉత్పత్తి మైనస్ 1.3 శాతంగా ఉండటం దెబ్బతీసిందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అలాగే బొగ్గు, ఉక్కు, సిమెంట్, విద్యుత్తు రంగాల్లోనూ ఉత్పాదకత గతంతో పోల్చితే వరుసగా 6.8 శాతం, 7.2 శాతం, 5.5 శాతం, 7 శాతాలకు పడిపోయింది. దీంతో రిఫైనరీ ఉత్పత్తులు, ఎరువుల రంగాల్లో 6.6 శాతం, 5.3 శాతం చొప్పున వృద్ధి నమోదైనా ప్రయోజనం లేకపోయింది.

# ఆ మూడు ఎయిర్ లైన్స్ మీద డీజీసీఏ చర్యలు.. ఎయిరిండియాకు రూ.10 లక్షల ఫైన్



దేశంలోని మూడు ఎయిర్ లైన్స్ మీద పౌర విమానయాన నియంత్రణ సంస్థ డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) చర్యలకు ఉపక్రమించింది. ఎయిర్ ఇండియా, ఎయిర్ ఆకాశ, స్పైస్ జెట్ సంస్థల్లో వేర్వేరు లోపాల కారణంగా డీజీసీఏ ఈ నిర్ణయం తీసుకున్నది. ఎయిర్ ఇండియాపై రూ.10 లక్షల జరిమాన విధించింది. ఆకాశ ఎయిర్ సంస్థ యాజమాన్యానికి షోకాజ్ నోటీసు జారీ చేసింది. ఆకాశ ఎయిర్ 'ఫ్లయింగ్ ట్రైనింగ్ ఆర్గనైజేషన్ ఆల్ కెమిస్ట్ ఏవియేషన్' లైసెన్స్ తాత్కాలికంగా రద్దు చేసింది. ఆర్థిక సమస్యలతో సతమతం అవుతూ విమాన సర్వీసులు తగ్గించిన స్పైస్ జెట్ పై నిఘా పెంచింది. స్పాట్ చెక్స్, నైట్ నిఘా పెంచుతూ నిర్ణయం తీసుకున్నది. ఈ నెల 7,8 తేదీల్లో నిర్వహించిన స్పెషల్ అడిట్ లో కొన్ని లోపాలు ఉన్నట్లు డీజీసీఏ నిర్ణయించింది. ఇక విమాన సర్వీసులు రద్దు చేసిన ప్రయాణికులకు పరిహారం చెల్లించనందుకు ఎయిర్ ఇండియా ఎక్స్ ప్రెస్ సంస్థపై రూ.10 లక్షల జరిమాన విధించింది. ఆకాశ ఎయిర్ పలు రెగ్యులేటరీ నిబంధనలను ఉల్లంఘించినట్లు ఇటీవల నిర్వహించిన సమీక్షలో డీజీసీఏ నిర్ధారణకు వచ్చింది. ఈ విషయమై సమాధానం ఇవ్వాలని షోకాజ్ నోటీసు జారీ చేసింది. సిబ్బందికి ప్రాక్టికల్ ట్రైనింగ్ సెషన్లు నిర్వహించినా, ఆకాశ ఎయిర్ వాటికి రెగ్యులేటరీ అప్రూవల్స్ పొందడంలో లేదని డీజీసీఏ గుర్తించింది. ఆకాశ ఎయిర్ ట్రైనింగ్ సంస్థ ట్రైనీ ఎయిర్ క్రాఫ్ట్ లోపాన్ని సరి చేయకపోవడంతో ఎయిర్ క్రాఫ్ట్ లో ఉన్న ట్రైనీ పైలట్, ఆన్ బోర్డ్ ఇన్ స్ట్రక్టర్ మరణించారు.

# సెప్టెంబర్ నుంచి మారనున్న కీలక మార్పులు ఇవే.. కొత్త నిబంధనలు!




ప్రతి నెలలాగే సెప్టెంబర్ నెలలో చాలా పెద్ద మార్పులు జరగనున్నాయి. ఇది మీ జేబుపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతుంది. ఇందులో ఆధార్ కార్డ్, క్రెడిట్ కార్డ్, ఎల్‌పిజి సిలిండర్, ఎఫ్‌డిల నియమాలు ఉన్నాయి. ఈ మార్పులు మీ నెలవారీ ఖర్చులను ప్రభావితం చేయవచ్చు. ఇది కాకుండా ప్రభుత్వం కేంద్ర ఉద్యోగులకు డియర్‌నెస్ అలవెన్స్ (డిఎ పెంపు)ని కూడా బహుమతిగా ఇవ్వవచ్చు. సెప్టెంబర్ నుంచి ఎలాంటి మార్పులు జరగనున్నాయో తెలుసుకుందాం. ఎల్‌పిజి సిలిండర్ ధరలో మార్పు: ప్రతి నెలా ఎల్‌పిజి సిలిండర్ ధరలో మార్పు కనిపిస్తుంది. వాణిజ్య గ్యాస్ సిలిండర్, వంట గ్యాస్ ధరలలో మార్పు ఉండవచ్చు. ఒక్కోసారి చమురు కంపెనీలు ధర పెంచగా, ఒక్కోసారి తగ్గిస్తాయి. అటువంటి పరిస్థితిలో ఈసారి కూడా ఎల్‌పీజీ ధరలో మార్పు ఉండవచ్చు. గత నెలలో వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధర 8.50 రూపాయలు పెరగగా, జూలైలో దాని ధర 30 రూపాయలు తగ్గింది.ఏటీఎఫ్, సీఎన్‌జీ, పీఎన్‌జీ రేట్లు: ఎల్‌పీజీ సిలిండర్‌తో పాటు, ఎయిర్ టర్బైన్ ఫ్యూయల ధరలను కూడా చమురు మార్కెట్ కంపెనీలు ప్రతి నెలా మారుస్తాయి. క్రెడిట్ కార్డ్ నియమాలలో మార్పు: హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ యుటిలిటీ లావాదేవీలపై రివార్డ్ పాయింట్ల పరిమితిని నిర్ణయించింది. ఈ నియమం సెప్టెంబర్ 1వ తేదీ నుండి వర్తిస్తుంది. దీని కింద ఈ లావాదేవీలపై వినియోగదారులు ప్రతి నెలా 2,000 పాయింట్ల వరకు మాత్రమే పొందుతారు. థర్డ్ పార్టీ యాప్ ద్వారా ఎడ్యుకేషనల్ పేమెంట్ చేస్తే హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ఎలాంటి రివార్డ్ ఇవ్వదు. ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్:సెప్టెంబర్ 2024 నుండి ఈ బ్యాంకు క్రెడిట్ కార్డ్‌లపై చెల్లించాల్సిన కనీస మొత్తాన్ని తగ్గిస్తుంది. చెల్లింపు తేదీ కూడా 18 నుండి 15 రోజులకు తగ్గించబడుతుంది. ఇది కాకుండా సెప్టెంబర్ 1, 2024 నుండి యూపీఐ, ఇతర ప్లాట్‌ఫారమ్‌లలో చెల్లింపుల కోసం క్రెడిట్ కార్డ్‌లను ఉపయోగించే కస్టమర్‌లు ఇతర చెల్లింపు సర్వీస్ ప్రొవైడర్ల క్రెడిట్ కార్డ్‌లను ఉపయోగిస్తున్న వారి రివార్డ్ పాయింట్‌లను పొందుతారు. డియర్‌నెస్ అలవెన్స్‌లో పెంపుదల: కేంద్ర ప్రభుత్వం సెప్టెంబర్‌లో ఉద్యోగుల కోసం పెద్ద ప్రకటన చేయవచ్చు. ప్రభుత్వం ఉద్యోగులకు డియర్‌నెస్ అలవెన్స్‌ను 3 శాతం పెంచుతుందని భావిస్తున్నారు. ప్రస్తుతం ప్రభుత్వ ఉద్యోగులకు 50 శాతం డియర్‌నెస్ అలవెన్స్ (డీఏ) ఇస్తుండగా, 3 శాతం పెరిగిన తర్వాత అది 53 శాతానికి చేరనుంది. ఫేక్ కాల్స్, ఫేక్ మెసేజ్‌లను నియంత్రించాలని టెలికాం కంపెనీలను ట్రాయ్ ఆదేశించినందున ఫేక్ కాల్‌లకు సంబంధించిన నిబంధనలను సెప్టెంబర్ 1 నుంచి నిషేధించవచ్చు. ఇందుకోసం ట్రాయ్ కఠినమైన మార్గదర్శకాలను జారీ చేసింది. జియో, ఎయిర్‌టెల్, వొడాఫోన్, ఐడియా, బిఎస్ఎన్ఎల్ వంటి టెలికాం కంపెనీలను సెప్టెంబర్ 30 నాటికి 140 మొబైల్ నంబర్ సిరీస్‌ల నుండి బ్లాక్‌చెయిన్ ఆధారిత డిఎల్‌టికి అంటే డిస్ట్రిబ్యూటెడ్ లెడ్జర్ టెక్నాలజీ ప్లాట్‌ఫారమ్‌కు టెలిమార్కెటింగ్ కాల్‌లు, వాణిజ్య సందేశాలను మార్చాలని కోరింది. ఉచిత ఆధార్ అప్‌డేట్ కోసం చివరి తేదీ సెప్టెంబర్ 14గా నిర్ణయించబడింది. దీని తర్వాత మీరు ఆధార్‌కు సంబంధించిన కొన్ని విషయాలను ఉచితంగా అప్‌డేట్ చేయలేరు. సెప్టెంబరు 14 తర్వాత ఆధార్‌ను అప్‌డేట్ చేసుకోవడానికి కొంత రుసుము చెల్లించాల్సి ఉంటుంది. అయితే, ముందుగా ఉచిత ఆధార్ అప్‌డేట్ కోసం చివరి తేదీ 14 జూన్ 2024. ఆ తర్వాత 14 సెప్టెంబర్ 2024 వరకు పొడిగించింది కేంద్రం. బ్యాంక్ 300 రోజులు, 375 రోజులు, 444 రోజుల ప్రత్యేక ఫిక్స్‌డ్ డిపాజిట్ కాలపరిమితిని జూన్ 30 నుండి సెప్టెంబర్ 30 వరకు పొడిగించింది. ఇండియన్ బ్యాంక్ 300 రోజుల ప్రత్యేక ఎఫ్‌డీ గడువును సెప్టెంబర్ 30 వరకు పొడిగించింది. పంజాబ్, సింధ్ బ్యాంక్ ప్రత్యేక ఎఫ్‌డీ కోసం గడువు సెప్టెంబర్ 30. ఎస్‌బిఐ అమృత్ కలాష్ స్పెషల్ ఎఫ్‌డి స్కీమ్ గడువును కూడా సెప్టెంబర్ 30గా ఉంచారు. అంటే సెప్టెంబరు తర్వాత ఈ ఎఫ్‌డి పథకాల్లో పెట్టుబడి ఉండదు.

# ఆపద సమయంలో ఆర్థిక భరోసా.. ఆ లోన్‌తో ఊహించని ప్రయోజనాలు



ప్రస్తుత రోజుల్లో వైద్య ఖర్చులంటే సామన్య ప్రజలు హడలిపోయేలా పెరిగిపోయాయి. ముఖ్యంగా ఏళ్లుగా చేసుకున్న పొదుపును వైద్య ఖర్చులు హరించేస్తాయి. మెడికల్ ఎమర్జెన్సీ ఖర్చులు తరచుగా ఆర్థికంగా దెబ్బతీస్తాయి. అయితే అనుకోని వైద్య ఖర్చులకు పొదుపును వాడేంటే పర్సనల్ లోన్ తీసుకోవాలని ఆర్థిక నిపుణులు సూచిస్తున్నారు. ఈ లోన్ అనేక ప్రయోజనాలను అందిస్తుంది. ముఖ్యంగా తక్షణ వైద్య ఖర్చులను నిర్వహించడానికి ఇది ఆదర్శవంతమైన ఎంపిక అని నిపుణులు చెబుతున్నారు. మెడికల్ ఎమర్జెన్సీ కోసం ఇన్‌స్టంట్ లోన్ తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను ఓ సారి తెలుసుకుందాం.

అధిక రుణ మొత్తం

తక్షణ రుణాలు అధిక రుణ మొత్తాలను అందిస్తాయి. అందువల్ల ముఖ్యమైన వైద్య ఖర్చులను కవర్ చేయడంలో కీలక పాత్ర పోషిస్తాయి. ఆసుపత్రిలో చేరినా, శస్త్రచికిత్స లేదా చికిత్సానంతర సంరక్షణ అయినా అందుబాటులో ఉన్న అధిక రుణ మొత్తాలు మీ పొదుపును తగ్గించకుండా ఈ ఖర్చులను నిర్వహించడంలో సహాయపడతాయి.

వడ్డీ రేట్లు

రుణం అంటేనే చాలా మంది వడ్డీ రేట్ల గురించి భయపడుతూ ఉంటారు. ఇన్‌స్టంట్ లోన్స్ తరచుగా పోటీ వడ్డీ రేట్లతో వస్తాయి. ఇవి క్రెడిట్ కార్డు లేదా పేడే లోన్ల వంటి ఇతర రకాల క్రెడిట్‌లతో పోలిస్తే చాలా తక్కువగా ఉంటాయి. తక్కువ వడ్డీ రేట్లు కారణంగా తిరిగి చెల్లింపును మరింత సమర్థవంతంగా చేస్తాయి.

ఫ్లెక్సిబుల్ రీపేమెంట్

రీపేమెంట్ నిబంధనలలో సౌలభ్యం ఇన్‌స్టంట్ లోన్‌ను మరింత సౌకర్యంగా చేస్తుంది. రుణ తీసుకున్న వారు ఇన్‌స్టంట్ లోన్ కారణంగా తమ ఆర్థిక పరిస్థితికి బాగా సరిపోయే షెడ్యూల్ను ఎంచుకోవడానికి వీలు ఉంటుంది. అందువల్ల వల్ల ఎలాంటి ఒత్తిడి లేకుండా రీపేమెంట్ సాధ్యం అవుతుంది.

అసురక్షితం

ఇన్‌స్టంట్ లోన్ సాధారణంగా అసురక్షితంగా ఉంటుంది. అంటే మీరు లోన్ను సెక్యూర్డ్ చేయడానికి ఎలాంటి కొలేటరల్‌ను తాకట్టు పెట్టాల్సిన అవసరం లేదు. వైద్యపరమైన అత్యవసర సమయంలో ఇది చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఎందుకంటే మీరు మీ ఆస్తులను రిస్క్ చేయకుండానే నిధులను యాక్సెస్ చేయవచ్చు.


కనీస డాక్యుమెంటేషన్

ఇన్‌స్టంట్ లోన్స్ పొందడానికి కనీస డాక్యుమెంటేషన్ అవసరం. ఈ స్ట్రీమ్ లైన్డ్ ప్రాసెస్ లోన్ అప్లికేషన్, అప్రూవల్ ప్రాసెస్‌ను వేగవంతం చేస్తుంది. అందువల్ల మీకు అవసరమైన నిధులను త్వరగా పొందవచ్చు.


త్వరిత ఆమోదం, తక్షణ పంపిణీ

మెడికల్ ఎమర్జెన్సీ సమయంలో వేగం చాలా ముఖ్యంగా ఉంటుంది. ఈ అవసరాన్ని తీర్చడానికి ఇన్‌స్టంట్ రుణాలు సౌకర్యంగా ఉంటాయి. ఇన్‌స్టంట్ లోన్ దరఖాస్తు ప్రక్రియ తరచుగా సులువుగా ఉంటుంది. అలాగే వెంటనే సొమ్మును అకౌంట్‌లో వేస్తారు. అందువల్ల లోన్ పొందడం చాలా సులభంగా ఉంటుంది.

# ఉద్యోగులకు కేంద్ర ప్రభుత్వం నయా పింఛన్ స్కీమ్.. 25 ఏళ్ల సర్వీసుతో ఎంత పింఛన్ వస్తుందో? తెలుసా?




భారతదేశంలో 20 ఏళ్ల తర్వాత ఉద్యోగుల పింఛన్ల అంశం మరోసారి తెరపైకి వచ్చింది. అంతకుముందు 2004లో కేంద్ర ప్రభుత్వం పాత పెన్షన్ సిస్టమ్ (ఓపీఎస్)ని కొత్త పెన్షన్ స్కీమ్ (ఎన్‌పీఎస్)తో భర్తీ చేసింది. ఈ విధానాన్ని ఉద్యోగులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. దాదాపు 20 ఏళ్ల తర్వాత నరేంద్ర మోడీ ప్రభుత్వం ఏకీకృత పెన్షన్ స్కీమ్ (యూపీఎస్) ను ప్రవేశపెట్టింది. ఇప్పటి వరకు ఉన్న ఎన్‌పీఎస్ వ్యవస్థను మెరుగుపరిచే లక్ష్యంగా ఈ పథకాన్ని ప్రవేశపెట్టినట్లు ప్రభుత్వ వర్గాలు పేర్కొంటున్నాయి. అయితే యూపీఎస్ కింద పదవీ విరమణ ప్రయోజనాల స్పష్టత గురించి ఉద్యోగులు ఆందోళన చెందుతున్నారు. ముఖ్యంగా ఉద్యోగులు రిటైర్‌మెంట్ సమయంలో పొందే మొత్తంపై ప్రభుత్వం ఇంకా స్పష్టమైన వివరాలను అందించలేదు. ఈ నేపథ్యంలో ఓ 25 ఏళ్లు సర్వీసులో ఉన్న ఉద్యోగి యూపీఎస్ కింద ఎంత మొత్తాన్ని పొందుతాడో? ఓ సారి తెలుసుకుందాం. పింఛన్ పథకంలో ఉద్యోగి నుంచి డిపాజిట్ పేరుతో తీసుకున్న సొమ్మును పూర్తిగా తిరిగి ఇవ్వాలని తమ డిమాండ్‌ను లేవనెత్తినట్లు నేషనల్ కౌన్సిల్ ఆఫ్ సెంట్రల్ ఎంప్లాయీస్ సెక్రటరీ శివ గోపాల్ మిశ్రా తెలిపారు. అయితే ప్రభుత్వం నిర్ణీత ఫార్ములా ఆధారంగా ఏకమొత్తాన్ని అందించడానికి మాత్రమే అంగీకరించింది. పదవీ విరమణ తర్వాత అందించిన మొత్తాన్ని లెక్కించడానికి ప్రభుత్వం రెండు సూత్రాలను వివరించింది. అధికారిక నోటిఫికేషన్ ప్రకారం ఉద్యోగులు గ్రాట్యుటీ డబ్బును స్థిరమైన ఫార్ములా ఆధారంగా ఒకేసారి మొత్తం అందుకుంటారు. 25 ఏళ్లు పనిచేసిన వ్యక్తి విషయానికి వస్తే ప్రతి నెల సర్వీస్‌కు 15 రోజుల జీతం ఆధారంగా గ్రాట్యుటీ లెక్కించబడుతుంది. ఈ ఫార్ములాలో సర్వీస్ మొత్తం వ్యవధిని చివరిగా సంపాదించిన జీతంతో గుణించడంతో పాటు ఆ మొత్తాన్ని 15 రోజులతో గుణిస్తారు. అనంతరం దానిని 26తో భాగిస్తారు. ఉదాహరణకు పదవీ విరమణకు ముందు ఒక ఉద్యోగి చివరి జీతం రూ. 1.30 లక్షలు ఉండి వారు 25 సంవత్సరాలు పనిచేసినట్లయితే వారి మొత్తం గ్రాట్యుటీ రూ. 18.75 లక్షలు అవుతుంది. ఈ మొత్తం ఇది పదవీ విరమణ తర్వాత అందదిస్తారు. అయితే యూనిఫైడ్ పెన్షన్ స్కీమ్ (యూపీఎస్) కింద ఏకమొత్తానికి సంబంధించి ప్రభుత్వం మరో ఫార్ములాను ప్రవేశపెట్టింది. దీని ప్రకారం ఉద్యోగులు ప్రతి ఆరు నెలల సర్వీస్‌కు వారి జీతంలో 10 శాతం పొందుతారు. ఉదాహరణకు ఒక ఉద్యోగి నెలవారీ జీతం రూ. 80,000తో 25 సంవత్సరాలు పని చేస్తే అతను ఆరు నెలల్లో సంపాదించే మొత్తం రూ.4.8 లక్షలు అవుతుంది. అతని ఆరు నెలల సర్వీస్‌లో పది శాతం (రూ. 4.8 లక్షలు) రూ. 48,000 అవుతుంది. అతని 25 సంవత్సరాల సర్వీసును పరిగణలోకి తీసుకుంటే మొత్తం రూ. 24 లక్షల మొత్తం వస్తుంది. అలాగే రిటైర్‌మెంట్‌పై గ్రాట్యుటీకి అదనంగా లంప్సమ్ మొత్తాన్ని సూపర్‌యాన్యుయేషన్‌గా ఇవ్వనున్నట్లు ప్రభుత్వ నోటిఫికేషన్‌లో పేర్కొంది. ఇప్పుడు గ్రాట్యుటీ మరియు ఏకమొత్తం మొత్తం కలిపితే మొత్తం రూ. 42.75 లక్షలు (రూ. 24 లక్షలుంరూ. 18.75 లక్షలు) అవుతుంది.




# గబ్బర్‌సింగ్ నన్ను ఎంచుకుంది.. సమయం వచ్చినప్పుడు అది కూడా..



"నా తల్లిదండ్రులు జన్మనిస్తే పవన్‌కల్యాణ్ నాకు బతుకునిచ్చారు. ఆయన గురించి ఎంత చెప్పినా తక్కువే. నేను ఆర్థికంగా ఏ స్థాయికి వెళ్లినా పవన్ లేకపోతే ఈ పేరు, క్రేజ్ ఉండేది కాదు" అని బండ్ల గణేష్ అన్నారు. పవన్ కల్యాణ్ హీరోగా హరీశ్ శంకర్ దర్శకత్వంలో ఆయన నిర్మించిన గబ్బర్‌సింగ్ చిత్రం 2012లో విడుదలైన ఈ సినిమా పవన్ కెరీర్‌లోనే బిగ్గెస్ట్ హిట్‌గా నిలిచి కలెక్షన్ల వర్షం కురిపించింది. సెప్టెంబన్ 2న పవన్ కల్యాణ్ పుట్టినరోజు పురస్కరించుకుని ఈ చిత్రం రీ రిలీజ్‌కు సిద్ధమైంది. ఈ నేపథ్యంలో దర్శకుడు హరీశ్ శంకర్, చిత్ర నిర్మాత బండ్ల గణేశ్ శనివారం మీడియాతో మాట్లాడారు. బండ్ల గణేష్ మాట్లాడుతూ "ఒకరోజు పవన్ నన్ను పిలిచి.. 'నేను సినిమా చేస్తా. నువ్వు నిర్మాతగా ఉంటావా అని అడిగారు'. ఆయనతో 'తీన్‌మార్' చేశా. నన్ను నిర్మాతగా చేసిన ఆయనకు పాదాభివందనం. 'గబ్బర్‌సింగ్' ఒక చరిత్ర. పవన్‌కల్యాణ్ అభిమానులకు ఈ సినిమా ఎంతో ప్రత్యేకమైనది. పవన్ గొప్ప మానవత్వం, నిజాయతీ, నిబద్ధత కలిగిన వ్యక్తి. దేశంలోనే అత్యధిక పారితోషికం అందుకుని, సంతోషంగా జీవితాన్ని కొనసాగించే నటుడు పవన్‌కల్యాణ్. జనం కోసం తన కుటుంబాన్ని వదిలేసి పోరాడుతున్నారు. దాదాపు 10 ఏళ్లు ప్రజల కోసం పోరాడి ఈ రోజు ఒక స్థాయికి వచ్చారు. పవన్‌తో గబ్బర్‌సింగ్ చేయడం నా అదృష్టం. రీ రిలీజ్‌కు ఏడాది నుంచే ప్లాన్ చేస్తున్నా. గుజరాత్‌లో షూట్ చేస్తున్నప్పుడు పవన్ గుర్రంపై నుంచి కిందపడ్డారు. ఆరోజు నాకు గుండె ఆగిపోయింది. షూట్‌లో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నాం. దర్శకుడు ఏం చెబితే అది చేసే వ్యక్తి ఆయన. నమ్మితే అలాగే చేస్తారు. తెలుగు సినీ రంగానికి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు వస్తున్న రోజులివి. దాదాపు ఏడేళ్ల నుంచి సినిమాలు నిర్మించకుండా ఉన్నందుకు బాధపడుతున్నా. ఇకపై బ్లాక్‌బస్టర్ సినిమాలు చేస్తా. రానున్న రోజుల్లో పరమేశ్వర ఆర్ట్స్ బండ్లగణేశ్ అంటే ఏంటో చూపించేందుకు బ్లాక్‌బస్టర్ చిత్రాలు నిర్మిస్తా" అని బండ్ల గణేశ్ అన్నారు.

కొంత గ్యాప్ తర్వాత మీడియా ముందుకు రావడం ఎలా ఉంది?

బండ్ల గణేశ్: అడవిలో తప్పిపోయిన పిల్లాడు ఏడేళ్ల తర్వాత తిరిగి తల్లిదండ్రులను కలిసినట్టు ఉంది.

కొత్త సినిమాతో మీడియా ముందుకు వస్తారనుకున్నాం.

బండ్ల గణేశ్: ఇది ప్రతిరోజూ కొత్త చిత్రమే. గబ్బర్‌సింగ్ అనేది చరిత్ర. రీ రిలీజ్‌కు కూడా భారీ స్పందన వస్తుందని ఊహించలేదు. ఇదీ పవన్ స్టామినా. ఆయన గొప్ప వ్యక్తి. కొత్త సినిమాల కంటే ఈ చిత్రానికి బ్రహ్మాండమైన వసూళ్లు వస్తాయి. సినిమా రంగం అనేది కల్తీ లేని రంగం. ఇందులో రిజర్వేషన్లు, వారసత్వం ఉండదు. టాలెంట్ మాత్రమే ఇక్కడ ప్రధాన పాత్ర పోషిస్తుంది. కళామ్మతల్లి బిడ్డగా బతకడానికి మించి ఈ జన్మకు ఏమీ అవసరం లేదు.

హరీశ్ శంకర్‌తో మీ తదుపరి చిత్రం ఉంటుందా?

బండ్ల గణేశ్: 200 శాతం. గబ్బర్‌సింగ్ స్థాయి చిత్రం చేయకపోతే నా పేరు బండ్ల గణేశ్ కాదు.

ఇంద్ర రీ రిలీజ్ వసూళ్లు రికార్డు క్రియేట్ చేశాయి. గబ్బర్‌సింగ్ కూడా రికార్డు క్రియేట్ చేస్తుంది. దానిపై మీ అభిప్రాయం?

బండ్ల గణేశ్: నేను హైదరాబాద్ వచ్చిందే చిరంజీవిని చూడటానికి. నాకు స్వార్థం ఎక్కువ. ఎందుకంటే నా సినిమా పైన ఉండాలనుకుంటా. ఇంద్రను మించిన స్థాయిలో నా సినిమా ఉండాలని కోరుకుంటా. చిరంజీవిపై నాకు ప్రత్యేకమైన అభిమానం ఉంది. నా హృదయంలో ఆయనకు ఎప్పుడూ ప్రథమ స్థానం ఉంటుంది. ఆయన మరెన్నో విజయాలు అందుకోవాలి. హరీశ్ దర్శకత్వంలో నేను నిర్మాతగా ఆయన డైరీలో 70 రోజులు ఇవ్వమని మీడియా ద్వారా చిరంజీవి గారిని అడుగుతున్నా. చరిత్రలో నిలిచిపోయే సినిమా చేస్తా.

మీ తదుపరి చిత్రం 'ఉస్తాద్ భగత్‌సింగ్' అప్‌డేట్ ఏదైనా ఇవ్వగలరా?

హరీశ్ శంకర్: మొన్ననే పవన్‌కల్యాణ్‌ను కలిశాం. త్వరలోనే సినిమా షూటింగ్స్ తిరిగి ప్రారంభించనున్నారు. ఓజీ, ఉస్తాద్ రెండూ మొదలవుతాయి. అయితే ఆయన డేట్ ఇవ్వడాన్ని బట్టి అప్‌డేట్ ఇవ్వగలను.

చిరంజీవితో సినిమా చేసే ఆలోచన ఉందా?

హరీశ్ శంకర్: మేమిద్దరం ఎప్పుడు కలిసినా.. ఆ కాంబో గురించే మాట్లాడుకుంటాం. ఇటీవల ఆయనతో చేసిన యాడ్ చాలా ఎంటర్‌టైనింగ్‌గా వచ్చింది. ఆయనకు బాగా నచ్చింది. నన్నెంతో మెచ్చుకున్నారు. నేను ప్రకృతి, విధిని బాగా నమ్ముతా.. గబ్బర్‌సింగ్‌ను నేను ఎంచుకోలేదు. అదే నన్ను ఎంచుకుంది. సమయం వచ్చినప్పుడు ఇది కూడా జరుగుతుందని విశ్వసిస్తున్నా.

హరీశ్ శంకర్: ఓ సందర్భంలో చిరు సర్ నాతో సరదాగా మాట్లాడుతూ.. నువ్వు కల్యాణ్ ఫ్యానా లేదా నాకు ఫ్యానా అని అడిగారు. లక్ష్మణుడికి నమస్కారం చేసిన వాడు రాముడికి భక్తుడు కాకుండా పోతాడా అని చెప్పా.

మీరు క్రేజీ కాంబినేషన్స్‌లో సినిమాలు చేశారు. ఇకపై అలాంటి క్రేజీ కాంబోలు ఆశించవచ్చా?

బండ్ల గణేశ్: కాంబినేషన్స్ కాదు. మంచి చిత్రాలు చేయాలనుకుంటున్నా. చిన్న సినిమాగా మొదలై పెద్ద సినిమాగా విజయాన్ని అందుకునే చిత్రాలు చేయాలనుకుంటున్నారు. చాలామంది నన్ను చిన్న సినిమాలు ఎందుకు తీయవని అడుగుతుండేవారు. ఏదైనా ఒకటే కష్టం.. పెద్ద సినిమాలే చేస్తాను అన్నాను. చిన్న సినిమాలను విస్మరించడం తప్పని ఇప్పుడు తెలిసింది.

# బిగ్ బాస్ సెవెన్ గౌతమ్ కృష్ణ హీరోగా వస్తున్న సోలో బాయ్ మూవీలో ఫస్ట్ సింగిల్ సోలో బాయ్ టైటిల్ సాంగ్ లాంచ్



సోలో బాయ్ టైటిల్ సాంగ్ లాంచ్ ఈవెంట్ నేడు ఘనంగా జరిగింది – సోలో బాయ్ టైటిల్ సాంగ్ హుక్ స్టెప్ చాలెంజ్ – మొదటి బహుమతి 30,000 రెండవ బహుమతి 20000 మూడో బహుమతి 10000. బిగ్ బాస్ 7 కంటెస్టెంట్ గౌతమ్ కృష్ణ హీరోగా సెవెన్ హిల్స్ ప్రొడక్షన్స్ పై సెవెన్ హిల్స్ సతీష్ కుమార్ నిర్మాతగా పి. నవీన్ కుమార్ దర్శకత్వంలో వస్తున్న సినిమా సోలో బాయ్. జుడా షాండి మ్యూజిక్ అందిస్తున్న ఈ సినిమాకి ఆట సందీప్ కొరియోగ్రాఫర్ గా వ్యవహరిస్తున్నారు. కాగా ఈ సినిమాకి సంబంధించిన ఫస్ట్ సింగిల్ సోలో బాయ్ టైటిల్ సాంగ్ నేడు ఘనంగా లాంచ్ చేశారు. ఈ సందర్భంగా అనిత చౌదరి గారు మాట్లాడుతూ ఈ సినిమాలో గౌతమ్ కి తల్లి పాత్రలో చేస్తున్నాను. గౌతమ్ చాలా నెమ్మదస్తుడు అందరి గురించి ఆలోచిస్తాడు. సెవెన్ హిల్స్ సతీష్ గారు ఈ సినిమాని ఎంతో పాషన్ తో నిర్మించారు. డి ఓ పి గా త్రిలోక్ పనితీరు చాలా బాగుంది. ప్రతి సినిమాకి ఒక ఫీల్ ఉంటుంది అదేవిధంగా ఈ సోలో బాయ్ సినిమాలో కూడా ఒక మంచి ఫీల్ ఉంది. ప్రేక్షకుల సినిమా ఆదరించి మంచి సక్సెస్ చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అన్నారు. కొరియోగ్రాఫర్ ఆట సందీప్ మాట్లాడుతూ : ముందుగా నాకు ఈ అవకాశం ఇచ్చిన సెవెన్ హిల్స్ సతీష్ గారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు. బిగ్ బాస్ లో ఉన్నప్పుడు గౌతం సోలో బాయ్ టైటిల్ సాంగ్ నువ్వే చేయాలి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాడు. అనిత చౌదరి గారు ఈ సినిమాలో చేయడం సినిమాకి ప్లస్ అయింది. సెవెన్ హిల్స్ సతీష్ గారు ఎంతో పాషన్ ఉన్న ప్రొడ్యూసర్. గౌతం డాన్స్ ఇరగదీసాడు కచ్చితంగా ఫ్యూచర్లో పెద్ద హీరో అవుతాడు. త్రిలోక్ డిఓపి పనితీరు చాలా బాగుంది. సోలో బాయ్ టైటిల్ సాంగ్ హుక్ స్టెప్ చాలెంజ్ చేసిన వాళ్లకి మొదటి బహుమతిగా 30,000 రెండవ బహుమతిగా 20,000 మూడో బహుమతిగా 10,000 ఇస్తాము. డైరెక్టర్ పి. నవీన్ కుమార్ గారు మాట్లాడుతూ : నాకు ఈ అవకాశాన్నిచ్చిన సెవెన్ హిల్స్ సతీష్ గారికి రుణపడి ఉంటాను. మా హీరో గౌతమ్ కృష్ణ చాలా బాగా నటించాడు. సాంగ్స్ ఫైట్స్ ఎమోషనల్ సీన్స్ అన్నిటిలోనూ తనదైన శైలితో నటించాడు. సోలో బాయ్ టైటిల్ సాంగ్ లో డాన్స్ బాగా చేశాడు. ఈ సినిమా మొత్తం నన్ను సపోర్ట్ చేసిన నా టీం కి నటీనటులందరికీ కృతజ్ఞతలు. ఈ సినిమా మంచి సక్సెస్ అవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. ప్రొడ్యూసర్ సెవెన్ హిల్స్ సతీష్ కుమార్ గారు మాట్లాడుతూ : ముందు నుంచి నన్ను సపోర్ట్ చేస్తున్న మీడియాకి ప్రత్యేక కృతజ్ఞతలు. చిన్న సినిమా పెద్ద సినిమా లేకుండా మీడియా అలాగే ప్రేక్షకులు మంచి సినిమా వస్తే ఆదరిస్తారు. ఈ సోలో బాయ్ సినిమా కూడా అలాగే ఒక మంచి సినిమా. ఈ సినిమా కోసం మాకు సపోర్ట్ చేసి కష్టపడి పనిచేసిన ప్రతి ఆర్టిస్ట్ కి టెక్నీషియన్ కి కృతజ్ఞతలు. సోలో బాయ్ సాంగ్ చూసిన అందరి నుంచి మంచి రెస్పాన్స్ వస్తోంది. డైరెక్టర్ నవీన్ సైలెంట్ గా మంచి సినిమాను అందించడు. నేను ఇంట్రడ్యూస్ చేసిన త్రిలోక్ తల్వార్ చేస్తున్నాడు. బట్టల రామస్వామి బయోపిక్ చేసిన డైరెక్టర్ విశ్వక్సేన్ లైలా మూవీ డైరెక్టర్ చేస్తున్నాడు. నా తమ్ముడు గౌతమ్ కృష్ణ ఈ సినిమాతో హీరోగా ఇంటర్డ్యూస్ అవుతున్నాడు. గౌతమ్ ఫ్యూచర్లో కచ్చితంగా పెద్ద హీరో అవుతాడు. కచ్చితంగా ఈ సినిమా ప్రేక్షకులకు నచ్చుతుంది అని ఆశిస్తున్నాను అన్నారు. హీరోయిన్ శ్వేతా అవస్థి మాట్లాడుతూ : నాకు ఈ సినిమాలో అవకాశం ఇచ్చిన ప్రొడ్యూసర్ సతీష్ గారికి డైరెక్టర్ నవీన్ గారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు. గౌతమ్ కృష్ణ ఎప్పుడు యాక్టివ్ గా ఉంటాడు. టైటిల్ సాంగ్ లో డాన్స్ చాలా బాగా చేశాడు. ఈ సినిమా ఖచ్చితంగా అందరికీ నచ్చుతుంది అని ఆశిస్తున్నాను అన్నారు. హీరో గౌతమ్ కృష్ణ మాట్లాడుతూ : హుక్ స్టెప్ చాలెంజ్ చేసి మమ్మల్ని, టీం ని ట్యాగ్ చేసి పోస్ట్ చేసిన వాళ్ళ నుంచి బెస్ట్ సెలెక్ట్ చేసి మీడియా ముందే బహుమతిని ఇస్తాము. నాలో ఉన్న డాన్సర్ని బయటికి తీసుకొచ్చింది సందీప్ మాస్టర్. నీలో మంచి రిథమ్ ఉంది కొంచెం కష్టపడితే కచ్చితంగా మంచి డాన్సర్ అవుతావు అని చెప్పారు. టైటిల్ సాంగ్ కాసర్ల శ్యామ్ గారు రాశారు రాహుల్ సిప్లిగంజ్ అన్న పాట అద్భుతంగా పాడాడు. ఇద్దరికీ నా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. ఈ సినిమా కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికి హిట్టయి సక్సెస్ ఇవ్వాలని కోరుకుంటున్నాను. ముందు ముందు టీజర్, ట్రైలర్, ప్రీ రిలీజ్ ఈవెంట్ తో మీ ముందుకు వస్తాము. అదేవిధంగా నెగటివ్ ట్రోల్స్ చేసే అందరికీ ఒక ఫ్రెండ్ లా చెప్తున్నా మీ కెరీర్ మీద కాన్సెంట్రేట్ చేయండి. నెగిటివ్ కామెంట్స్ నెగటివ్ ట్రోల్స్ ఆపుకోండి. నటీనటులు – గౌతమ్ కృష్ణ, శ్వేతా అవస్థి, రమ్య పసుపులేటి, పోసాని కృష్ణ మురళి, అనితా చౌదరి, షఫీ, ఆర్కే మామ, భద్రమ్, ఆనంద్ చక్రపాణి, సూర్య, ల్యాబ్ శరత్, అరుణ్ కుమార్, రజినీ వర్మ తదితరులు

# సెట్‌లో అదే మా ప్రైవేట్ ప్లేస్.. కానీ..



మాలీవుడ్‌లో హేమ కమిటీ రిపోర్ట్ సంచలనం సృష్టిస్తోంది. ఆ ప్రభావం అన్ని చిత్ర పరిశ్రమలపైనా పడింది. ఇప్పుడు మహిళలు ఒక్కొక్కరుగా గొంతెత్తి తమ సమస్యలను బయటపెడుతున్నారు. స్టార్‌లు సైతం ఈ విషయంపై స్పందించారు. తాజాగా నటి రాధిక హేమ కమిటీ రిపోర్ట్ గురించి మాట్లాడారు. మలయాళ చిత్ర పరిశ్రమలోనే కాకుండా చాలా ఇండస్ట్రీలో ఇలాంటి పరిస్థితులు ఉన్నాయని చెప్పారు. కొంతమంది వ్యక్తులు నటీమణుల కారవాన్‌లలో సీక్రెట్ కెమెరాలు పెట్టి.. ప్రైవేట్ వీడియోలు చిత్రీకరించిన సందర్భాలున్నాయని ఆమె ఆరోపించారు. "చిత్ర పరిశ్రమలో మహిళలకు ఇలాంటి పరిస్థితులు ఎదురుకావడం దురదృష్టకరం. 46 ఏళ్ల నుంచి నేను ఈ పరిశ్రమలో ఉన్నా. అన్నిచోట్లా ఇదే విధమైన సమస్యలు మహిళలకు ఎదురవుతున్నాయని నా భావన. ఒక సినిమా చిత్రీకరణలో భాగంగా కేరళ వెళ్లినప్పుడు చోటుచేసుకున్న ఘటనను ఎప్పటికీ మర్చిపోను. షాట్ ముగించుకుని నేను వెళ్తుండగా.. సెట్‌లో కొంతమంది మగవాళ్లు ఒకచోట కూర్చొని ఫోన్‌లో ఏదో చూస్తు నవ్వుకుంటున్నారు. ఏదో వీడియో చూస్తున్నారని అర్థమైంది. చిత్ర బృందానికి సంబంధించిన ఒక వ్యక్తిని పిలిచి.. ఏం చూస్తున్నారని అడిగా. కారవాన్‌లలో సీక్రెట్ కెమెరాలు పెట్టి.. మహిళల ప్రైవేటు వీడియోలు చిత్రీకరించి వాటిని ఫోన్‌లో చూస్తున్నారని తెలిసింది. ఈ విషయంపై చిత్ర బృందానికి ఫిర్యాదు చేశా. కారవాన్‌లో ఏమైనా కెమెరాలు పెడితే తగిన బుద్ధి చెబుతానని ఆ టీమ్‌కు వార్నింగ్ ఇచ్చా. ఆ ఘటన తర్వాత నాకు కారవాన్ ఉపయోగించాలంటే భయం పట్టుకుంది. దుస్తులు మార్చుకోవడానికి, విశ్రాంతి తీసుకోవడానికి, భోజనం చేయడానికి.. ఇలా పలు వ్యక్తిగత పనులకు సెట్‌లో అదే మా ప్రైవేట్ ప్లేస్" అని రాధిక వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు వైరల్‌గా మారాయి. జస్టిస్ హేమ కమిటీ రిపోర్ట్ దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. మలయాళ చిత్ర పరిశ్రమలో మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందికర పరిస్థితులపై ఓ నివేదిక బహిర్గతం అయ్యింది. ఈ నివేదికను ఉద్దేశించి సీనియర్ నటి, సీరియల్ ప్రొడ్యూసర్ కుట్టి పద్మిణి స్పందిస్తూ.. తమిళ టీవీ పరిశ్రమలోనూ మహిళలకు వేధింపులని తప్పడం లేదన్నారు. వాటిని తట్టుకోలేక కొంతమంది ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సందర్భాలున్నాయని వ్యాఖ్యలు చేశారు. అలాగే మరో నటి ఖుష్బూ ఈ రిపోర్ట్‌పై మాట్లాడుతూ.. "కెరీర్‌లో రాణించాలనుకుంటే వేధింపులు, కమిట్‌మెంట్ ఇవ్వాలని కోరడం లాంటి పరిస్థితులు మహిళలకు అన్నిరంగాల్లోనూ ఎదురవుతున్నాయి. మహిళలకు ఇలాంటి పరిస్థితులు ఎదురుకావడం దురదృష్టకరం. బాధితులకు పురుషులు సైతం సపోర్ట్ ఇవ్వాలి. మీ ప్రేమ, మద్దతును వారికి అందజేయండి" అని కోరారు.

# హేమ కమిటీ రిపోర్టు పై స్పందించిన అమలాపాల్



హేమ కమిటీ రిపోర్టు వచ్చిన తర్వాత సినిమా ఇండస్ట్రీలో భారీ దుమారం రేగుతోంది. హేమ కమిటీ రిపోర్టులో విస్తుపోయే నిజాలు బయటకు వచ్చాయి. దాంతో అమ్మ సంస్థ పాలకమండలిని రద్దు చేశారు. దీంతో చాలామంది భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. దీనిపై స్పందించి చాలా మంది తమకు జరిగిన చేదు సంఘటనలు గుర్తు చేసుకున్నారు. తాజాగా హేమ కమిటీ నివేదిక తనను దిగ్భ్రాంతికి గురి చేసిందని నటి అమలా పాల్ వెల్లడించారు. స్టార్ ఆర్గనైజేషన్‌తో సహా మహిళలు సారథ్యం వహించాలని, ప్రతి రంగంలో 50 శాతం మంది మహిళలు ఉండాలని ఆమె అన్నారు. కొచ్చిలో అమల మీడియాతో మాట్లాడారు. డబ్ల్యూసిసి బాగా చేసారు. ఆరోపణలకు చట్టపరమైన న్యాయం జరగాలని అమలా పాల్ అన్నారు. అదే సమయంలో సినీ పరిశ్రమ నుంచి లైంగిక వేధింపుల ఆరోపణలు ఎక్కువయ్యాయి. దీంతో పోలీసులు నటులు ఎవల బాబు, సుధీష్‌లపై కేసు నమోదు చేశారు. కోజికోడ్‌కు చెందిన ఓ జూనియర్ ఆర్టిస్ట్ ఫిర్యాదు మేరకు పోలీసులు ఇద్దరిపై కేసు నమోదు చేశారు. అమ్మ సంస్థలో సభ్యత్వం కావాలంటే కాంప్రమైజ్ కావాలని అడిగారని ఎవల బాబుపై ఫిర్యాదు చేశారు. అలాగే నటుడు సుధీష్ దుర్భాషలాడారని ఆరోపణలు వచ్చాయి. దాంతో లైంగిక వేధింపుల కింద సెక్షన్ 364 (ఎ) కింద కేసు నమోదు చేశారు. అదే సమయంలో మరో జూనియర్ ఆర్టిస్ట్ ఫిర్యాదుతో దర్శకుడు శ్రీకుమార్ మీనన్‌పై కూడా పోలీసులు కేసు నమోదు చేశారు. హొటల్‌లో దర్శకుడు తనను వేధించాడని ఆ మహిళ ఆరోపించింది. శ్రీకుమార్ మీనన్‌పై మారడ్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఐపీసీ సెక్షన్ 354 కింద కేసు నమోదు చేశారు. ఓ అడ్వర్టైజ్‌మెంట్ లో ఛాన్స్ ఇస్తానని చెప్పి శ్రీకుమార్ మీనన్ తనను కొచ్చిలోని ఓ హొటల్‌కు పిలిపించి అనుచితంగా ప్రవర్తించాడని జూనియర్ ఆర్టిస్ట్ ఫిర్యాదు చేసింది. అలాగే దర్శకుడు రంజిత్‌పై పోలీసులు మళ్లీ కేసు నమోదు చేశారు. కోజికోడ్ కసబా పోలీసులు రంజిత్‌పై ఐటీ చట్టం కింద కేసు నమోదు చేశారు. మంగావ్‌కు చెందిన ఓ యువతి ఫిర్యాదు మేరకు ఈ చర్య తీసుకున్నారు. గతంలో బెంగాలీ నటి ఫిర్యాదుతో రంజిత్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. ఆ తర్వాత మళ్లీ రంజిత్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు.

# జాతిరత్నాలు పిల్లకు ఈసారైనా కలిసొచ్చేనా?




టాలీవుడ్ ఇండస్ట్రీ తెలుగమ్మాయిలలో స్టార్ హీరోయిన్ రేంజ్ గుర్తింపు తెచ్చుకున్న వారు ఎవరైనా ఉన్నారా అంటే ఈ దశాబ్దంలో ఒక్కరు కూడా కనిపించరు. అయితే కొంతమంది భామలు మాత్రం హీరోయిన్ గా తమకంటూ ప్రత్యేకమైన ఇమేజ్ ని క్రియేట్ చేసుకున్నారు. టాలెంటెడ్ యాక్టర్స్ గా గుర్తింపు తెచ్చుకున్నారు. అయితే వీరికి సరైన బ్రేక్ పడకపోవడం వలన స్టార్ హీరోలతో జతకట్టే ఛాన్స్ లు అందుకోలేకపోతున్నారనే మాట వినిపిస్తోంది. గత రెండు దశాబ్దాలలో స్టార్ హీరోలతో జతకట్టిన హీరోయిన్ అంటే ఒక్క అంజలి మాత్రవే కనిపిస్తోంది. ఇదిలా ఉంటే జాతిరత్నాలు సినిమాతో టాలీవుడ్ లోకి అడుగుపెట్టిన హైదరాబాదీ బ్యూటీ ఫరియా అబ్దుల్లా. మొదటి సినిమాతోనే నటిగా ఈ బ్యూటీ ప్రూవ్ చేసుకుంది. బేసిక్ గా థియేటర్స్ ఆర్టిస్ట్ కావడంతో జాతిరత్నాలు సినిమాలో చేసిన చిట్టీ క్యారెక్టర్ కి ఫరియా పూర్తి న్యాయం చేసింది. కచ్చితంగా ఫరియా తెలుగులో కమర్షియల్ హీరోయిన్ గా సక్సెస్ అవుతుందని అందరూ భావించారు. అయితే ఎందుకనో ఆశించిన స్థాయిలో ఈ బ్యూటీకి ఛాన్స్ లు రాలేదు. ఫేమ్ ఉన్న హీరోలతో చెప్పుకోదగ్గ సినిమాలే చేసిన సక్సెస్ లు రాలేదు. జాతిరత్నాలు తర్వాత మేర్లపాక గాంధీ దర్శకత్వంలో లైక్ షేర్ సబ్ స్క్రైబ్ మూవీలో ఫరియా సంతోష్ శోభన్ కి జోడీగా నటించింది. ఈ సినిమా డిజాస్టర్ అయ్యింది. రావణాసుర మూవీలో నటించిన ఆమె సెకండ్ లీడ్ గా నటించింది. ఆ ఒక్కటి అడక్కు మూవీలో అల్లరి నరేష్ తో జతకట్టిన హిట్ రాలేదు. అయితే ఈ సారి మత్తు వదలరా 2 సినిమాతో ఈ బ్యూటీ ప్రేక్షకుల ముందుకి రాబోతోంది. ఈ చిత్రం టీజర్ తాజాగా రిలీజ్ అయ్యింది. పాజిటివ్ రెస్పాన్స్ వచ్చింది.

# 800 మెగా వాట్ల విద్యుత్ ప్లాంట్ ను నిర్మిస్తాం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క



పెద్దపల్లి, ఆగస్టు-31: రామగుండం ప్రజల భావోద్వేగాలతో ముడిపడిన అంశాన్ని ప్రజా ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి 800 మెగా వాట్ల విద్యుత్ ప్లాంట్ ను నిర్మించాలని నిర్ణయించిందని, తెలంగాణ జెన్ కో సింగరేణి సంయుక్తంగా ప్రాజెక్టు నిర్మాణ పనులు చేపడుతాయని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. శనివారం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క రామగుండం నగరంలో రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, రాష్ట్ర బీసీ,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష లతో పాటు విస్తృతంగా పర్యటించారు. జిల్లా పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బృందాన్ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ ఘనంగా స్వాగతం పలికారు.రామగుండంలోని 800 మెగా వాట్ల టీజీ విద్యుత్ ప్లాంట్ స్థలం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బృందం సందర్శించారు. అనంతరం సెక్టార్ 2 వద్ద 3 కోట్లతో నిర్మించిన నైపుణ్య కేంద్రాన్ని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ప్రారంభించారు. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అమృత్ 2.0, టి.యూ.ఎఫ్.డి. ఐ.సి క్రింద చేపట్టే పలు అభివృద్ధి పనులకు, సింగరేణి ఆధ్వర్యంలో 5 కోట్ల నిధులతో 23 కిలోమీటర్ల అంతర్గత రోడ్ల నిర్మాణ పనులకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం మున్సిపల్ కార్పొరేషన్ ప్రాంగణంలో రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ రామగుండం ప్రజల అభీష్టం మేరకు సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన ప్రజా ప్రభుత్వం రామగుండంలో 800 మెగా వాట్ల పవర్ ప్లాంట్ నిర్మిస్తామని డీప్యూటీ సీఎం ప్రకటించారు. సింగరేణి, తెలంగాణ జెన్ కో సంయుక్తంగా ఈ పవర్ ప్లాంట్ నిర్మిస్తాయని ఉప ముఖ్యమంత్రి పేర్కొన్నారు. పవర్ ప్లాంట్ ప్రాజెక్ట్ ఏర్పాటుకు అవసరమైన భూమి ఇతర సౌకర్యాల కల్పనకు స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు సహకరించి ఎంత తొందరగా ప్రతిపాదనలు పంపితే అంత తొందరగా పవర్ ప్లాంట్ పనులు ప్రారంభిస్తామని, పవర్ ప్లాంట్ నిర్మాణానికి సంబంధించి నిన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో చర్చించి ఆమోదింపజేసుకొని సూత్ర ప్రకటనకు నిర్ణయించామని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. 1971 లో ఏర్పాటుచేసిన రామగుండం ఆర్.టి.ఎస్ బీ బ్లాక్ 50 ఏళ్లపాటు ఈ రాష్ట్రానికి దేశానికి సేవలు అందించి సాంకేతిక కారణాలతో మూసి వేయాల్సి వచ్చిందని, ఈ ప్రాజెక్టుతో స్థానిక ప్రజలకు ఉన్న భావోద్వేగాలను గుర్తించి ఇక్కడే పవర్ ప్లాంట్ నిర్మించాలని నిర్ణయించామని అన్నారు. ఇందిరమ్మ రాజ్యం వస్తుంది రామగుండంలో పవర్ ప్లాంట్ నిర్మిస్తామని నాడు పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో స్పష్టంగా హామీ ఇవ్వడం జరిగిందని, నేడు ఆ హామీ అమలు దిశగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. రాష్ట్రంలో అనేక ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని అన్నారు. 2500 కోట్లు ఖర్చు చేసి మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత బస్సు ప్రయాణం కల్పించామని, 10 లక్షల రూపాయల వరకు రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం విస్తరింపజేసామని, పేదలందరికీ 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని తెలిపారు. ప్రజా పాలన కార్యక్రమం నిర్వహించి ప్రజల నుంచి దరఖాస్తుల స్వీకరించి 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా చేస్తున్నామని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 3500 చొప్పున ఇందిరమ్మ ఇండ్లను మొత్తం 4.5 లక్షల ఇండ్లను మంజూరు చేశామని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి , రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు బృందం అమెరికా దక్షిణ కొరియా దేశాలలో పర్యటించి రాష్ట్రానికి దాదాపు 36 వేల కోట్ల పెట్టుబడులు తీసుకొని వచ్చిందని , వీటి ద్వారా స్థానికంగా తెలంగాణ యువతకు ఉపాధి కల్పించేందుకు అవసరమైన నైపుణ్యాలు అందించాలని లక్ష్యంతో స్కిల్ యూనివర్సిటీని ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని డిప్యూటీ సీఎం తెలిపారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ను ప్రక్షాళన చేసి జాబ్ క్యాలెండర్ ప్రకటించి దాని ప్రకారం ప్రభుత్వంలోని ఖాళీలను భర్తీ చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన 8 నెలల కాలంలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ పథకం అమలు చేశామని అన్నారు. దేశవ్యాప్తంగా ఎక్కడ లేని విధంగా సింగరేణి కార్మికులకు కోటి రూపాయలు , కాంట్రాక్ట్ కార్మికులకు 30 లక్షల రూపాయల భీమా కల్పించామని అన్నారు. ప్రజల శ్రేయస్సు ధ్యేయంగా పనిచేస్తున్న ప్రజా ప్రభుత్వం పట్ల కొందరు సామాజిక మాధ్యమాలలో అసత్యాలు ప్రచారం చేయాలని చూస్తున్నారని, దీని పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. గతం కంటే విద్యుత్ డిమాండ్ గరిష్టంగా పెరిగినప్పటికీ నిరంతరాయ విద్యుత్ సరఫరా చేశామని అన్నారు. 2031 నాటికి గరిష్టంగా తెలంగాణ ప్రాంతానికి 27 వేల 59 మెగా వాట్లు, 2034-35 నాటికి 31 వేల 809 మెగా వాట్ల పైగా విద్యుత్ డిమాండ్ ఉంటుందని అంచనా వేస్తూ అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని , థర్మల్, సోలార్, హైడల్, పంప్ స్టోరేజ్, ఫ్లోటింగ్ సోలార్ ప్రాజెక్టుల ఏర్పాటు చేస్తామని, విద్యుత్ సర్ ప్లెస్ రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దుతామని ఉపముఖ్యమంత్రి తెలిపారు.

# రోగ నిర్ధారణ పరీక్షల సంఖ్య పెంచాలి



సిరిసిల్ల /తంగళ్లపల్లి, ఆగస్టు 31: వర్షాకాలం నేపథ్యంలో దవాఖానల్లో రోగ నిర్ధారణ పరీక్షల సంఖ్య పెంచాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. తంగళ్లపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీ హెచ్ సీ)ని కలెక్టర్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఓపీ సేవలు, ఫార్మసీ, వ్యాక్సిన్ గది, ఆసుపత్రి ఆవరణను పరిశీలించారు. ఫిజియో థెరపీ సేవల రిజిస్టర్ తనిఖీ చేశారు. రోజు ఓపీ ఎందరు వస్తున్నారో ఆరా తీశారు. అనంతరం ఆయన మాట్లాడారు. దవాఖాన ఆవరణ పరిశుభ్రంగా ఉండాలని సూచించారు. సీజనల్ వ్యాధులు పొంచి ఉన్న నేపథ్యంలో రక్త పరీక్షలు ఎక్కువ సంఖ్యలో చేయాలని సూచించారు. సీసీ టీవీ మరమ్మత్తు చేయించి వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. ప్రతి ఒక్కరికీ వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ఇక్కడ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ స్నేహ, హోమియో డాక్టర్ డాక్టర్ దీప్తి, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# రాజన్న ఆలయ ఉద్యోగుల పదవీవిరమణ



వేములవాడ ఆగస్టు 31 తెలంగాణ నుండి ఫోకస్ ప్రతినిధి : రాజన్న ఆలయ ఉద్యోగ వర్గం లో పర్యవేక్షకులుగా అల్లి శంకర్ ,ముఖ్య అర్చకులుగా అప్పాల కరుణాకర్ ,స్కావెంజర్ గా జాక్పాల్ విధులు నిర్వర్తిస్తూ శనివారం పదవీవిరమణ సందర్భంగా ఆలయ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఆలయ ఆవరణలోని ఓపెన్ స్లాబ్ యందు ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో మొదటగా అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వదించారు తదుపరి ఆలయ ఉద్యోగుల సంఘం కార్యదర్శి కూరగాయల శ్రీనివాస్ మరియు ఈ ఈ రాజేష్ ,ఏ ఈ ఓ లు జయకుమారి, శ్రీనివాస్ లు మరియు ఆలయ ఉద్యోగులు పదవీవిరమణ చెందిన ఉద్యోగులకు శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉద్యోగులు పాల్గొన్నారు.



# ఎరువుల గోదాం నిర్మాణానికి భూమి పూజ చేసిన ప్రభుత్వ విప్

వేములవాడ ఆగస్టు 31 తెలంగాణ నుండి ఫోకస్ ప్రతినిధి : వేములవాడ అర్బన్,రూరల్ మండలంలోని మారుపాక, మల్లారం, నూకలమర్రి గ్రామంల్లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లి వేములవాడ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న నూతన ఎరువుల గోదాం నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొని భూమి పూజ నిర్వహించారు.

# విద్యార్థులు రోజుకు ఏడు గంటలు నిద్రపోవా లి. ఎనిమిది గంటలు చదవాలని, 9 గంటలు ఎంజాయ్ చేయాలని ముఖ్యఅతిథిగా హాజరైన గంప నాగేశ్వరరావు, ప్రొఫెషనల్ మోటివేషనల్ స్పీకర్



హైదరాబాద్ ఆగస్టు 31 తెలంగాణ నుండి ఫోకస్ ప్రతినిధి : రోజుకు ఏడు గంటలు నిద్రపోవాలని, ఎనిమిది గంటలు చదవాలని, 9 గంటలు ఎంజాయ్ చేయాలని ముఖ్యఅతిథిగా హాజరైన గంప నాగేశ్వరరావు, ప్రొఫెషనల్ మోటివేషనల్ స్పీకర్ అన్నారు సేయింట్ పీటర్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఓరియంటేషన్ డే గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని మైసమ్మగూడలో సెయింట్ పీటర్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఓరియంటేషన్ డే ను ఇగ్నైట్ 2024 పేరుతో ఓపెన్ ఎయిర్ ఆడిటోరియంలో శనివారం రోజు నా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన గంప నాగేశ్వరరావు, ప్రొఫెషనల్ మోటివేషనల్ స్పీకర్ మాట్లాడుతూ విద్యార్థులుగా మీరు ఇంజనీరింగ్ లో మీ నడవడిక ఎలా ఉండాలి మీరు విజయం ఎలా సాధించాలి విద్యార్థులకు సినిమా సన్నివేశాలతో వివరించారు. ఇంజనీరింగ్ లో ఏ బ్రాంచ్ ఎక్కువ, తక్కువ కాదని, ఇంజనీరింగ్ విద్య యొక్క గొప్పతనాన్ని వివరించారు. కాలం యొక్క విలువను గురించి వివరిస్తూనాలుగు సంవత్సరాలు తర్వాత మీ ఉద్యోగాలు చేసేవారిగా కాదు ఉద్యోగాలు సృష్టించే వారిగా ఉండాలని ఆకాంక్షించారు. మీ ఆస్తి మీ పిల్లలు అని విద్యార్థులు కాలేజీలో ఎలా ఉన్నారు తరచూ వచ్చి అధ్యాపకులను కలవాలని సూచించారు. కళాశాల సెక్రటరీ శ్రీ టి వి రెడ్డి మాట్లాడుతూ మీరు ఎక్కడ చదువుతున్నారు ఏం చదువుతున్నారు ముఖ్యం కాదు, మీరు ఎలా చదువుతున్నారు అనేది ముఖ్యం. మీకు నాణ్యమైన విద్యను అందించడానికి సెయింట్ పీటర్స్ ఇంజనీరింగ్ కళాశాల సిద్ధంగా ఉందని తెలిపారు ఈ నాలుగు సంవత్సరాలు మీ లక్ష్యం సాధించడానికి ప్రిన్సిపాల్ అధ్యాపకులు మీకు ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తారని తెలిపారు. మీకు నైపుణ్యాలు పెంపొందించడానికి ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ మొదటి సంవత్సరం నుంచి నాలుగో సంవత్సరం వరకు శిక్షణ ఇస్తారని తెలిపారు. కోర్సరా లాంటి ఆన్లైన్ కోర్సెస్ ద్వారా ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందిన యూనివర్సిటీలలో కోర్సెస్ చేయడం ద్వారా ఉద్యోగ అవకాశాలు మెరుగుపడతాయని, చక్కని వస్తువులతో లైబ్రరీ సదుపాయం కలదని, లైబ్రరీ కూడా ఉపయోగించుకోవాలని, విద్యార్థులకు డ్రెస్ కోడ్ కూడా ముఖ్యమని తెలిపారు. ప్రిన్సిపాల్ డాక్టర్ కె శ్రీలత గారు మాట్లాడుతూ మొదట విద్యార్థులను వారి తల్లిదండ్రులను సెయింట్ పీటర్స్ ఇంజనీరింగ్ కళాశాలను ఎంచుకున్నందుకు అభినందించారు. శనివారం నుండి మీ కలలను సాకారం చేసుకోవడానికి కళాశాలలో ఉన్న వనరులను ఉపయోగించుకోవాలని విద్యార్థులుగా మీ లక్ష్యాన్ని మొదటి రోజు నుంచి చేరుకోవడానికి కావలసిన సాధన చేయాలని సూచించారు తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు గురించి తరచూ వచ్చి అధ్యాపకులు మరియు మెంటార్స్ తో మాట్లాడాలని తెలిపారు. అనంతరం విద్యార్థుల యొక్క అటెండెన్స్ మరియు మార్కులను ఆప్ ద్వారా ఎలా తెలుసుకోవాలి అనేది సూచించారు. విద్యార్థులకు ఒక మంచి మొబైల్ కంటే ఒక మంచి లాప్ టాప్ ను కొని ఇవ్వాలని ఇది వారికి ట్రైనింగ్ అని ప్లేస్మెంట్లో సహాయపడుతుందని తెలిపారు. కోర్ బ్రాంచెస్ విద్యార్థులు కూడా చివరి సంవత్సరంలో ఏఐఎంఎల్ లాంటి కోర్సులు మైనర్ డిగ్రీ ద్వారా చదవచ్చు అని, ఇలా చదవడం ద్వారా ఉద్యోగ అవకాశాలు చాలా మెరుగ్గా ఉంటాయని సూచించారు. అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ అనురాగ్ రెడ్డి గారు మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి 8.0 సి జి పి ఎ పైన ఉండేలా చూసుకోవాలని అప్పుడే మంచి ప్లేస్మెంట్స్ సాధించగలరని తెలిపారు. కళాశాలలో వివిధ రకాల క్లబ్స్ వాటిలో సభ్యులుగా ఉండి జ్ఞానాన్ని సంపాదించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ శ్రీ టి వి రెడ్డి గారు, ప్రిన్సిపాల్ డాక్టర్ కె శ్రీలత గంప నాగేశ్వరరావు , అకడమిక్ డైరెక్టర్ సరోజా రెడ్డి అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ అనురాగ్ రెడ్డి గారు, పి ఆర్ ఓ రవి సుధాకర్ , వివిధ విభాగాధిపతులు అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారుయింట్ పీటర్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఓరియంటేషన్ డేలి గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని మైసమ్మగూడలో సెయింట్ పీటర్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఓరియంటేషన్ డే ను ఇగ్నైట్ 2024 పేరుతో ఓపెన్ ఎయిర్ ఆడిటోరియంలో శనివారం రోజు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన గంప నాగేశ్వరరావు, ప్రొఫెషనల్ మోటివేషనల్ స్పీకర్ మాట్లాడుతూ విద్యార్థులుగా మీరు ఇంజనీరింగ్ లో మీ నడవడిక ఎలా ఉండాలి మీరు విజయం ఎలా సాధించాలి విద్యార్థులకు సినిమా సన్నివేశాలతో వివరించారు. ఇంజనీరింగ్ లో ఏ బ్రాంచ్ ఎక్కువ, తక్కువ కాదని, ఇంజనీరింగ్ విద్య యొక్క గొప్పతనాన్ని వివరించారు. కాలం యొక్క విలువను గురించి వివరిస్తూ రోజుకు ఏడు గంటలు నిద్రపోవాలని, ఎనిమిది గంటలు చదవాలని, 9 గంటలు ఎంజాయ్ చేయాలని, ఈ నాలుగు సంవత్సరాలు తర్వాత మీ ఉద్యోగాలు చేసేవారిగా కాదు ఉద్యోగాలు సృష్టించే వారిగా ఉండాలని ఆకాంక్షించారు. మీ ఆస్తి మీ పిల్లలు అని విద్యార్థులు కాలేజీలో ఎలా ఉన్నారు తరచూ వచ్చి అధ్యాపకులను కలవాలని సూచించారు. కళాశాల సెక్రటరీ శ్రీ టి వి రెడ్డి మాట్లాడుతూ మీరు ఎక్కడ చదువుతున్నారు ఏం చదువుతున్నారు ముఖ్యం కాదు, మీరు ఎలా చదువుతున్నారు అనేది ముఖ్యం. మీకు నాణ్యమైన విద్యను అందించడానికి సెయింట్ పీటర్స్ ఇంజనీరింగ్ కళాశాల సిద్ధంగా ఉందని తెలిపారు ఈ నాలుగు సంవత్సరాలు మీ లక్ష్యం సాధించడానికి ప్రిన్సిపాల్ అధ్యాపకులు మీకు ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తారని తెలిపారు. మీకు నైపుణ్యాలు పెంపొందించడానికి ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ మొదటి సంవత్సరం నుంచి నాలుగో సంవత్సరం వరకు శిక్షణ ఇస్తారని తెలిపారు. కోర్సరా లాంటి ఆన్లైన్ కోర్సెస్ ద్వారా ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందిన యూనివర్సిటీలలో కోర్సెస్ చేయడం ద్వారా ఉద్యోగ అవకాశాలు మెరుగుపడతాయని, చక్కని వస్తువులతో లైబ్రరీ సదుపాయం కలదని, లైబ్రరీ కూడా ఉపయోగించుకోవాలని, విద్యార్థులకు డ్రెస్ కోడ్ కూడా ముఖ్యమని తెలిపారు. ప్రిన్సిపాల్ డాక్టర్ కె శ్రీలత గారు మాట్లాడుతూ మొదట విద్యార్థులను వారి తల్లిదండ్రులను సెయింట్ పీటర్స్ ఇంజనీరింగ్ కళాశాలను ఎంచుకున్నందుకు అభినందించారు. ఈరోజు నుండి మీ కలలను సాకారం చేసుకోవడానికి కళాశాలలో ఉన్న వనరులను ఉపయోగించుకోవాలని విద్యార్థులుగా మీ లక్ష్యాన్ని మొదటి రోజు నుంచి చేరుకోవడానికి కావలసిన సాధన చేయాలని సూచించారు తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు గురించి తరచూ వచ్చి అధ్యాపకులు మరియు మెంటార్స్ తో మాట్లాడాలని తెలిపారు. అనంతరం విద్యార్థుల యొక్క అటెండెన్స్ మరియు మార్కులను ఆప్ ద్వారా ఎలా తెలుసుకోవాలి అనేది సూచించారు. విద్యార్థులకు ఒక మంచి మొబైల్ కంటే ఒక మంచి లాప్ టాప్ ను కొని ఇవ్వాలని ఇది వారికి ట్రైనింగ్ అని ప్లేస్మెంట్లో సహాయపడుతుందని తెలిపారు. కోర్ బ్రాంచెస్ విద్యార్థులు కూడా చివరి సంవత్సరంలో ఏఐఎంఎల్ లాంటి కోర్సులు మైనర్ డిగ్రీ ద్వారా చదవచ్చు అని, ఇలా చదవడం ద్వారా ఉద్యోగ అవకాశాలు చాలా మెరుగ్గా ఉంటాయని సూచించారు. అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ అనురాగ్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి 8.0 సి జి పి ఎ పైన ఉండేలా చూసుకోవాలని అప్పుడే మంచి ప్లేస్మెంట్స్ సాధించగలరని తెలిపారు. కళాశాలలో వివిధ రకాల క్లబ్స్ వాటిలో సభ్యులుగా ఉండి జ్ఞానాన్ని సంపాదించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ శ్రీ టి వి రెడ్డి , ప్రిన్సిపాల్ డాక్టర్ కె శ్రీలత గంప నాగేశ్వరరావు , అకడమిక్ డైరెక్టర్ సరోజా రెడ్డి అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ అనురాగ్ రెడ్డి పి ఆర్ ఓ రవి సుధాకర్ పాల్గొన్నారు

# మిడ్ మానేరు ముంపు గ్రామాల నిర్వాసితుల సమస్యల పరిష్కారానికి కృషి



వేములవాడ ఆగస్టు 31 తెలంగాణ నుండి ఫోకస్ ప్రతినిధి : మిడ్ మానేర్ ముంపు గ్రామాల నిర్వాసితుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ భరోసా ఇచ్చారు. మిడ్ మానేర్ ముంపు గ్రామాలు ఆరేపల్లి, సంకేపల్లి, రుద్రవరం, కొడుముంజ, అనుపురం, శభాష్ పల్లి, చింతల్ ఠాణా, చీర్లవంచ, గుర్రంవాణిపల్లి గ్రామాలకు చెందిన నిర్వాసితులతో చీర్లవంచలో శనివారం సమావేశం నిర్వహించగా, ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల వారీగా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తమ ఇండ్లకు పరిహారం, పట్టాలు, 18 ఏండ్లు నిండిన వారికి పరిహారం, ఆలయాలకు పరిహారం రాలేదని ఇతర సమస్యలను ప్రభుత్వ విప్, కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. తమ గ్రామాలకు సరిహద్దులు చూపాలని, ఆక్రమణలు నిరోధించాలని, స్మశాన వాటికల వద్ద సమస్యలను పరిష్కరించాలని, పలువురు రియల్ ఎస్టేట్ నిర్వాహకులతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని చెప్పారు. ముంపు గ్రామాల పరిధిలో వెలసిన రియల్ ఎస్టేట్ వెంచర్ లకు అనుమతులు ఉన్నాయా? డీటీసీపీ అనుమతి ఉందా లేదా తెలుసుకోవాలని, ప్రభుత్వ భూములపై సర్వే చేసి నివేదిక ఇవ్వాలని రెవెన్యూ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడాతు గత ప్రభుత్వం ముంపు గ్రామాల సమస్యలను విస్మరించిందని అన్నారు.. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని చెప్పి, నిర్వాసితులను అసలే పట్టించుకోకుండా కాలయాపన చేస్తూ పబ్బం గడిపారని గుర్తుచేశారు. ముంపు గ్రామాల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అర్హులందరికీ పరిహారం,మిగితా బెనిఫిట్స్ వచ్చేలా కృషి చేస్తానని స్పష్టం చేశారు. నోటిఫైడ్ కానీ వారి దరఖాస్తులపై మరోసారి అధికారులతో సర్వే చేయిస్తానని, అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం చేస్తానని పేర్కొన్నారు. ఈ సమావేశంలో వేములవాడ ఆర్డీవో రాజేశ్వర్, ఎస్డీసీ రాధాబాయ్, డీఆర్డీఓ శేషాద్రి, వేములవాడ అర్బన్ తహసీల్దార్ మహేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed, Published and Owned by B. Narsingh, Printed at Vijetha Graphics & Offset Printers, H.No. 19-6-109, Godavarkhani,Karimnagar, Telangana State.
Published at H.No. 15-4-76/4, Jawaharnagar, Godavarikhani, Karimnagar, Telangana State,. Editor B. Narsingh, Email : kranthi995@gmail.com, tnfocus5@gmail.com
Website : telangananundifocus.com Cell : 7995282199, 9959954795.